www.ninadam.co.in

తెలుగు దినపత్రిక

# నినాదం

శనివారం 22- 2 - 2025 | సంపుటి : 21 | సంచిక : 157

నిఖార్సైన జర్నలిజం

Published from Vijayawada Circulated from Vijayawada, Guntur, Ongole, Nellore, Tirupathi, Kadapa, Ananthapur, Kurnool, Tadepalligudem, Rajahmundry, Visakhapatnam, Srikakulam

పేజీలు : 12 + 8

వెల : రూ. 7/-

## మిర్చికి రూ.11,600 పైగా మద్దతు ఇవ్వాలి

### కేంద్ర వ్యవసాయ మంత్రితో మిర్చి సమస్యలు



- ఎగుమతులకు అనుగుణంగా అవకాశాలు
- అంతర్జాతీయంగా మిర్చికి మార్కెట్ కల్పించాలి
- శివరాజ్‌సింగ్ చౌహాన్‌తో రామ్మోహన్ నాయుడు చర్చలు



2

ఏపీలోని మిర్చి రైతులను ఆదుకోవాలని కేంద్ర వ్యవసాయశాఖ మంత్రి శివరాజ్‌సింగ్ చౌహాన్‌ను కోరామని కేంద్రమంత్రి కింజరాపు రామ్మోహన్‌నాయుడు తెలిపారు. మిర్చికి రూ.11,600 పైగా మద్దతు ధర ఇవ్వాలని కేంద్రాన్ని విజ్ఞప్తి చేశామన్నారు. ఢిల్లీలో కేంద్ర వ్యవసాయ శాఖ ఆధ్వర్యంలో జరిగిన కీలక సమావేశం అనంతరం మీడియాతో ఆయన మాట్లాడారు. మిర్చి ఎగుమతులు, ఏపీ మిర్చికి అంతర్జాతీయ మార్కెట్ కల్పించే అంశంపై భేటీలో చర్చించామన్నారు. సమస్య చెప్పిన వెంటనే కేంద్ర మంత్రి శివరాజ్‌సింగ్ చౌహాన్ స్పందించారు. ఎగుమతిదారులతో మాట్లాడి నిర్ణయం తీసుకుంటామని అన్నారు. మార్కెట్ ధర, ఉత్పత్తి ఖర్చుకు మధ్య తేడా పరిశీలిస్తామన్నారు.

- న్యూఢిల్లీ, (నినాదం)

## వంశీకి బిగ్ షాక్..



బెయిల్ పిటిషన్ కొట్టివేసిన స్పెషల్ కోర్టు
హెల్త్ పిటిషన్లపై తీర్పు సోమవారానికి వాయిదా

- విజయవాడ, (నినాదం)

మాజీ ఎమ్మెల్యే, వైసీపీ నేత వల్లభనేని వంశీ కస్టడీ, హెల్త్ పిటీషన్లపై తీర్పు సోమవారానికి ఎస్సీ, ఎస్టీ స్పెషల్ కోర్టు వాయిదా వేసింది. వంశీ బెయిల్ పిటిషన్ మంగళవారానికి న్యాయస్థానం వాయిదా వేసింది. పోలీసులు కౌంటర్ దాఖలు చేయడం కోసం సమయం కోరడంతో వంశీ బెయిల్ పిటిషన్ ఎస్సీ , ఎస్టీ స్పెషల్ కోర్టు వాయిదా వేసింది. కాగా.. ప్రస్తుతం జైల్లో ఉన్న వంశీని పదిరోజుల పాటు కస్టడీకి ఇవ్వాలంటూ పోలీసులు వేసిన పిటీషన్‌పై ఎస్సీ, ఎస్టీ కోర్టులో విచారణ జరిగిన విషయం తెలిసిందే. సత్యవర్ధన్ కిడ్నాప్ కేసులో మరింత లోతుగా దర్యాప్తు చేయడానికి వంశీని కస్టడీలో విచారించాల్సిన అవసరం ఉందని.. సీన్ రీకన్‌స్ట్రక్షన్ చేయాల్సి ఉందని పోలీసులు కోర్టుకు విన్నవించారు.

2లో..

## కృష్ణా బోర్డు భేటీ వాయిదా

ఎపి హాజరకాక పోవడంతో నిర్ణయం
సోమవారానికి బోర్డు వాయిదా
మధ్యాహ్నం 3.30 గంటలకు సమావేశం

5



2

మహిళల రక్షణ విషయంలో

## రాజీపడరాదు

పోలీసులు కఠిన వైఖరి అవలంబించాల్సిందే

ఉన్నతాధికారులతో సమీక్షలో హోంమంత్రి అనిత



## అబద్దాలతో ఐదేళ్లు భ్రష్టు పట్టించారు

అప్పులు చేసి..రాష్ట్రాన్ని దివాళా తీయించారు
మిర్చి ధరలపై గగ్గోలు పెట్టడం దారుణం



- అన్ని శాఖల్లో అప్పులు
- ఆర్అండ్‌బీ రోడ్లు రూ.1300 కోట్లతో గోతులు పూడుస్తున్నాం
- మత్స్యకార భరోసా రూ. 20 వేలు ఇస్తాం
- 5 తుఫానులకు రూ. 270 కోట్లు సాయం
- జగన్ తీరుపై మండిపడ్డ మంత్రి అచ్చన్న

శ్రీకాకుళం, (నినాదం): జగన్ ఐదేళ్ల పాలనతో రాష్ట్రం భ్రష్టు పట్టిపోయిందని, అప్పుల కుప్పగా మారిందని, తప్పుడు హామీలతో 2019లో వైసీపీ అధినేత వైఎస్ జగన్మోహన్ రెడ్డి అధికారంలోకి వచ్చారని మంత్రి అచ్చెన్నాయుడు అన్నారు. వ్యవస్థలు అన్నింటినీ నాశనం చేసి... రాష్ట్రాన్ని సంక్షోభంలో నెట్టారని విమర్శించారు. ఇలాంటి నాయకుడు ఉంటే రాష్ట్రం బాగుపడదని.. ప్రజలు ఎన్డీయే ప్రభుత్వానికి పట్టం కట్టారని తెలిపారు. తాము అధికారంలోకి వచ్చి ఎనిమిది నెలలు అవుతోందని చెప్పారు. అనుభవజ్ఞులు కాబట్టే చంద్రబాబు పాలన చేయగలుగుతున్నారని అన్నారు. ప్రభుత్వం మీద పట్టు కోసం మూడు మాసాలు పట్టిందని.. అన్ని శాఖల్లో అప్పులు తప్ప ఏమి కనబడలేదని తెలిపారు. 22 మంది ఎంపీలు గెలిచారు కాబట్టే కేంద్రంలో మన పలుకుబడి పెరిగిందని అన్నారు. కేంద్ర ప్రభుత్వం సహకారంతోనే నిలదొక్కుకో గలిగామని మంత్రి అచ్చెన్నాయుడు పేర్కొన్నారు. కాంట్రాక్టర్లకు బకాయిలు అన్ని తీరుస్తున్నామని,అభివృద్ధిని గాడీలో పెడుతున్నామని తెలిపారు. పల్లె పండుగ, రోడ్లు, ఆర్ అండ్ బీ రోడ్లు రూ.1300 కోట్లతో గోతులు పూడుస్తున్నామని తెలిపారు. ఇరిగేషన్ ప్రాజెక్టులు

2వ పేజిలో..



2వ పేజిలో..

## ఏపీకి అంతర్జాతీయ సంస్థలు...

ఎంపీ వేమిరెడ్డి



నెల్లూరు, (నినాదం): ప్రజలు ఇబ్బంది పడకుండా జిల్లాకు పరిశ్రమలు తీసుకురావడమే తమ లక్ష్యమని ఎంపీ వేమిరెడ్డి ప్రభాకర్ రెడ్డి తెలిపారు. నెల్లూరు జిల్లాకు రాబోతున్న ఇంటర్నేషనల్ ఎయిర్ పోర్టు దగదర్తి మండలం. దామవరం వద్ద ఎయిర్ పోర్టు భూములను శుక్రవారం ఎయిర్ పోర్ట్ అథారిటీ ఆఫ్ ఇండియా బృందం పరిశీలించారు. భూములు కోల్పోతున్న రైతులకు ఎంపీ వేమిరెడ్డి ప్రభాకర్ రెడ్డి, మాజీ ఎంపీ బీదా మస్తాన్ రావు, ఎమ్మెల్యే కావ్యా క్రిష్ణారెడ్డి భరోసా ఇచ్చారు.

## జగన్ ఐ ప్యాక్ డ్రామాలు ఎవరు నమ్మరు..

- పాపాలను ప్రశ్నిస్తారనే అసెంబ్లీకి రానంటున్నారు
- జగన్ తీరుపై మండిపడ్డ మంత్రి కొల్లు రవీంద్ర



2

విజయవాడ, (నినాదం): మాజీ సీఎం, వైసీపీ అధినేత వైఎస్ జగన్మోహన్‌రెడ్డి ఐ ప్యాక్ డ్రామాలను ప్రజలు నమ్మరని మంత్రి కొల్లు రవీంద్ర విమర్శించారు. అధికారంలో ఉండగా చేసిన తప్పలను ప్రశ్నిస్తామనే భయంతోనే జగన్ అసెంబ్లీకి రావడం లేదని విమర్శించారు. పోలీసులను బెదిరించే నీచ రాజకీయాలకు జగన్ తెర లేపారని మండిపడ్డారు. గుడివాడ టీడీపీ కార్యాలయంలో మంత్రి రవీంద్ర శుక్రవారం మీడియా సమావేశం నిర్వహించారు.

## ప్రజాక్షేత్రంలో చర్చకు సిద్ధమా..

మాజీ సీఎం జగన్‌కు నిమ్మల సవాల్!
తాగునీటి సరఫరా పనులను పరిశీలించిన మంత్రి



పశ్చిమ గోదావరి పోడూరు మండలం జిన్నూరులో రూ.3 కోట్లతో చేపట్టిన నర్సాపూర్ ప్రధాన కాలువపై వంతెన ఆప్రోచ్ పనులు, తాగునీటి సరఫరా పనులను ఆయన పరిశీలించి వెలిగొండ ప్రాజెక్టుపై మాట్లాడారు.

పాలకొల్లు, (నినాదం)

2లో..

## గ్రూప్-2 అభ్యర్థుల ఆందోళన పట్టించుకోరా?

ఏపీ కాంగ్రెస్ అధ్యక్షురాలు వైఎస్ షర్మిల అభ్యర్థుల తరుపున డిమాండ్



5

విజయవాడ, (నినాదం): గ్రూప్-2 మెయిన్స్ అభ్యర్థులకు కూటమి ప్రభుత్వం న్యాయం చేయాలని ఏపీ కాంగ్రెస్ అధ్యక్షురాలు వైఎస్ షర్మిల డిమాండ్ చేశారు. గ్రూప్-2 మెయిన్స్‌కు అర్హత సాధించిన 92,250మంది అభ్యర్థుల తరుపున కూటమి ప్రభుత్వాన్ని డిమాండ్ చేస్తున్నామని అన్నారు. శుక్రవారం విజయవాడలోని కాంగ్రెస్ కార్యాలయంలో షర్మిల మీడియా సమావేశం ఏర్పాటు చేశారు. షర్మిల మీడియాతో మాట్లాడుతూ..2023 డిసెంబర్ 11వ తేదీన ఇచ్చిన నోటిఫికేషన్ రోస్టర్ విధానంలో తప్పులున్నాయని అభ్యర్థులు తీవ్ర ఆందోళనలో ఉన్నారని వైఎస్ షర్మిల చెప్పారు.

## రూ.9.20 కోట్ల మేర వస్త్రాల విక్రయానికి ఎంవోయు

ఆప్కో, కో ఆప్టెక్స్ సంస్థల మధ్య అవగాహన
తమిళనాడు మంత్రి సమక్షంలో మంత్రి సవిత ఒప్పందం



2వ పేజిలో..

విజయవాడ, (నినాదం): చేనేత వస్త్రాల విక్రయానికి ఆంధ్రప్రదేశ్, తమిళనాడుకు చెందిన ఆప్కో, కో ఆప్టెక్స్ సంస్థల మధ్య ఒప్పందం కుదిరింది. ఈ ఏడాది రూ.9.20 కోట్ల మేర వస్త్రాలు విక్రయాలు చేయాలని ఆప్కో, కో ఆప్టెక్స్ నిర్ణయించాయి. ఈ మేరకు విజయవాడలో బయ్యర్, సెల్లార్ మీట్‌లో రెండు రాష్ట్రాల చేనేత, జౌళి శాఖల మంత్రులు ఎస్.సవిత, ఆర్.గాంధీ సమక్షంలో రెండు సంస్థలు ఒప్పందం కుదుర్చుకున్నాయి. రాష్ట్రంలోని చేనేత వస్త్రాలకు మార్కెట్ విస్తరణలో భాగంగా తమిళనాడుకు చెందిన కో ఆప్టెక్స్‌తో ఆప్కో ఒప్పందం చేసుకుంది.ఈ ఒప్పందంతో తమిళనాడుకు చెందిన చేనేత వస్త్రాలను ఆప్కో సహా ఇతర వ్యాపార సంస్థల్లో విక్రయిస్తారు. ఏపీకి చెందిన చేనేత వస్త్రాలను కో ఆప్టెక్స్ షోరూమ్‌లతో పాటు తమిళనాడు వ్యాప్తంగా ఉన్న పలు వస్త్ర దుకాణాల్లో విక్రయించనున్నారు.

## కలవరం సృష్టిస్తున్న జిబిఎస్ వ్యాధి

కర్నూలులో మరో కేసు నమోదు..
అప్రమత్తం అయిన వైద్యాధికారులు



2వ పేజిలో..

కర్నూలు, (నినాదం): ఆంధ్రప్రదేశ్‌లో జిబిఎస్ వ్యాధి కలవరం సృష్టిస్తోంది. ఇప్పటి వరకు జీబీఎస్ కేసులతో ముగ్గురు మృతి చెందారు. ప్రస్తుతం కర్నూలులో మరో కేసు నమోదవడం ఆందోళన కలిగిస్తోంది. మరణాలు, కేసులు పెరుగుతుండడంతో ఆందోళన పెరుగుతోంది. మహారాష్ట్ర, తెలంగాణలో విజృంభించిన జీబీఎస్ వ్యాధి ఇప్పుడు ఏపీలో చాప కింద నీరులా వ్యాపిస్తోంది. కేసులు క్రమక్రమంగా పెరుగుతుండడంతో ఆందోళన నెలకొంది. మరోవైపు ప్రభుత్వం కూడా గట్టి చర్యలు చేపట్టింది. ఇంకోవైపు గుంటూరు జీజీహెచ్‌లో నలుగురు చికిత్స పొందుతున్నారు. ఇప్పటి వరకు జీజీహెచ్‌లో ఇద్దరు మృతి చెందారు. అంతకుముందు ప్రకాశం జిల్లా అలసందలపల్లికి చెందిన కమలమ్మ జీబీఎస్‌తో గుంటూరు సర్వజన ఆసుపత్రిలో చికిత్స పొందుతూ ఆదివారం మృతి చెందింది. దీంతో మొత్తంగా ఏపీలో ఇప్పటి వరకు మూడు మరణాలు నమోదయ్యాయి.

## మెరుగైన వైద్య సేవలు లక్ష్యం



5వ పేజిలో..

- పటిష్టమైన పాలనకు 30 సూత్రాల ఎజెండా
- ముఖ్యమంత్రి ఆలోచనల మేరకు అమలు
- వైద్యశాఖ మంత్రి సత్యకుమార్ యాదవ్

## బాబు బంధువే ట్యాపింగ్ సూత్రదారి

పేర్నినాని




2వ పేజిలో..

విజయవాడ: ఏపీలో కూటమి ప్రభుత్వం ఫోన్ ట్యాపింగ్ కు పాల్పడుతోందని మాజీ మంత్రి పేర్ని నాని కీలక వ్యాఖలు చేశారు. శుక్రవారం విజయవాడ జిల్లా జైల్లో వైఎస్సార్‌సీపీ నేత, మాజీ ఎమ్మెల్యే వల్లభనేని వంశీతో ఆయన సతీమణి పంకజశ్రీ, పేర్ని నాని, ఇతర వైఎస్సార్‌సీపీ నేతలు ములాఖత్ అయ్యారు.

## శ్రీవారి భక్తులకు దళారుల బురిడీ

బ్రేక్ దర్శనం టికెట్లను ముందుగానే కొనుగోలు

2



తిరుమల, (నినాదం): వీఐపీ బ్రేక్ దర్శనం కల్పిస్తామని.. రూ.300 రూపాయల ప్రత్యేక ప్రవేశ దర్శనానికి టిక్కెట్లు కొనుగోలు చేశామని చెబుతూ దళారులు శ్రీవారి భక్తులను బురిడీ కొట్టించారు.

## వల్లభనేనీ వంశీతో ములాఖత్..

జైలు సిబ్బందిపై విమర్శలు



2వ పేజిలో..

## ఇది వైఫల్యం చెందిన ప్రభుత్వం..

### కేంద్రంపై రాహుల్‌గాంధీ ఫైర్



ఉత్తరప్రదేశ్, (నినాదం): లోక్‌సభలో ప్రధాన ప్రతిపక్ష నేత, కాంగ్రెస్ పార్టీ అగ్ర నాయకుడు రాహుల్ గాంధీ ప్రధాని నరేంద్ర మోదీ నేతృత్వంలోని బీజేపీ సర్కారుపై తీవ్ర విమర్శలు గుప్పించారు. ఇవాళ ఉత్తరప్రదేశ్‌లోని రాయ్‌బరేలీలో పర్యటించిన ఆయన.. ఈ సందర్భంగా పార్టీ శ్రేణులతో ఏర్పాటు చేసిన ఓ సమావేశంలో మాట్లాడారు. ప్రస్తుతం కేంద్రంలో ఉన్న సర్కారు వైఫల్యం చెందిన సర్కారు అని మండిపడ్డారు.

## ఏపీకి అన్నివిధాలా సహకారం

- 3 ఇండస్ట్రీయల్ కారిడార్లు..
- 5 గ్రీన్‌ఫీల్డ్ కారిడార్లు..
- ఏపీలో వందశాతం విద్యుదీకరణ




2

విజయవాడ, (నినాదం): ప్రధానమంత్రి నరేంద్రమోదీ సారధ్యంలో భారతదేశ వైభవం విశ్వవ్యాప్తం అయ్యిందని కేంద్ర పెట్రోలియం, సహజ వాయువు శాఖ మంత్రి హరదీప్ సింగ్ పూరి వ్యాఖ్యానించారు. ప్రపంచ దేశాలు ఇప్పుడు భారతదేశంవైపు చూస్తున్నాయన్నారు. దేశ ప్రజల కోసం పలు సంక్షేమ పథకాలతో పాటు, ఉచితంగా బియ్యం ఇస్తున్నామని తెలిపారు. శుక్రవారం విజయవాడలో కేంద్రమంత్రి హరదీప్‌సింగ్ పూరి పర్యటించారు. మీడియాతో హరదీప్ సింగ్ పూరి మాట్లాడారు. ఏపీని అన్ని విధాలా అభివృద్ధి చేసేందుకు కేంద్ర ప్రభుత్వం సహకారం అందిస్తుందని చెప్పారు. ఇరిగేషన్ ప్రాజెక్టులు, రాజధాని, పోర్ట్‌ల నిర్మాణం కోసం నిధులు కేటాయించిందని గుర్తుచేశారు.

## వివేకా హత్య కేసులో పీఏ కృష్ణారెడ్డికి ఎదురుదెబ్బ

2

కడప, (నినాదం): మాజీ మంత్రి వైఎస్ వివేకానందరెడ్డి హత్య కేసులో పీఏ కృష్ణారెడ్డికి ఎదురుదెబ్బ తగిలింది. వైఎస్ సునీత, రాజశేఖర్ రెడ్డి, సీబీఐ ఎస్పీ రామ్ సింగ్‌లపై కృష్ణారెడ్డి పెట్టిన కేసు తప్పుడు కేసని పులివెందుల పోలీసులు నిర్ధారించారు. ఈ కేసు విచారణ తుది నివేదికను పులివెందుల డీఎస్పీ మురళీ నాయక్.. కోర్టుకు సమర్పించారు. 2023లో వైసీపీ నాయకుల ఒత్తిళ్లకు తలొగ్గి వైఎస్ సునీత, రాజశేఖర్ రెడ్డి దంపతులతో పాటు సీబీఐ అధికారి రామ్ సింగ్‌లపై కృష్ణా రెడ్డి తప్పుడు కేసు పెట్టారు.



## 11 ఏళ్ల బాలికపై దారుణం..

కిందపడిన అన్నం ఎత్తమని!?

బెంగుళూరు, (నినాదం): బెంగళూరులోని తానిసంద్ర మదర్సాలో దారుణం చోటుచేసుకుంది. కిందపడ్డ అన్నం ఎత్తలేదని 11 ఏళ్ల బాలికను నిర్వాహకుడి కొడుకు మహమ్మద్ హాసన్ చావబాదాడు. కింద పడిన అన్నం ఎత్తమని కోపంతో గట్టిగా అరిచాడు. ఈ క్రమంలో కోపం అణుచుకోలేక ఆమెను జాలి లేకుండా కాలితో ఎడాపెడా తన్నాడు. ఫిబ్రవరి 16వ తేదీన జరిగిన ఈ ఘటన ఆలస్యంగా వెలుగులోకి వచ్చింది. ఈ ఘటనకు సంబంధించిన సీసీటీవీ పుటేజీని పరిశీలించిన పోలీసులు అతడిని అరెస్టు చేశారు. యశ్వంతపుర్ బాలిక 2024 నుంచి మదర్సాలో ఉంటుంది. ఈ క్రమంలో బాలిక పేరెంట్స్ తమకు న్యాయం చేయాలని డిమాండ్ చేస్తున్నారు.





# నేతల విద్యుత్ పాపాలు !

మసిపూసి మారేడుకాయ చందంగా ఇప్పుడు విద్యుత్ వ్యవస్థ తయారయ్యింది. పట్టణం, గ్రామాల్లో విద్యుత్ కోతలతో రైతులు, సామాన్య ప్రజానీకం నిత్యం కష్టాలు ఎదుర్కొంటున్నారు. ఈ సమస్యలను క్షేత్రస్థాయిలో పరిశీలించాల్సి ఉంది. అప్పుడే సమస్యలు తీరుతాయి. గత కెసిఆర్ ప్రభుత్వం నిరంతర విద్యుత్ పేరుతో ఊదరగొట్టింది. అప్పులు చేసి విద్యుత రంగాన్ని కుప్పచేసిన వారు ఇప్పుడు మొసలు కన్నీరు కారుస్తు న్నారు నిజానికి విద్యుత్ బిల్లులు,విద్యుత్ కోతలు ముందునుంచీ తెలుగు రాష్ట్రాలను అతలాకుతలం చేస్తున్నాయి. ఇరు తెలుగు రాష్ట్రాల్లో వివిధ విద్యుత్ సమస్యలు వేధిస్తున్నాయి. గతంలో ప్రభుత్వాలు ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యలను పట్టించుకోలేదు.లోపాలు బయటకు రాకుండా... లోపాల వార్తలను ప్రచురించ కుండా కట్టడి చేయించింది. ఇప్పుడేమో గతంలో అధికారంలో ఉన్న పార్టీ గగ్గోలు పెడుతున్నది. విద్యుత్ అందక ఆందోళనలు చేసిన రైతులు అప్పుడూ ఉన్నారు.. ఇప్పుడు కూడా ఉన్నారు. ఇప్పుడు అవే వార్తలను బలంగా ప్రచారం చేస్తున్న తీరు గత పాలకుల దుర్నీతిని తెలియ చేస్తోంది. తెలంగాణలో బెటర్‌మెంట్ ఛార్జీలతో షాక్‌లు ఇచ్చారు. విద్యుత్ ఛార్జీలను విపరీతంగా పెంచేశారు. ఇక ఎపిలో వ్యవసాయ మోటర్లకు మీటర్లు బిగించడంతో పాటు..విద్యుత్ కోతలు ఆందోళనకు గురిచేస్తున్నాయి.. ఛార్జీల పెంపు ఇప్పటికే తడిసి మోపెడు చేశారు. తెలంగాణలో 24 గంటల విద్యుత్ సరఫరా చేస్తున్నామని చెప్పినా నష్టాలను తట్టుకోలేని విధంగా తయారు చేశారు. గత కెసిఆర్ ప్రభుత్వం తీసుకున్న అనాలోచిత నిర్ణయాలు ఆందోళన కలిగించేలా ఉన్నాయి. వినియోగదారులకు దిమ్మతిరిగేల బిల్లులు వస్తున్నాయి. ఒక్కసారిగా వేల రూపాయల విద్యుత్ బిల్లులు చూసి వినియోగదారులు షాక్‌కు గురవుతున్నారు. కోలుకోలేని విధంగా విద్యుత్ చార్జీలు అప్పుడే పెంచేసారు.. విద్యుత్ వినియోగంలో పెరిగిన లోడ్‌కు సంబంధించి డెవలప్‌మెంట్ చార్జీల రూపంలో సెక్యూరిటీ డిపాజిట్‌లు వసూలు చేయడం వంటివన్నీ చేసేశారు. దీనిని కొత్తగా వచ్చిన కాంగ్రెస్ ప్రభుత్వం సవరించాల్సి ఉంది. కిలోవాట్ లోడ్ జీఎస్‌టీతో కలుపుకుని సుమారు రూ.1500 డెవలప్‌మెంట్ చార్జీలు వడ్డించినట్లు నాటి విద్యుత్‌శాఖ అధికారులు చెప్పారు. బాయిలకాడ మీటర్లు పెట్టమని చెబుతూ వచ్చిన కెసిఆర్..ఇలా గృహ వినియోగ దారులపై ఎడాపెడా ఛార్జీలు వేసి ముక్కు పిండి వసూలు చేయించారు. ఘనత వహించిన పాలకుల కాలంలో వందల్లో వచ్చే బిల్లులు వేల రూపాయల్లో వచ్చాయి. వివిధ ఛార్జీల పేరుతో అదనపు బాదుడు సామాన్య, మధ్య తరగతి ప్రజలను షాక్‌కు గురిచేసాయి. వీటిని సవరించాల్సిన కాంగ్రెస్ ప్రభుత్వం పట్టించుకోవడం లేదు. ఎపిలో కూడా జగన్ హయాంలో విద్యుత్ చార్జీల భారం మోపారు. వాటిని కూడా అధికారంలోకి వచ్చిన టిడిపి సవరించడం లేదు. ఇళ్లలో ప్రతినెల రూ.200 నుంచి రూ.500లోపు విద్యుత్ బిల్లులు వస్తుండేవి. డెవలప్‌మెంట్ చార్జీలు ఒక్కసారి మాత్రమే వస్తాయని అవి తప్పనిసరిగా కట్టాల్సి ఉంటుందని విద్యుత్‌శాఖ అధికారులు పేర్కొన్నారు. ఈ భారం ఇప్పటికీ పడుతూనే ఉంది. ఇక ఎపిలో పరిస్థితి మరోలా ఉంది. పల్లెల్లో ఎప్పుడంటే అప్పుడు విద్యుత్ కట్ అవుతోంది. 9గంటల వ్యవసాయ విద్యుత్ అమలు కావడం లేదని రైతులు వాపోతున్నారు. విద్యుత్ కోసం రాత్రిళ్లు రైతులు పొలాల వద్ద పడిగాపులు పడుతున్నారు. లోడ్ పెరగడమే కారణం అంటున్న అధికారులు జిల్లాల్లో అనధికార విద్యుత్ కోతలు అమలు చేస్తున్నారు. కరెంటు ఎప్పుడు వస్తుందో ... ఎప్పుడు పోతుందో తెలియక ప్రజలు అల్లాడుతున్నారు. ముఖ్యంగా సమాచారం ఇచ్చేవారు లేకపోవడం తో విద్యుత్ మోటార్ల వద్ద రైతులకు కాలం గడుపుతున్నారు. వేసవి ప్రారంభం కాకుండానే ఇలా ఉంటే మున్ముందు పరిస్థితి ఎలా ఉంటుందోనని ఆందోళన చెందుతున్నారు. ఎన్నికల కాలం కావడంతో పట్టించుకునే వారు కరువయ్యారు. చిన్న పరిశ్రమలకూ విద్యుత్ కష్టాలు తప్పడం లేదు. పూర్తిస్థాయిలో వరిసాగుకు నీరు అందటం లేదు. రాత్రిపూట ఫీడర్లు, సబ్‌స్టేషన్ల వారీగా కరెంటు ఇవ్వడంతో రైతులు వంతుల వారీగా రాత్రిపూటే పొలాలకు వెళ్లాల్సిన పరిస్థితి ఉంది. ఇకపోతే గ్రామీణ ప్రాంతాల్లో అనధికార విద్యుత్ కోతలను అమలు చేశారు. ముఖ్యంగా విద్యుత్ వినియోగం అనూహ్యంగా పెరిగిన సందర్భాల్లో గృహ విద్యుత్ వినియోగదారులకు సాయంత్రం, రాత్రి సమయాల్లో గంటనుంచి రెండుగంటల పాటు అనధికార కోతలు విధిస్తున్నారు. విద్యుత్ లోడ్ పెరిగిన సమయంలో అందుకు అనుగుణంగా డివిజన్ల వారీగా కోతలు విధిస్తున్నారు. రాబోయే రోజుల్లో ఈ కోతలు మరింత పెరిగే అవకాశముందని అధికార వర్గాల సమాచారం. వ్యవసాయ సర్వీసులకూ గంటనుంచి రెండు గంటలపాటు అనధికార కోతలు అమలు చేస్తున్నారు. వ్యవసాయ అవసరాలకు పగటిపూట 9 గంటల పాటు ఉచిత విద్యుత్ అందిస్తున్నామన్న ప్రభుత్వ ప్రకటనలు క్షేత్రస్థాయిలో అమలు కావటం లేదు. పరిశ్రమలకు విద్యుత్ సరఫరాలో అంతరాయం ఉండటం లేదని చెబుతున్నప్పటికీ చిన్నతరహా పరిశ్రమలకు కోతల బెడద తప్పటం లేదు. దీనితో రైతులకు తీవ్ర ఇక్కట్లు తప్పడం లేదు. రబీలో మొక్కజొన్న, జొన్న పంటలూ అధికంగా సాగు చేస్తున్నారు. ఈ పరిస్థితిలో 5గంటలకే కుదిస్తే ఎలాగని రైతులు మండిపడుతున్నారు. గ్రామీణ ప్రాంతంలో 5 గంటల నుంచి 8 గంటలపాటు విద్యుత్ కోత విధిస్తున్నారు. దీంతో వినియోగదారులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. పలు గ్రామాల్లో లోవోల్టేజ్ సమస్యలతో ప్రజలు సతమతమవుతున్నారు. వ్యవసాయపంపు సెట్లకు ఉదయం 9గంటల విద్యుత్ సరఫరా చేయాల్సివుంది. అది సక్రమంగా అమలు కాకపోవడంతో మొక్కజొన్న, తెల్లజొన్న, అపరాల సాగుకు వ్యయ ప్రయాసలకోర్చి నీరు పెట్టుకోవాల్సిన పరిస్థితులు ఎదురవుతున్నాయని రైతులు ఆవేదన చెందుతున్నారు. పట్టణ ప్రాతాల్లో రోజుమార్చి రోజు ఏదో ఒక ప్రాంతంలో విద్యుత్ లైన్ల మరమ్మతులు చేస్తున్నారు. దీనితో ఐదు గంటలపాటు సరఫరా నిలిపివేస్తున్నారు. వేసవి ప్రారంభం ముందే కోతలు మొదలయ్యాయని ముందు ముందు పరిస్థితి ఎలా ఉంటుందోనని ప్రజలు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు.

# మన భూమి మనదే

**(ఫిబ్రవరి 22 జమ్మూకశ్మీర్ సంకల్ప్ దివస్)**

**1948లో ఇస్లామిక్ రిపబ్లిక్ ఆఫ్ పాకిస్తాన్ ఆక్రమించుకున్న జమ్మూ కాశ్మీర్ లోని భారత భూభాగాన్ని తిరిగి వెనక్కు తెచ్చుకోవాలనే ఉద్దేశంతో భారతదేశం ప్రతిఏడాది ఫిబ్రవరి 22 ను జమ్మూకశ్మీర్ సంకల్ప్ దివస్ గా జరుపుకుంటోంది. 1994 ఫిబ్రవరి 22 భారత చరిత్రలో కీలకమైన రోజు. ఆరోజు భారత పార్లమెంటు ఉభయ సభల సంయుక్త సమావేశం ఒక ఏకగ్రీవ తీర్మానాన్ని ఆమోదించింది.**




జమ్మూ కశ్మీర్ లోని కొన్ని భాగాలను పాకిస్తాన్ ఆక్రమించడం భారత్ కు ఎంతమాత్రం అంగీకార యోగ్యం కాదు అని ఆ తీర్మానం సారాంశం. పాకిస్తాన్ అన్యాయంగా ఆక్రమించిన భూభాగాలను తిరిగి స్వాధీనం చేసుకోడానికి భారతదేశం కృతనిశ్చయంతో ఉంది అని పార్లమెంటు ఉభయ సభల సభ్యులూ నిశ్చింతగా ప్రకటించారు. పాకిస్తాన్, తను ఆక్రమించిన ప్రదేశాలను ఉగ్రవాదుల శిక్షణాస్థావరాలుగా మార్చి, భారతదేశానికి హాని కలిగించడాన్ని వారు ముక్తకంఠంతో ఖండించారు.అలాంటి దుర్మార్గమైన చర్యలకు పాకిస్తాన్ అండగా నిలవడం మానుకోవాలంటూ పిలుపునిచ్చారు.

***నేపథ్యం***

భారతదేశానికి స్వతంత్రం, బ్రిటిష్ ఆక్రమిత భారత దేశ విభజన తర్వాత అప్పటికి దేశంలో ఉన్న రాజ సంస్థానాలకు అవకాశం ఇచ్చారు. తాముభారతదేశంలో విలీనం అవాలా, లేక పాకిస్తాన్‌లో చేరాలా అన్నదే ఆ అవకాశం. దాన్ని బట్టివివిధ రాజసంస్థానాలు తమ నిర్ణయం తీసుకున్నాయి. ఆ ప్రాథమిక నియమానికి 1947 అక్టోబర్22,23 తేదీల మధ్య రాత్రి విఘాతం కలిగింది. ఆ రాత్రి పాకిస్తాన్ సైన్యం, తమ ప్రాంతపు గిరిజన తెగలవారితో కలిసి జమ్మూకశ్మీర్ రాజసంస్థానం మీద బలవంతపు దాడికి పాల్పడ్డాయి.

ఆ వెంటనే అక్టోబర్ 26న జమ్మూకశ్మీర్ సంస్థానాధీశుడు మహారాజా హరిసింగ్ తన సంస్థానాన్ని భారతదేశంలో విలీనం చేసాడు. తద్వారా భారత దేశం తన సైన్యాన్ని మోహరించడానికి మార్గం సుగమం చేసాడు. అప్పటి భారత ప్రధాని జవహర్‌లాల్ నెహ్రూ,పాకిస్తాన్ ఆక్రమణ విషయాన్ని అంతర్జాతీయ సమాజం దృష్టికి తీసుకువెళ్ళాడు, ఆ వ్యవహారంలో ఐక్యరాజ్య సమితి జోక్యం చేసుకోవాలని కోరాడు. దాంతో పాకిస్తానీ బలగాలతోయుద్ధం కొనసాగుతుండగా, ఐక్యరాజ్య సమితి 1948 డిసెంబర్ 31 అర్ధరాత్రి నుంచి 1949 జనవరి 1 వరకూ యుద్ధ విరమణ ప్రకటించింది. అయితే ఐక్యరాజ్యసమితి తీర్మానాలను,అంతర్జాతీయ చట్టాలనూ ఎంతమాత్రం పట్టించుకోని పాకిస్తాన్, అక్రమ ఆక్రమణలను కొనసాగించింది.ఇప్పుడు పాకిస్తాన్ లో భాగమైన పంజాబ్ లోని ఆ భాగం నుండి జమ్మూ, కాశ్మీర్ రాష్ట్రానికి వలస వచ్చిన వారి విధి మరింత ఘోరంగా ఉంది. ఈ శరణార్థులకు 1947లో మతపరమైన మారణ హోమం సమయంలో మహారాజా ఆశ్రయం కల్పించారు.

మహారాజా పరిపాలన నుండి వైదొలగిన తర్వాత, షేక్ అబ్దుల్లా 1947-48లో కాశ్మీర్ లో స్థిర పడేందుకు పాకిస్తాన్, పిఓకే నుండి వేలాది మంది హిందూ, సిక్కు శరణార్థులను అనుమతించలేదు. నేటికీ, వారిని రాష్ట్ర జనాభాలో కూడా లెక్కించడం లేదు.మరోవైపు, సుదూర ప్రాంతాల నుంచి వస్తున్న ముస్లిం శరణార్థులందరినీ రాష్ట్ర యంత్రాంగం ముక్తకంఠంతో స్వీకరించి, ప్రశాంతంగా రాష్ట్రంలో స్థిరపడేటట్లు చేసింది. టిబెట్ , జింజియాంగ్ నుండి శరణార్థులు ఉన్నారు.(వారు రెండు శతాబ్దాల క్రితం ఇక్కడకు వలస వచ్చారు).

**1965, 1971 యుద్ధాల సమయంలో జమ్మూ ప్రాంతంలోని సరిహద్దు జిల్లాల లోకి ప్రవేశించిన పీవోకే నుండి వచ్చిన వారు, చివరలో లోయలో స్థిరపడిన ఆఫ్ఘన్ శరణార్థులు ఉన్నారు.**

**1947 నుండి 1950 మధ్య, వేలాది మంది డోగ్రా రాజ్‌పుత్ లు, పంజాబీ మాట్లాడే వ్యాపారవేత్తలు పది దశాబ్దాలకు పైగా కాశ్మీర్ లో నివసిస్తున్నప్పటికీ, వారు లోయను విడిచిపెట్టవలసి వచ్చింది.**

## పీఓకే అనిశ్చిత రాజకీయ, ఆర్థిక స్థితి

ఆర్థికంగా, పీఓకే జమ్మూ, కాశ్మీర్ రాష్ట్రం కంటే మైళ్ల దూరంలో వెనుకబడి ఉంది. రాజకీయంగా కూడా స్వేచ్ఛ లేదు. 1949 నుండి 1974 మధ్య, ఇది రావల్పిండి నుండి నేరుగా కేంద్ర ప్రభుత్వంచే పాలించబడింది. ఫెడరల్ ప్రభుత్వ సేవకు చెందిన చాలా మంది ఉన్నత ప్రభుత్వ అధికారులు పంజాబీలు లేదా పుష్టున్‌లు.1974లో, జుల్ఫికర్ అలీ భుట్టో 'మధ్యంతర రాజ్యాంగం' ద్వారా దీనికి స్వయంప్రతిపత్తమైన పాలక ఏర్పాటును ఇచ్చారు. జమ్మూ, కాశ్మీర్ రాష్ట్రం తుది విధిని నిర్ణయించడానికి 'ప్లెబిసైట్' జరిగిన తర్వాత తుది రాజ్యాంగం ఇవ్వబడుతుంది కాబట్టి దీనిని 'మధ్యంతర' అని పిలుస్తారు. నేటికీ, పీఓకే ఈ రాజ్యాంగం ద్వారా పాలించబడుతోంది.

ఈ మధ్యంతర రాజ్యాంగంలోని ముఖ్య లక్షణాలు: రాష్ట్రపతి దేశాధినేత, ఒక ప్రధానమంత్రి ప్రభుత్వాధినేత గా, 48 మంది శాసనసభ్యులు (40 ప్రత్యక్షంగా, 8 మంది పరోక్షంగా) స్థానిక అసెంబ్లీని ఏర్పాటు చేస్తారు. ప్రావిన్స్ దాని స్వంత జాతీయ జెండాను ఉపయోగించడానికి, స్వంత పాస్‌పోర్ట్ లను జారీ చేయడానికి అనుమతించబడింది. అయితే, ఏ దేశమూ ఈ పాస్‌పోర్ట్ లను గుర్తించలేదు. దీంతో ప్రజలు పాకిస్థాన్ పాస్‌పోర్టులపైనే ప్రయాణించాల్సి వస్తున్నది. పీఓకే కి సొంత జాతీయ గీతం, ఎన్నికల సంఘం, ఆడిటర్ జనరల్, సుప్రీం కోర్టు, హైకోర్టు, సబార్డినేట్ కోర్టులు కూడా ఇచ్చారు.

2016 ఆగస్టులో 15 స్వాతంత్ర్య దినోత్సవం నాడు, ప్రధానమంత్రి నరేంద్రమోదీ తన ఎర్రకోట సందేశంలో ప్రస్తావన ద్వారా,సుదీర్ఘకాలంగా అపరిష్కృతంగా ఉండిపోయిన పాక్ ఆక్రమిత జమ్మూ కశ్మీర్, గిల్గిట్ బాల్టిస్తాన్ అంశం పైకి అంతర్జాతీయ సమాజం దృష్టిని ఆకర్షించారు. 2019 ఆగస్టు 5న భారత రాజ్యాంగంలోని 370వ అధికరణానికి సవరణ చేయడం ద్వారా జమ్మూకశ్మీర్ రాష్ట్రాన్ని జమ్మూకశ్మీర్, లద్దాఖ్ అనే రెండు కేంద్రపాలిత ప్రాంతాలుగా పునర్విభజన చేసారు. 2019 ఆగస్టు 6 న కేంద్ర హోంమంత్రి అమిత్ షా, 1994 నాటి పార్లమెంటు తీర్మానాన్ని మరొక్కసారి ప్రస్తావించి, జమ్మూకశ్మీర్ భారతదేశంలో అంతర్భాగమన్న విషయాన్ని గుర్తు చేసారు. పాక్ ఆక్రమిత ప్రాంతాలను, చైనా అధీనంలో ఉన్న అక్సాయ్‌చిన్‌నూ తిరిగి స్వాధీనం చేసుకోవాలన్న భారతదేశపు నిబద్ధతను పునరుద్ఘాటించారు.

మొత్తం మీద, సంకల్ప్ దివస్ సారాంశంఏంటంటే భారతదేశం తన సార్వభౌమ భౌగోళిక ప్రాంతాలను తిరిగి స్వాధీనం చేసుకుని,వాటిని రక్షించుకోవాలన్న దృఢసంకల్పం.ఈ సంకల్పం సాకారం అవుతుందని ఆశిద్దాం.


**పిన్నింటి బాలాజీ రావు**
**హనుమకొండ**
**9866876286**




# చెట్లు నరకితే కఠిన చర్యలు

## మొక్కల రక్షణకు ఏర్పాట్లు

నిజామాబాద్ : మొక్కల పెంపకంలో అందరూ భాగస్వాములై విజయవంతం చేయాలని జిల్లా అటవీ అధికారులు అన్నారు. అక్రమంగా చెట్లను నరికే వారిపై చట్టపరమైన చర్యలు తీసుకోవడం జరుగుతుందని హెచ్చరించారు. కోతుల బెడద పేరుతో చెట్లను నరుకుతున్నారని అన్నారు. ఇలా చేయడం వల్ల గ్రామాల్లో పచ్చదనం కరువవుతుందన్నారు. చివరకు పీల్చడానికి గాలికూడా దక్కదని అన్నారు. ఎవరైనా అనుమతి లేకుండా చెట్లను నరికినా, దొంగకర్ర ఎగుమతి చేసినా తమకు సమాచారం ఇవ్వాలని కోరారు. మానవాళికి ప్రాణవాయువును అందించే చెట్ల సంరక్షణ పౌరుల సామాజిక బాధ్యత అని పేర్కొన్నారు. మొక్కల నర్సరీల్లో ఎండాకాలం వాటిని కాపాడడానికి అటవీ శాఖ అధికారులు కసరత్తు చేస్తున్నారు. నర్సరీల్లో పెంచుతున్న మొక్కలను ఎండల నుంచి కాపాడటానికి సన్నాహాలు చేస్తున్నారు. మొక్కలు ఎండల నుంచి తట్టుకునేలా షెడ్‌నెట్‌లను ఏర్పాటు చేస్తున్నారు. ఈ ఏడాది మొక్కలను నాటి టార్గెట్ పూర్తిచేయడానికి అన్ని ఏర్పాట్లు చేస్తున్నట్లు ఫారెస్ట్ రేంజ్ అధికారి ఒకరు అన్నారు. ఎండల నుంచి మొక్కలకు రక్షణ ఉండేందుకు గ్రీన్‌షెడ్‌నెట్‌లు ఏర్పాటు చేస్తున్నామని చెప్పారు. మొక్కల పెంపకంపై ఎప్పటికప్పుడు ప్రత్యేక చర్యలు తీసుకుంటున్నాం. వీటి పెంపకంలో క్షేత్రస్థాయి సిబ్బందిని కూడా అలర్ట్ చేశాం.గ్రామప్రాంతాల్లో మొక్కలు నాటడానికి అనువుగా అన్నీ సిద్ధం చేశామని అన్నారు. పంపిణీ చేయడానికి మొక్కలను వననర్సరీల్లో సిద్ధం చేసామన్నారు. ఆయా నర్సరీల్లో గ్రామాల్లో అందజేయడానికి మొక్కలు సిద్ధంగా ఉన్నాయి. వివిధ రకాల నీడనిచ్చే, పండ్ల, పువ్వుల మొక్కలను సైతం పెంచుతున్నారు. ప్రధానంగా టేకు, వేప, కానుగ, ఖర్జూర, ఈత, నెమలినార, చింత, దానిమ్మ, జామ, గుల్మోర్గ, మర్రి, రావి తదితర మొక్కలు అందుబాటులో ఉన్నాయి.

### అక్రమణ చెరలో

# దేవాలయ భూములు

**కోట్లు విలువ చేసే భూములకు పట్టాలు కదలని దేవాదాయ శాఖ అధికారులు**

హైదరాబాద్ :

నల్గొండ జిల్లాలో అనేక దేవాలయ భూములు ఆక్రమణకు గురయ్యాయి. కౌలుకు తీసుకున్న వారు కూడా చెల్లించడం లేదు. అలాగే అధికారులు కూడా గట్టిగా చర్యలు తీసుకోవడం లేదు. దేవాదాయ శాఖ మంత్రి కొండా సురేఖ కూడా దేవాలయ భూములపై ఇప్పటి వరకు ఎలాంటి చర్యలు తీసుకోలేదు. ఇంత జరుగుతన్నా దేవాదాయ శాఖ అధికారుల దృష్టి పెట్టడం లేదు. సర్వే నంబర్లు మార్చి రైతుబంధు సహా అనేక పథకాలు పొందారు. దేవాదాయ భూముల పక్కనే ఉన్న సర్వే నెంబర్ వేసి రిజిస్ట్రేషన్ చేయించుకొని రైతుబంధు పథకం కూడా పొందారు. భూములను స్వాధీనంచేస్తే ఆయా దేవాలయాల్లో దూప, దీప నైవేద్యాలతో పాటు మహోత్సవాలను నిర్వహించేందుకు అవకాశం లభిస్తుందని పూజారులు ఆశపడుతున్నారు. ఆత్మకూర్(ఎస్) మండలం కందగట్ల లక్ష్మీనర్సింహ్మస్వామి దేవాలయం పరిధిలో 654 ఎకరాల భూమి ఉంది. ముందుగా కౌలుకు చేశారు. ఆ తర్వాత కౌలు చెల్లించడం మానేశారు. ఏకంగా పక్కా భూముల సర్వే నెంబర్ వేసి రిజిస్ట్రేషన్ చేయించుకున్నారు. దేవాలయం మొత్తం శిథిలావస్థకు చేరింది. అక్కడ దేవాలయ భూములను పరిరక్షించే వారు కరువయ్యారు. అర్వపల్లి మండల కేంద్రంలోని యోగానంద లక్ష్మీనర్సింహ్మస్వామి ఆలయం పరిధిలో 750 ఎకరాల భూమి ఉండగా 650 ఎకరాల భూమి కౌలుకు తీసుకొని సేద్యం చేస్తున్నారు. సంవత్సరానికి రూ.500 మాత్రమే చెల్లించి కౌలు చేస్తున్నారు. మరో 100 ఎకరాలు అక్రమణకు గురయ్యాయి. ఎంతోమంది ఇళ్లు కట్టుకొని నివాసముం టున్నారు. రిజిస్ట్రేషన్లు కూడా మారిపోయాయి. మోతె మండలం ఉంద్రుగొండ లక్ష్మీనర్సింహ్మస్వామి దేవాలయం కింద 100కు పైగా ఎకరాలు ఉండేది. కౌలుకు తీసుకున్న వారు ఏకంగా ఆక్రమించుకున్నారు. మద్దిరాల మండలం గోరెంట్ల వేంకటేశ్వరస్వామి, శివాలయాల కింద 150 ఎకరాల భూమి ఉంటే సుమారు 30 ఎకరాల భూమి అన్యాక్రాంతమైంది. నాగారం మండలంలోని ఫణిగిరి లక్ష్మీనర్సింహ్మస్వామి దేవాలయం, శ్రీరామ ఆలయానికి సంబంధించిన భూముల ను కూడా పట్టాలు చేసుకున్నట్లు సమాచారం. చివ్వెంల మండలం దురాజ్‌పల్లి లింగమంతుల స్వామి గుడి కింద 26 ఎకరాల దేవాలయ భూమి ఉండగా 15 గుంటలు సబ్‌స్టేషన్ నిర్మాణానికి అందజేశారు. అది పోనూ మిగిలిన భూమిలో 5 ఎకరాల దాకా అన్యాక్రాంతమైనట్లు తెలుస్తుంది. చివ్వెంల మండలం ఉంద్రుగొండ ఫారెస్టు భూమి 2వేల ఎకరాలకు పైగా ఉండగా 100 ఎకరాల దాకా చుట్టు పక్కలా వారు అక్రమించుకున్నారు. పెన్‌పహాడ్ మండలంలోని నాగులపహాడ్ త్రికుటేశ్వర దేవాలయం కింద 4 ఎకరాల భూమి ఉండాల్సి ఉంది. కేవలం ఎకరం మాత్రమే ఉంది. పక్కా రైతులు అక్రమించుకొని పట్టాలు చేయించు కున్నారు. హుజుర్‌నగర్ మండలం బూరుగడ్డ గ్రామంలోని వేణుగోపాలస్వామి దేవాలయం పరిధిలో 650 ఎకరాలుంటే 350 మంది రైతులు సేద్యం చేస్తున్నారు. ఎకరానికి రైతులు రూ.3వేలు కౌలు చెల్లిస్తున్నారు. దీనిలో కూడా 100 ఎకరాలు అన్యాక్రాంత మైనట్లు తెలుస్తుంది. మోతె మండలంలోని ఉర్లుగొండ లక్ష్మీనర్సింహ్మస్వామి దేవాలయం పరిధిలో 80 ఎకరాల భూమి ఉండాలి. 15 ఎకరాల భూమి అన్యాక్రాంత మైంది. ఎస్సారెస్పీ కాల్వల కింద 6 ఎకరాల భూమి పోయింది. కౌలు కూడా కొంత మంది చెల్లించడం లేదని తెలుస్తుంది. అయితే వరుసగా విమర్శలు రావడంతో దేవాదాయ శాఖ ఇప్పుడిప్పుడే మేల్కొంటుంది. కబ్జాకు గురైన భూములను సంరక్షించు కోవాలని రాష్ట్ర వ్యాప్తంగా చర్యలు చేపట్టింది. దేవాలయాల సమీపంలో భూముల సర్వే నెంబర్లు బోర్డులపై రాసే కార్యక్రమం కొనసాగుతుంది. అక్రమించుకున్న వారు భూములను ఇవ్వకుంటే ఎండోమెంట్ ట్రిబ్యునల్ కోర్టుల్లో కేసులు నమోదు చేయాలని స్పష్టంగా ఆదేశాలు ఇచ్చారు.

# నాలాల విస్తరణకు రాజకీయ గ్రహణం?

## భారీ లక్ష్యాన్ని నీరుగారుస్తున్న స్వార్థం

హైదరాబాద్ :

రాజధానికి పెనుముప్పుగా పరిణమించిన నాలాల విస్తరణకు కొంతమంది ప్రజాప్రతినిధులే అడ్డంకిగా తయారయ్యారన్న ఆరోపణలు ఉన్నాయి. పెద్ద నాలాలను విస్తరించడం వల్ల నగరంలో ఎంత వర్షం పడినా ఒక్క ప్రాంతానికీ ముంపు ముప్పు లేకుండా చేయాలన్నది ప్రభుత్వ ఉద్దేశం. ఇటీవల హైడ్రా చర్యలను ఎమ్మెల్యే దానం నాగేందర్ వ్యతిరేకించిన విషయం తెలిసిందే. దీనికి అనుగుణంగా సర్వే పూర్తయినా ఇంతవరకు విస్తరణ పనులు మొదలు కాలేదు. ఆక్రమణలతో ప్రవాహ సామర్థ్యం తగ్గి వర్షాకాలంలో ఆ నీరంతా కాలనీలను ముంచెత్తుతోంది. రాజకీయ ప్రయోజనాలను ఆశించి కొందరు అడ్డు తగలడంతో ముంపు ఇబ్బందులను తెచ్చిపెడుతున్నారు. ఫలితంగా ఆస్తి నష్టంతోపాటు అనేకమంది నిరాశ్రయులుగా మారుతున్నారు. ఈ నేపథ్యంలో నగరంలో నాలాల వ్యవస్థను గాడిలో పెడతామని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ప్రకటించారు. అందుకు అనుగుణంగా నాలాల ఆక్రమణలపై సర్వేకు ఆదేశించారు. నాలాలను చాలా వరకు విస్తరిస్తే భవిష్యత్తులో ముంపు ఇబ్బంది ఉండదన్న భావనలో అధికారులకు తగు సూచనలు చేసి ప్రణాళికలు రూపొందించారు. వచ్చే వర్షాకాలం నాటికైనా కొన్ని నాలాలపై ఆక్రమణలను తొలగించి విస్తరించపోతే మళ్లీ నగరానికి ముంపు ముప్పు తప్పదని నిపుణులు హెచ్చరిస్తున్నారు. అయితే నగరంలోని కొంతమంది ప్రజాప్రతినిధులు పది అడుగుల మేర విస్తరిస్తే వేలాది ఆక్రమణలను తొలగించాల్సి వస్తుందని, అదే జరిగితే ఆమక్రణదారుల నుంచి తీవ్రమైన ప్రతిఘటన ఎదుర్కోవాల్సి వస్తుందని చెబుతున్నారు. ఆక్రమణలు తొలగించకుండా నాలాలు విస్తరించకుండా ప్రస్తుతమున్న నాలాల్లో లోతుగా పూడిక తీస్తే సరిపోతుందని వీరి వాదనగా ఉంది. ఆక్రమణల తొలగింపు మొదలుపెడితే ప్రజల నుంచి పెద్దఎత్తున ఒత్తిడి వచ్చే అవకాశం ఉందని వీరు భయపడుతున్నారు. అందుకే విస్తరణకు మోకాలడ్డు తున్నారు. ప్రజాప్రతినిధులు ఒత్తిడితో నాలాల ఆక్రమణ తొలగింపు విస్తరణ వేగంగా ముందుకు వెళ్లడం లేదు. ఎలాగూ నిధులు సమస్య ఉంది కాబట్టి నాలాల్లో పూడిక తొలగింపుపైనే మహానగరపాలక సంస్థ అధికారులు దృష్టి పెట్టారు. ఈ నాలాలపై దాదాపు 12 వేల వరకు ఆక్రమణలు ఉన్నాయని తేల్చారు. వర్షపు నీరు వెళ్లేందుకు ఉన్న కాలువలన్నీ మురుగు నాలాలుగా మారిపోయాయి. గతంలో వర్షాకాలంలో నిజాంపేట, బాచుపల్లి, బండారి లేఅవుట్, నాచారం, ఆల్విన్ కాలనీ తదితర అనేక ప్రాంతాలు ముంపు నీటిలో చిక్కుకున్నాయి. వీటిని ఎంతమేర విస్తరించాలన్న దానిపైనా సర్వేలో గుర్తించి అందుకు అనుగుణంగా మార్కింగ్ చేశారు. ప్రస్తుతం నగరంలో పడే వర్షం నీటినీ పరిగణనలోకి తీసుకుని ఈ నాలాలను కనీసం పది అడుగుల మేర అదనంగా విస్తరించాల్సిందేనని నిపుణులు తేల్చి చెప్పారు. లేని పక్షంలో భారీ వర్షాలొస్తే అనేక కాలనీలు ముంపు నీటిలో ఉండాల్సిందేనని తేల్చి చెప్పారు.



# శ్రీకాళహస్తిలో శివరాత్రి ఏర్పాట్లు

శ్రీకాళహస్తి : శ్రీకాళహస్తీశ్వరాలయంలో కొలువుదీరిన వాయులింగేశ్వరుడు మహా శివరాత్రి ఉత్సవాలు త్వరలో ప్రారంభం కానున్నాయి. ఇందుకు అనుగుణంగా ఆలయ అధికారులు జోరుగా ఏర్పాట్లు చేస్తున్నారు. శ్రీకాళహస్తిలో శివరాత్రి ఉత్సవాలకు భారీగా ఏర్పాట్లు చేస్తున్నారు. భక్తుల రాకను దృష్టిలో పెట్టుకుని చలువపందిళ్లు, మంచినీటి సరఫరాకు ప్రాధాన్యం ఇస్తున్నారు. దీనికితోడు స్వామి దర్శనానికి ఇబ్బందులు లేకుండా చూస్తున్నారు. ఇదిలావుంటే భక్తుల పాలిట భూకైలాసంగా విరాజిల్లే శ్రీకాళహస్తీశ్వరాలయంలో బ్రహ్మోత్సవాలను పురస్కరించుకుని ప్రత్యేక ఏర్పాట్లు చేస్తున్నారు. ఆలయం లోపల, ఆవరణలో కళాకారులు తీర్చిదిద్దిన రంగవల్లులు భక్తులను ఎంతగానో ఆకట్టుకుంటున్నాయి. ప్రధాన ఆలయం, గోపురాలకు చేసిన విద్యుద్దీపాలంకరణలు ఆకట్టుకుంటున్నాయి. జ్ఞానప్రసూనాంబిక అతిథిగృహ సమీపంలోని దుకాణ సముదాయ గోడకు వేసిన చిత్రాలు అబ్బురమనిపిస్తున్నాయి. విభిన్నరకాల నృత్య భంగిమలున్న ఈ చిత్రాలు అందరినీ కట్టిపడేస్తున్నాయి. ఇక్కడే శ్రీకాళహస్తి క్షేత్ర విశిష్టతను ప్రతిబింబించే చిత్రం ప్రత్యేక ఆకర్షణగా నిలుస్తోంది.

# గ్రూప్-2 మెయిన్స్ అభ్యర్థులకు న్యాయం చేయండి

**- ప్రభుత్వానికి వైఎస్ షర్మిల డిమాండ్**



**విజయవాడ, ఫిబ్రవరి21 (నినాదం న్యూస్) :** గ్రూప్-2 మెయిన్స్ అభ్యర్థులకు కూటమి ప్రభుత్వం న్యాయం చేయాలని ఏపీ కాంగ్రెస్ అధ్యక్షురాలు వైఎస్ షర్మిల డిమాండ్ చేశారు. గ్రూప్-2 మెయిన్స్‌కు అర్హత సాధించిన 92,250 మంది అభ్యర్థుల తరుపున కూటమి ప్రభుత్వాన్ని డిమాండ్ చేస్తున్నామని అన్నారు. ఇవాళ(శుక్రవారం) విజయవాడలోని కాంగ్రెస్ కార్యాలయంలో షర్మిల విరీడియా సమావేశం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా షర్మిల విరీడియాతో మాట్లాడుతూ... 2023 డిసెంబర్ 11వ తేదీన ఇచ్చిన నోటిఫికేషన్ రోస్టర్ విధానంలో తప్పులు ఉన్నాయని అభ్యర్థులు తీవ్ర ఆందోళనలో ఉన్నారని వైఎస్ షర్మిల చెప్పారు. తప్పులను సరిదిద్దకుంటే నష్టం జరుగుతుందని అభ్యర్థులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారని వైఎస్ షర్మిల అన్నారు. న్యాయపరమైన ఇబ్బందులతో నోటిఫికేషన్ రద్దయ్యే పరిస్థితులు ఉంటాయని అభ్యర్థులు చెబుతున్నారని తెలిపారు. రోస్టర్ విధానంలో తప్పుల తడకతో నోటిఫికేషన్ రద్దయ్యిందని గుర్తుచేశారు. ఉద్యోగాలు పోయే పరిస్థితులు ఏపీలో కూడా ఎదురవుతాయని అభ్యర్థులు భయపడుతున్నారని వైఎస్ షర్మిల చెప్పారు. తప్పులు సరిదిద్దాలని అభ్యర్థులు కోరుతున్నారని వైఎస్ షర్మిల అన్నారు. హడావిడిగా ఈ నెల 23వ తేదీన పరీక్ష నిర్వహించాల్సిన అవసరం ఏంటని కూటమి ప్రభుత్వాన్ని ప్రశ్నించారు. ఏపీపీఎస్సీ ఎందుకు మొండిగా వ్యవహరించాల్సిన పరిస్థితి ఉందని ప్రశ్నించారు. ఏపీ వ్యాప్తంగా రోడ్లపై అభ్యర్థులు ఆందోళనలు చేస్తుంటే వారి విజ్ఞప్తి పట్టించుకోరా అని వైఎస్ షర్మిల నిలదీశారు. రోస్టర్ విధానంలో తప్పులు సరిదిద్దే అంశం, మెయిన్స్ పరీక్ష నిర్వహణపై కూటమి ప్రభుత్వం వెంటనే ప్రకటన చేయాలని అన్నారు. ఆందోళనలో ఉన్న మెయిన్స్ అభ్యర్థులను పిలిచి ప్రభుత్వం వెంటనే చర్చించాలని షర్మిల డిమాండ్ చేశారు.

# ఇంటర్ హాల్‌టిక్కెట్లు విడుదల

- **వాట్సాప్ ద్వారా డౌన్‌లోడ్ చేసుకోవచ్చు**
- **ఇంటర్ బోర్డు వెల్లడి**

**అమరావతి, ఫిబ్రవరి21 (నినాదం న్యూస్) :** త్వరలో ఇంటర్మీడియట్ పరీక్షల ప్రారంభం కానున్న క్రమంలో హాల్ టికెట్లను ఇంటర్మీడియట్ బోర్డు శుక్రవారం విడుదల చేసింది. మార్చి 1, 3వ తేదీల నుంచి ఇంటర్ ఫస్ట్ ఇయర్, సెకండ్ ఇయర్ పరీక్షలు ప్రారంభం కానున్నాయి. అయితే ఇంటర్మీడియట్ పరీక్షల హాల్‌టికెట్లను వాట్సప్ గవర్నెన్స్‌లో అందించేందుకు చంద్రబాబు సారథ్యంలోని కూటమి ప్రభుత్వం నిర్ణయించిన విషయం విధితమే. ఇక ఇంటర్మీడియట్ బోర్డు అఫీషియల్ వెబ్‌సైట్ నుంచి సైతం వీటిని డౌన్‌లోడ్ చేసుకోవచ్చని కార్యదర్శి తెలిపారు. ఇటీవల ప్రాక్టికల్ పరీక్షలకు సంబంధించిన హాల్ టికెట్లను సైతం వాట్సప్ ద్వారా డౌన్‌లోడ్ చేసుకొనే సదుపాయం కల్పించింది ప్రభుత్వం. ఇంటర్ ఫస్ట్, సెకండ్ ఇయర్ కలిపి దాదాపు 10 లక్షల మందికి పైగా విద్యార్థులు.. పరీక్షకు హాజరుకానున్నారు. అయితే ఫీజులు చెల్లించ లేదంటూ విద్యార్థులకు ప్రైవేటు కాలేజీలు హాల్ టికెట్లు జారీ చేయకుండా.. ఆపేయడం వంటి ఘటనలు జరగకుండా ప్రభుత్వం చర్యలు చేపట్టింది. వాట్సప్ నంబరు 9552300009 ద్వారా ఇంటర్ హాల్‌టికెట్లను సులభంగా డౌన్‌లోడ్ చేసుకోవచ్చు. మరోవైపు 10వ తరగతి విద్యార్థులు సైతం వాట్సప్‌లోనే హాల్‌టికెట్లను డౌన్‌లోడ్ చేసుకునే విధంగా విద్యాశాఖ చర్యలు చేపడుతోంది. ఇంటర్మీడియట్ పరీక్షలు ఫస్ట్ ఇయర్ మార్చి 1వ తేదీ నుంచి ప్రారంభమవుతాయి. ఇవి మార్చి 19వ తేదీతో ముగియనున్నాయి. అలాగే ఇంటర్ రెండవ సంవత్సరం పరీక్షలు మార్చి 3 నుంచి 20వ తేదీ వరకు జరగనున్నాయి. ఈ పరీక్షలు ప్రతి రోజూ ఉదయం 9 గంటల నుంచి మధ్యాహ్నం 12 గంటల వరకు జరగనున్నాయి.

# ఇన్వెస్టిగేషన్ స్టోరీలు రాసే హక్కు జర్నలిస్టుకు ఉంటుంది

- **పత్రికల్లో మంచివి చెడ్డవి అంటూ ఉండవు**
- **మీడియా స్వేచ్ఛని అడ్డుకునే హక్కు ఎవరికీ లేదు**
- **టీయుడబ్ల్యూజే జిల్లా బాధ్యులు క్యాతం సతీష్ కుమార్, సామంతుల శ్యామ్**



**భూపాలపల్లి ఫిబ్రవరి 21(నినాదం):** తనకి దొరికిన సమాచారం మేరకు పూర్తిస్థాయిలో అన్యాయాన్ని అరికట్టేందుకు విలేకరులు వార్తలు రాస్తారు. అదేవిదందా ఇన్వెస్టిగేషన్ స్టోరీలు సైతం రాసే హక్కు వారికుంటుందని భూపాలపల్లి జిల్లా టీయూడబ్ల్యూజే (ఐజేయు) జిల్లా అధ్యక్ష,కార్యదర్శి క్యాతం సతీష్ కుమార్,సామంతుల శ్యామ్ అన్నారు. గురువారం పెద్దపల్లి జిల్లా రామగుండం ఎమ్మెల్యే రాజ్ ఠాకూర్ అనుచరులు మీడియా సమావేశంలో పాత్రికేయులు, పత్రికలను దూశించారు. ఈ మేరకు శుక్రవారం టియుడబ్ల్యుజె జిల్లా కార్యవర్గ సభ్యులు స్పందించారు. జర్నలిస్టులు రాసిన కథనాలపై అధికారులు పూర్తిస్థాయిలో విచారణ చేపట్టి వాస్తవాలను పరిగణలోకి తీసుకోవాలి తప్ప ఇలా ఫోర్త్ ఎస్టేట్ ను కించపరిచే విధంగా గోదావరిఖని ప్రెస్ క్లబ్లో రాజకీయ నాయకులు ప్రెస్ మీట్ పెట్టి మంచిపత్రికలు,చెడ్డపత్రికలు అంటూ జర్నలిస్టులను విడదీయడం సరికాదని ,ఏ పత్రికలో పనిచేసినా మేమంతా ఒకటే అని అన్నారు. అబద్దాన్ని కప్పి పుచ్చుకోవడం కోసం జర్నలిస్టులను బెదిరించటం క్షమించరానిదని తెలిపారు. ఇలాంటి సంఘటనలు మళ్ళీ పునరావృతమైతే ఊరుకునేది లేదని, ఇప్పటికైనా పత్రిక ప్రకటన ద్వారా బేషరతుగా క్షమాపణలు చెప్పాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఐజేయు జిల్లా ఉపాధ్యక్షులు తడక సుధాకర్, రాష్ట్ర హెల్త్ కమిటి మెంబర్ సామల శ్రీనివాస్,రాష్ట్ర కౌన్సిల్ మెంబర్ విజయ్ తదితరులు పాల్గొన్నారు.

# ఎమ్మెల్యే రాజ్ ఠాకూర్ పద్ధతి మార్చుకోవాలి

- **మీడియా స్వేచ్ఛను అడ్డుకుంటే సహించం.**
- **నిజాన్ని నిర్భయంగా రాసే హక్కు ప్రతి పత్రికకూ ఉంటుంది**
- **మీడియాలో మంచి, చెడ్డ పత్రికలంటూ ఉండవు.**
- **రామగుండం కాంగ్రెస్ శ్రేణులు మీడియాపై చేసిన అనుచిత వ్యాఖ్యలు వెనక్కి తీసుకోవాలి**
- **జయశంకర్ భూపాలపల్లి జిల్లా టీఎస్ జేయూ జిల్లా అధ్యక్షులు ఎడ్ల సంతోష్**



**భూపాలపల్లి, ఫిబ్రవరి 21(నినాదం):** జయశంకర్ భూపాలపల్లి జిల్లా:జిల్లా కేంద్రం లోని కాకతీయ ప్రెస్ క్లబ్ లో తెలంగాణ స్టేట్ జర్నలిస్ట్ యూనియన్ నాయకులు శుక్రవారం ఏర్పాటుచేసిన ప్రెస్ మీట్ లో మాట్లాడుతూ. మీడియా స్వేచ్ఛను అడ్డుకోవాలని చూస్తే సహించబోమని, నిజాన్ని నిర్భయంగా రాసే హక్కు ప్రతి పత్రికకు ఉంటుందన్నారు.పత్రికలలో మంచి,చెడ్డ తేడా ఉండదని,మీడియాపై విమర్శలు చేసే ముందు అన్ని ఆలోచించి చేయాలని తెలంగాణ స్టేట్ జర్నలిస్ట్ యూనియన్ జయశంకర్ జిల్లా అధ్యక్ష కార్యదర్శులు ఎడ్ల సంతోష్,దొమ్మాటి రవీందర్ అన్నారు. శుక్రవారం భూపాలపల్లి జిల్లా కేంద్రంలోని కాకతీయ ప్రెస్ క్లబ్ లో ఏర్పాటుచేసిన విలేకరుల సమావేశంలో వారు మాట్లాడుతూ... వార్తలు రాసే విధానం అనేక రకాలుగా ఉంటుందని, దొరికిన సోర్సును బట్టి రాసే వార్తను ఇన్వెస్టిగేషన్ వార్త అంటారని లీడర్లకు తెలవకపోవడం శోచనీయమన్నారు. ఇప్పటికైనా రామగుండం ఎమ్మెల్యే మక్కాన్ సింగ్ రాజ్ ఠాకూర్ అనుచరులు మీడియాపై చేసిన అనుచిత వ్యాఖ్యలను వెంటనే వెనక్కి తీసుకోవాలని, లేనియెడల రాష్ట్రవ్యాప్తంగా టీఎస్ జేయు ఆధ్వర్యంలో ఆందోళన చేపడుతామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో జిల్లా సంయుక్త కార్యదర్శి కడపాక రవి,కోశాధికారి శేఖర్ నాని, జిల్లా సంయుక్త కార్యదర్శి,బొచ్చు భూపాల్,ఈసి మెంబర్ కె.దేవేందర్ తదితరులు పాల్గొన్నారు.

## కలవరం సృష్టిస్తున్న జిబిఎస్ వ్యాధి

- **కర్నూలులో మరో కేసు నమోదు**
- **అప్రమత్తం అయిన వైద్యాధికారులు**

**అమరావతి, ఫిబ్రవరి21 (నినాదం న్యూస్) :** ఆంధ్రప్రదేశ్‌లో జిబిఎస్ వ్యాధి కలవరం సృష్టిస్తోంది. ఇప్పటి వరకు జీబీఎస్ కేసులతో ముగ్గురు మృతి చెందారు. ప్రస్తుతం కర్నూలులో మరో కేసు నమోదవడం ఆందోళన కలిగిస్తోంది. మరణాలు, కేసులు పెరుగుతుండడంతో ఆందోళన పెరుగుతోంది. మహారాష్ట్ర, తెలంగాణలో విజృంభించిన జీబీఎస్ వ్యాధి ఇప్పుడు ఏపీలో చాప కింద నీరులా వ్యాపిస్తోంది. కేసులు క్రమక్రమంగా పెరుగుతుండడంతో ఆందోళన నెలకొంది. మరోవైపు ప్రభుత్వం కూడా గట్టి చర్యలు చేపట్టింది. ఇంకోవైపు గుంటూరు జీజీహెచ్‌లో నలుగురు చికిత్స పొందుతున్నారు. ఇప్పటి వరకు జీజీహెచ్‌లో ఇద్దరు మృతి చెందారు. అంతకుముందు ప్రకాశం జిల్లా అలసందలపల్లికి చెందిన కమలమ్మ జీబీఎస్‌తో గుంటూరు సర్వజన ఆసుపత్రిలో చికిత్స పొందుతూ ఆదివారం మృతి చెందింది. దీంతో మొత్తంగా ఏపీలో ఇప్పటి వరకు మూడు మరణాలు నమోదయ్యాయి. అయితే ప్రజలు ఆందోళన చెందవద్దని అధికారులు, వైద్యులు చెబుతున్నా.. కేసులు నమోదుకావడం, మరణాలు ప్రజలను ఆందోళనకు గురి చేస్తున్నాయి. ప్రస్తుతం కర్నూలు జిల్లా వాసులను ఈ కొత్త వైరస్ వణికిస్తోంది. మొన్నటి వరకు మహారాష్ట్ర, తెలంగాణల్లో కలకలం రేపిన గులియన్ బారే సిండ్రోమ్ (జీబీఎస్) ప్రస్తుతం రాష్ట్రంలో కూడా చాపకింద నీరులా వ్యాపించింది. జీబీఎస్ లక్షణాలతో 44 ఏళ్ల మహిళ కర్నూలు ప్రభుత్వ ఆసుపత్రిలో చేరింది. ఆరు రోజుల క్రితం తీవ్ర జ్వరం, కాళ్ల నొప్పులతో బాధపడుతూ అడ్మిట్ అయింది. రోగికి పరీక్షలు నిర్వహించగా.. జీబీఎస్ వ్యాధి ఉన్నట్లు నిర్ధారణ కావడంతో మహిళను ఏఎంసీ వార్డులో ఉంచి వైద్యులు చికిత్స అందిస్తున్నారు. ఈ కేసుతో కర్నూలు జీజీహెచ్ సూపరింటెండెంట్ డాక్టర్ కె.వెంకటేశ్వర్లు అప్రమత్తమయ్యారు. జీబీఎస్ వ్యాధి నివారణపై సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఈ వ్యాధి కలుషిత ఆహారం వల్ల సోకుతుందని, ముఖ్యంగా పిల్లలు, వృద్ధులపై తీవ్ర ప్రభావం చూపుతుందన్నారు. జీజీహెచ్‌లో చికిత్సకు అవసరమైన ఇమ్యూనోగ్లోబిన్ ఇంజెక్షన్లు అందుబాటులో ఉన్నాయన్నారు. గులియన్‌బారే సిండ్రోమ్‌కు నోడల్ ఆఫీసర్‌గా మెడిసిన్ అసోసియేట్ ప్రొఫెసర్ డాక్టర్ దమం శ్రీనివాసులును నియమించారు. ఈ సమావేశంలో సీఎస్ఆర్ఎంవో బి.వెంకటేశ్వర్లు, న్యూరాలజి హెచ్ఓడీ సి.శ్రీనివాసులు, మెడిసిన్ హెచ్ఓడీ ఇక్బాల్ హుశేన్, పీడియాట్రిక్ అసోసియేట్ ప్రొఫెసర్ రవీంద్రనాథ్ రెడ్డి, అడ్మినిస్ట్రేటర్లు శివబాల, కిరణ్ కుమార్ పాల్గొన్నారు. ఎలాంటి విపత్కర పరిస్థితులైనా ఎదుర్కొనేందుకు సిద్ధంగా ఉన్నామని కర్నూలు జీజీహెచ్ సూపరింటెండెంట్ డాక్టర్ కె.వెంకటేశ్వర్లు అన్నారు. జీబీఎస్ వ్యాధి నివారణ కోసం అన్ని ఏర్పాట్లు చేశామని, ఇమ్యూనోగ్లోబిన్ ఇంజెక్షన్లు మందులు అందుబాటులో ఉంచామని, ప్రత్యేకంగా వైద్యులతో నోడల్ కమిటీని ఏర్పాటు చేశామన్నారు. ఇది అంటువ్యాధి కాదని, ప్రజలు ఈ వ్యాధిపై అవగాహన కలిగి ఉండాలని ఆయన అన్నారు.

## తాజ్ బంజారాకు జిహెచ్ఎంసీ షాక్

**- పన్ను కట్టనందకు హోటల్ సీజ్**

**హైదరాబాద్,ఫిబ్రవరి21 (నినాదం న్యూస్) :** హైదరాబాద్ సిటీలో ఫేమస్ అయిన తాజ్ బంజారా హోటల్‌కు జీహెచ్ఎంసీ అధికారుల షాక్ ఇచ్చారు. హైదరాబాద్ బంజారాహిల్స్ తాజ్ బంజారా హోటల్‌ను జీహెచ్ఎంసీ అధికారులు సీజ్ చేశారు. గత రెండేళ్లుగా పన్ను చెల్లించకపోవడంతో ఈ మేరకు అధికారులు సీజ్ చేశారు. పన్ను చెల్లించాలని పలు మార్లు నోటీసులు ఇచ్చినా హోటల్ యాజమాన్యం స్పందించలేదు. దీంతో అధికారులు హోటల్‌ను సీజ్ చేశారు. మొత్తం రూ. కోటి 47 లక్షల టాక్స్ పెండింగ్ ఉందని, పన్ను చెల్లించాలని.. జీహెచ్ఎంసీ అధికారులు 5 సార్లు నోటీసులు ఇచ్చిన హోటల్ యాజమాన్యం స్పందించక పోవడంతో ఈ నిర్ణయం తీసుకున్నారు. గడిచిన రెండు సంవత్సరాలుగా హోటల్ నిర్వాహకులు జీహెచ్ఎంసీకి పన్ను బకాయలు చెల్లించలేదు. దీనిపై పలుమార్లు నోటీసులు ఇచ్చారు. అయినా హోటల్ నిర్వాహకుల నుంచి ఎలాంటి స్పందన రాలేదు. పరిస్థితి గమనించిన జీహెచ్ఎంసీ అధికారులు శుక్రవారం ఉదయం హోటల్‌ను సీజ్ చేశారు. హైదరాబాద్ సిటీలో ఫేమస్ అయిన.. నిత్యం బిజీగా ఉండే తాజ్ బంజారా హోటల్‌కు సెలబ్రెటీలు ఎక్కువగా వస్తుంటారు. క్రికెటర్లు ఎప్పుడు వచ్చినా ఈ హోటల్‌లో బస చేస్తుంటారు. అలాగే దేశంలోని కీలక రాజకీయనేతలు హైదరాబాద్ వచ్చినప్పుడు ఇక్కడే స్టే చేస్తారు. పార్టీ సమావేశాలకు అనుకూలంగా ఉండడంతో ఎక్కువ మంది ఈ హోటల్ వైపు మొగ్గుచూపుతారు. అటాంటి హోటల్ సీజ్ కావడం గమనార్హం..

## కృష్ణా యాజమాన్య బోర్డు భేటీ వాయిదా

**- ఏపీ హాజరు కాక పోవడంతో నిర్ణయం**

**హైదరాబాద్, ఫిబ్రవరి21 (నినాదం న్యూస్) :** కృష్ణా నది యాజమాన్య బోర్డు ప్రత్యేక, అత్యవసర సమావేశం వాయిదా పడింది. సమావేశానికి తాము హాజరుకాలేమని, వాయిదా వేయాలని ఏపీ అధికారులు కోరారు. దీంతో సమావేశాన్ని సోమవారానికి బోర్డు వాయిదా వేసింది. ఈ నేపథ్యంలో సోమవారం మధ్యాహ్నం 3.30 గంటలకు సమావేశం జరుగనుంది. ఈ మేరకు రెండు రాష్ట్రాలకు సమాచారం అందించామని అధికారులు వెల్లడించారు. కాగా, శ్రీశైలం, నాగార్జున సాగర్ నుంచి కృష్ణా నీటిని ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం అక్రమంగా తరలిస్తున్నదని, వెంటనే అడ్డుకోవాలని రాష్ట్ర నీటిపారుదల శాఖ మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి కేఆర్ఎంబీకి ఫిర్యాదు చేశారు. రెండు ప్రాజెక్టుల పరిధిలో 35 చోట్ల టెలిమెట్రీ పరికరాలు ఏర్పాటు చేయాలని కోరారు. దీంతో బోర్డు చైర్మన్ అతుల్ జైన్ అధ్యక్షతన శుక్రవారం మధ్యాహ్నం సమావేశం ఏర్పాటు చేసింది. అయితే ఏపీ విజ్ఞప్తితో సమావేశం వాయిదాపడింది. అయితే కృష్ణా, గోదావరి జలాలను ఏపీ తరలించుకుపోతున్నా కాంగ్రెస్ ప్రభుత్వం మొద్దు నిద్ర వీడటం లేదంటూ బీఆర్ఎస్ ఎమ్మెల్యే హరీశ్ రావు విమర్శించిన విషయం తెలసిందే. 666 టీఎంసీలకు గాను ఏపీ ఇప్పటికే 657 టీఎంసీలను వినియోగించుకున్నదని, తెలంగాణకు 343 టీఎంసీలకు గాను 220 టీఎంసీలు మాత్రమే వినియోగించుకోవడం ప్రభుత్వ అసమర్థతేనని మండిపడ్డారు. ఇప్పటికైనా సర్కారు కండ్లు తెరిచి రైతుల పంటలు కాపాడలంటే తక్షణమే కేంద్ర ప్రభుత్వం ఒత్తిడి తేవాలన్నారు. ఆంధ్రప్రదేశ్‌కు నీటి విడుదలను వెంటనే బంద్ చేయించాలని డిమాండ్ చేశారు.

Bank of India
Relationship beyond banking

ఖైరతాబాద్ బ్రాంచ్
గ్రౌండ్ ఫ్లోర్, పి.టి.ఐ. బిల్డింగ్, ఎ.సి. గార్డ్స్, మాసబ్ ట్యాంక్, హైదరాబాద్-500004, ఫోన్: 040-23323923, 23323928 క్రెడిట్ డిపార్ట్‌మెంట్, 23300449, టెలి ఫ్యాక్స్: 23321594

**స్వాధీనతా ప్రకటన**

ఇందుమూలముగా తెలియజేయడమేమనగా సెక్యూరిటైజేషన్ అండ్ రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ అస్సెట్స్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటరెస్ట్ యాక్ట్, 2002 క్రింద మరియు సెక్యూరిటీ ఇంటరెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) రూల్స్, 2002లోని రూల్ 3తో చదవబడు సెక్షన్ 13(2) క్రింద సంక్రమించిన అధికారాలను వినియోగించుకొనుచూ **బ్యాంక్ ఆఫ్ ఇండియా, ఖైరతాబాద్ బ్రాంచ్** వారి అధీకృత అధికారి అయిన ఈ క్రింది సంతకముదారు జారీ చేసిన డిమాండ్ నోటీసు **తేది: 18.10.2024** ప్రకారము రుణగ్రహీత **శ్రీ సాయి కిరణ్ ఉప్పుల**, హయత్‌నగర్ సర్కిల్, జిహెచ్ఎంసిలోని బ్లాక్ నెం. 7, వార్డు నెం. 4 క్రింద రంగారెడ్డి జిల్లా, హయత్‌నగర్ రెవెన్యూ మం॥, హయత్‌నగర్ గ్రా॥, అన్మగల్ వద్ద పద్మావతి కాలనీ లోని సర్వే నెంలు. 329,330,331, 332 & 338లలో 133 చ॥గ॥లు లేదా 111.20 చ॥మీ॥ల విస్తీర్ణము కలిగిన ప్లాట్ నెం. 48లో ప్లింత్ ఏరియా 1732 చ॥అ॥లు (గ్రౌండ్ ఫ్లోర్: 866 చ॥అ॥ & మొదటి అంతస్తు 866 చ॥అ॥లు) (ఆర్‌సిసి) రూఫింగ్‌తో నిర్మించబడిన జి+1 అంతస్తు గల మున్సిపల్ ఇంటి డోర్ నెం. 4-7-203/పి48 వారిని నోటీసులో తెలిపిన బకాయి మొత్తం గృహ రుణం (860975110000431) కోసం **రూ. 32,46,207 + 29.06.2024 నుండి @9.15%** రేటు చొప్పున వడ్డీ + 2.00% అపరాధ వడ్డీ నెలవారి వాయిదాలపై ఖర్చులు, వ్యయములు మొ॥గు॥ సదరు నోటీసు స్వీకరణ తేదీ నుండి 60 రోజులలోగా తిరిగి చెల్లించమని కోరబడియున్నారు.

శ్రీ సాయి కిరణ్ ఉప్పుల, రుణగ్రహీత రుణ బకాయి మొత్తాన్ని తిరిగి చెల్లించుటలో విఫలమైనందున, సెక్యూరిటీ ఇంటరెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) రూల్స్, 2002లోని రూల్ 8తో చదవబడు సదరు చట్టములోని సెక్షన్ 13 సబ్‌సెక్షన్ (4) క్రింద అతని సంక్రమించిన అధికారములను వినియోగించుకొనుచూ క్రింద తెలిపిన ఆస్తిని ఈ క్రింది సంతకముదారు **తేది: 21 ఫిబ్రవరి, 2025**న స్వాధీనం చేసుకోవడమైనదని రుణగ్రహీతకు మరియు సాధారణ ప్రజానీకమునకు తెలియజేయడమైనది.

శ్రీ సాయి కిరణ్ ఉప్పుల మరియు సాధారణ ప్రజానీకమును హెచ్చరించడమేమనగా సదరు ఆస్తులతో ఎటువంటి లావాదేవీలు జరుపకూడదనియు, ఒక వేళ జరిపినట్లయితే **బ్యాంక్ ఆఫ్ ఇండియా**, వారికి చెందవలసిన బకాయి మొత్తము గృహ రుణం (860975110000431) కోసం **రూ. 32,46,207 + 29.06.2024 నుండి @9.15%** రేటు చొప్పున వడ్డీ + 2.00% అపరాధ వడ్డీ నెలవారి వాయిదాలపై ఖర్చులు, వ్యయములు మొ॥గు॥ వాటి క్రింద వర్తించును

సెక్యూర్డ్ ఆస్తులను విడిపించుకొనుటకు గల సమయ లభ్యతకు సంబంధించి చట్టములోని సెక్షన్ 13 సబ్‌సెక్షన్ (8)ని గమనించవలసిందిగా రుణగ్రహీతలను కోరడమైనది.

**స్థిరాస్తుల వివరణ:**
హయత్‌నగర్ సర్కిల్, జిహెచ్ఎంసిలోని బ్లాక్ నెం. 7, వార్డు నెం. 4 క్రింద రంగారెడ్డి జిల్లా, హయత్‌నగర్ రెవెన్యూ మం॥, హయత్‌నగర్ గ్రా॥, అన్మగల్ వద్ద పద్మావతి కాలనీ లోని సర్వే నెంలు. 329,330,331, 332 & 338లలో 133 చ॥గ॥లు లేదా 111.20 చ॥మీ॥ల విస్తీర్ణము కలిగిన ప్లాట్ నెం. 48లో ప్లింత్ ఏరియా 1732 చ॥అ॥లు (గ్రౌండ్ ఫ్లోర్: 866 చ॥అ॥ & మొదటి అంతస్తు 866 చ॥అ॥లు) (ఆర్‌సిసి) రూఫింగ్‌తో నిర్మించబడిన జి+1 అంతస్తు గల మున్సిపల్ ఇంటి డోర్ నెం. 4-7-203/పి48 యావదాస్తి. సరిహద్దులు: ప్లాట్ సరిహద్దులు: ఉత్తరం: 30' వెడల్పు రోడ్డు, దక్షిణం: ప్లాట్ నెం. 63, తూర్పు: ప్లాట్ నెం. 47, పడమర: ప్లాట్ నెం. 49. ప్లాట్ సరిహద్దులు: ఉత్తరం: 30' వెడల్పు రోడ్డు, దక్షిణం: ప్లాట్ నెం. 63, తూర్పు: ప్లాట్ నెం. 47, పడమర: ప్లాట్ నెం. 49.

తేది: 21 ఫిబ్రవరి, 2025
ప్రదేశం: హైదరాబాద్
సం/- అధీకృత అధికారి
బ్యాంక్ ఆఫ్ ఇండియా

కెనరా బ్యాంక్
భారత ప్రభుత్వ రంగ సంస్థ
सिंडिकेट Syndicate

ఖైరతాబాద్ (13015), బ్రాంచ్
రీజనల్ ఆఫీస్ నార్త్,
రికవరీ సెక్షన్, హైదరాబాద్
Phone : 94404 92936, E-mail : recrohyd@canarabank.com

**SARFAESI యాక్ట్, 2002 లోని సెక్షన్ 13(8) క్రింద విడిపించుకొను హక్కు**

దిగువ వారికి: రుణగ్రహీత/హామీదారులు/ తనఖాదారు: శ్రీమతి తిరుమల్లి లావణ్య భర్త మాకం పాండు ఇం. నం:-8-7-94/డి/64 ప్లాట్ నెం.64, రోడ్ నెం-2 ద్వారకా నగర్, హస్తినాపురం హైదరాబాద్-500070. శ్రీమతి తిరుమల్లి లావణ్య భర్త- మాకం పాండు శ్రీ రామ ఎన్‌క్లేవ్-9, ప్లాట్ నెం.39 నాదర్‌గుల్ గ్రామం, బాలాపూర్ హైదరాబాద్-500058. శ్రీమతి తిరుమల్లి లావణ్య భర్త-మకం పాండు ఇం.నం:-8-3-228/678/1009/102 బ్రహ్మ శంకర్ నగర్ ఎస్‌పిఆర్ హిల్స్, ఖైరతాబాద్-500045.

డియర్ సర్/మేడమ్

విషయం: సెక్యూరిటైజేషన్ అండ్ రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ అస్సెట్స్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటరెస్ట్ యాక్ట్, 2002 (ఇకమీదట సదరు చట్టముగా రెఫర్ చేయబడును)లోని సెక్షన్ 13(8) క్రింద విడిపించుకొను హక్కు వినియోగించుకొనుట కొరకు ప్రకటన- శ్రీమతి తిరుమల్లి లావణ్య.

కెనరా బ్యాంక్, ఖైరతాబాద్ బ్రాంచ్ (13015), హైదరాబాద్ యొక్క అధీకృత అధికారి (ఇకమీదట సెక్యూర్డ్ క్రెడిటార్‌గా రెఫర్ చేయబడును) SARFAESI రూల్స్‌లోని రూల్ 8(6)తో చదువబడు చట్టములోని సెక్షన్ 13(8) క్రింద మీ అందరికీ ఈ నోటీస్ జారీ చేయుటకు చట్టము క్రింద నియమించబడినారు.

సదరు నోటీసుల స్వీకరణ తేది నుండి 60 రోజులలోగా మొత్తం రూ.36,57,785.04 (రూపాయలు ముప్పై ఆరు లక్షల యాభై ఏడు వేల ఏడు వందల ఎనభై ఐదు మరియు పైసలు నాలుగు మాత్రమే) మరియు దానిపై వడ్డీతో తిరిగి చెల్లించమని రుణగ్రహీత/సంస్థ అయిన శ్రీమతి తిరుమల్లి లావణ్య భర్త మాకం పాండు వారికి చట్టములోని సెక్షన్ 13(2) క్రింద సెక్యూర్డ్ క్రెడిటార్ 17.10.2024న డిమాండ్ నోటీస్ జారీచేయడమైనదని మీ అందరికి విదితమే. కానీ సదరు డిమాండ్ నోటీసులో పైన తెలిపిన బకాయి మొత్తము చెల్లించుటలో రుణగ్రహీతలు/సంస్థ, తనఖాదారులు మరియు హామీదారులు (పైన తెలిపిన పేర్లు) విఫలమైనందున, అధీకృత అధికారి సెక్షన్ 13(4) క్రింద తేది: 29.01.2025 నాటి స్వాధీనతా ప్రకటనలో తెలిపిన సెక్యూర్డ్ ఆస్తులను లాంఛనముగా/భౌతికముగా స్వాధీనము చేసుకొని మరియు మన తెలంగాణ (తెలుగు) మరియు ఫైనాన్షియల్ ఎక్స్‌ప్రెస్ (ఇంగ్లీష్) దిన పత్రికలలో యాక్ట్ లోని నిబంధనల క్రింద తేది: 31.01.2023న ప్రచురించినారు.

SARFAESI రూల్స్‌లోని రూల్ 8(6) తో చదవుబడు SARFAESI చట్టములోని నిబంధనలను అనుసరించి ఈ నోటీసు స్వీకరణ తేది నుండి 30 రోజులలోగా బకాయి మొత్తం 31.01.2025 నాటికి రూ.36,92,035.04/- (రూపాయలు ముప్పై ఆరు లక్షల తొంభై రెండు వేల ముప్పై ఐదు మరియు పైసలు నాలుగు మాత్రమే) + తదుపరి వడ్డీ, వ్యయాలు మరియు ఖర్చులు వగైరాతో పూర్తిగా చెల్లించవలసింగా కోరుతూ, ఇదియే ఆఖరి మరియు తుది అవకాశముగా భావించమని మరియు సెక్యూర్డ్ క్రెడిటార్ ద్వారా స్వాధీనము చేసుకున్న సెక్యూర్డ్ ఆస్తులను విడిపించుకోవల్సిందిగా మిమ్ములను కోరడమైనది, విఫలమైనచో సెక్యూర్డ్ ఆస్తులను విక్రయించుటకు చట్టం క్రింద తెలిపిన ఏదైన ఒక విధానములో దినపత్రికలలో అమ్మకపు నోటీసును ప్రచురించబడును ఎ) సంబంధిత సెక్యూర్డ్ ఆస్తులతో వ్యవహరించు వ్యక్తుల నుండి కొటేషన్లు కోరుట ద్వారా లేదా ఆసక్తిగల వారి నుండి ఆస్తులను కొనుగోలు చేయుట ద్వారా లేదా బి) ప్రజానీకమునుండి టెండర్లు కోరుట ద్వారా లేదా సి) ఇ-వేలము విధానము ద్వారా బహిరంగ వేలము నిర్వహించుట ద్వారా లేదా డి) ప్రైవేట్ ఒప్పందం ద్వారా.

స్థిరాస్తి వివరణ: రంగారెడ్డి జిల్లా, బడంగ్‌పేట్ మున్సిపాలిటీ క్రింద, బాలాపూర్ రెవెన్యూ మండలం, నాదర్‌గుల్ గ్రామం, శ్రీ రామ ఎన్‌క్లేవ్-9 వద్ద ఉన్న సర్వే నెం. 740/ఎఎ, ఇ, వియు లలోని ఆర్‌సిసి రూఫ్‌తో 495 చ.అ.ల ప్లింత్ ఏరియా కలిగిన 77.74 చ.మీ.లకు సమానమైన లేదా 93 చ.గ.ల విస్తీర్ణము గల ప్లాట్ నెం. 39 తూర్పు భాగము లోని నివాస గృహం యావదాస్తి. సరిహద్దులు: ఉత్తరం: ప్లాట్ నెం.39లోని భాగము, దక్షిణం: ప్లాట్ నెం.40, తూర్పు: 30' వెడల్పు రోడ్డు, పడమర: ప్లాట్ నెం. 39 పడమర భాగము.

యాక్ట్‌లోని సెక్షన్ 13(8) ప్రకారం దినపత్రికలలో అమ్మకపు నోటీసు ప్రచురణకు పూర్వమే ఏ సమయములోనైనా మీ సెక్యూర్డ్ ఆస్తులను విడిపించుకొనగలరు. విఫలమైనచో సెక్షన్ 13(8) ప్రకారం మీ ఆస్తిని విడిపించుకొను హక్కులను నిలిపివేయబడును. సదరు చట్టము క్రింద లేదా ఏదైనా ఇతర అమలులో గల చట్టం క్రింద బ్యాంక్‌కు లభించు ఇతర హక్కులతో జారీ చేయుటయే తప్ప మరే దురుద్దేశ్యము లేదని పరిగణించగలరు.

తేది: 01.02.2025, ప్రదేశం: హైదరాబాద్ — సం/- అధీకృత అధికారి, కెనరా బ్యాంక్

కెనరా బ్యాంక్
భారత ప్రభుత్వ రంగ సంస్థ
सिंडिकेट Syndicate

మెహిదీపట్నం (డిపి 13007), బ్రాంచ్
రీజనల్ ఆఫీస్ నార్త్
రికవరీ సెక్షన్, హైదరాబాద్
ఫోన్: 94404 92936, ఇ-మెయిల్: recrohyd@canarabank.com

**SARFAESI యాక్ట్, 2002లోని సెక్షన్ 13(8) క్రింద విమోచన ప్రకటన**

దిగువ రుణగ్రహీత/హామీదారులు/తనఖాదారు: లేట్ శ్రీమతి ఉషా రాణి భర్త శ్రీ ఎం. శివ ప్రసాద్ (రుణగ్రహీత) యొక్క చట్టబద్ధవారసులు: 1. శ్రీ ఎం. శివ ప్రసాద్ తండ్రి ఎం. సాంబ శివ రావు, ఫ్లాట్ నం. 801, శ్రీ సాగర్ హైట్స్, పాటిగడ్డ, ప్రకాష్ నగర్, ఓల్డ్ రంగారెడ్డి జిల్లా కోర్ట్ దగ్గర, సికింద్రాబాద్-500082. శ్రీ ఎం. శివ ప్రసాద్ తండ్రి ఎం. సాంబ శివ రావు, ఫ్లాట్ నం. 801, శ్రీ సాగర్ హైట్స్, పాటిగడ్డ, ప్రకాష్ నగర్, ఓల్డ్ రంగారెడ్డి జిల్లా కోర్ట్ దగ్గర, సికింద్రాబాద్-500082 (హామీదారు). 2. రుద్ర తపస్వి, తండ్రి ఎం. శివ ప్రసాద్, ఫ్లాట్ నం. 801, శ్రీ సాగర్ హైట్స్, పాటిగడ్డ, ప్రకాష్ నగర్, ఓల్డ్ రంగారెడ్డి జిల్లా కోర్ట్ దగ్గర, సికింద్రాబాద్-500082. శ్రీ జి. సీతారామ చంద్ర గుప్తా, తండ్రి జి. మోహన్ రావు, 3-2-114/బి, 1వ అంతస్తు, గణేష్ నగర్, రామంతపూర్, హైదరాబాద్-500013 (హామీదారు). 3. సాత్విక మానస, తండ్రి ఎం. శివ ప్రసాద్, ఫ్లాట్ నం. 801, శ్రీ సాగర్ హైట్స్, పాటిగడ్డ, ప్రకాష్ నగర్, ఓల్డ్ రంగారెడ్డి జిల్లా కోర్ట్ దగ్గర, సికింద్రాబాద్-500082.

విషయం: సెక్యూరిటైజేషన్ అండ్ రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ అస్సెట్స్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటరెస్ట్ యాక్ట్ 2002 (ఇక ముందు "చట్టము"గా వ్యవహరించబడును) లోని సెక్షన్ 13(8) క్రింద విడిపించుకొను హక్కులను వినియోగించుకొనుటకు నోటీసు-లేట్ శ్రీమతి ఉషా రాణి భర్త శ్రీ ఎం. శివ ప్రసాద్.

SARFAESI రూల్స్‌లోని రూల్ 8(6)తో చదవబడే చట్టంలోని సెక్షన్ 13(8) క్రింద ఈ నోటీసు జారీచేసి చట్టము క్రింద కెనరా బ్యాంక్, మెహిదీపట్నం బ్రాంచ్, హైదరాబాద్, తెలంగాణ (ఇకమీదట సెక్యూర్డ్ క్రెడిటార్‌గా రెఫర్ చేయబడును) యొక్క అధీకృత అధికారి అయిన ఈ క్రింది సంతకందారును నియమించినారు.

సదరు చట్టంలోని సెక్షన్ 13(2) క్రింద రుణగ్రహీత/సంస్థ అయిన లేట్ శ్రీమతి ఉషా రాణి భర్త శ్రీ ఎం. శివ ప్రసాద్ లను డిమాండ్ చేస్తూ రూ. 28,10,277.16 (రూపాయలు ఇరవై ఎనిమిది లక్షల పది వేల రెండు వందల డెబ్బై ఏడు మరియు పైసలు పదహారు మాత్రమే) మరియు వడ్డీతో నోటీసు స్వీకరణ తేది నుండి 60 రోజులలోగా చెల్లించమని డిమాండ్ చేస్తూ తేది: 30.07.2024తో డిమాండ్ నోటీసును జారీచేసిన విషయము మీకు విదితమే. కానీ డిమాండ్ నోటీసులలో తెలిపిన పైన తెలిపిన మొత్తము తిరిగి చెల్లించుటలో రుణగ్రహీతలు/సంస్థ, తనఖాదారులు మరియు హామీదారు (పైన తెలిపిన పేర్లు) విఫలమైనందున అధీకృత అధికారి స్వాధీనతా నోటీసు తేది: 28.11.2024 నాటి స్వాధీనతా నోటీసులో తెలిపిన ఆస్తులను సదరు చట్టంలోని సెక్షన్ 13(4) క్రింద లాంఛనముగా/ భౌతికముగా స్వాధీనము చేసుకుని మరియు అట్టి లాంఛనముగా/ భౌతికముగా స్వాధీనతా నోటీసును మన తెలంగాణ (తెలుగు) & బిజినెస్ లైన్ (ఇంగ్లీష్) దిన పత్రికలలో యాక్ట్ లోని నిబంధనల క్రింద తేది: 30.11.2024న ప్రచురించినారు.

SARFAESI రూల్స్‌లోని రూల్ 8(6)తో చదువబడుతూ SARFAESI యాక్టు, 2002లోని నిబంధనలు అనుసరించి రూ. 26,75,165.68/- (రూపాయలు ఇరవై ఆరు లక్షల డెబ్బై ఐదు వేల నూట అరవై ఐదు మరియు పైసలు అరవై ఎనిమిది మాత్రమే) + తదుపరి వడ్డీ, ధరలు మరియు వ్యయములతో పూర్తిగా ఈ నోటీసు స్వీకరణ తేది 30 రోజులలోగా చెల్లించి, సెక్యూర్డ్ క్రెడిటార్ స్వాధీనం చేసుకున్న సెక్యూర్డ్ ఆస్తులను విడిపించుకొనుటకు మరియు రీ క్లయిమ్ చేసుకొనుటకు ఆఖరి మరియు తుది అవకాశముగా మీ అందరికి తెలియజేయడమైనది, విఫలమైనచో సదరు చట్టం క్రింద సెక్యూర్డ్ ఆస్తులను అమ్ముటకు దిగువ తెలిపిన విధానములలో ఒకదానిని ఎంచుకొనెదరని ఈ దిన పత్రికలో ప్రచురించబడును.

i. సెక్యూర్డు ఆస్తులతో వ్యవహరించు వ్యక్తుల నుండి కొటేషన్లను పొందుట ద్వారా లేదా ఆస్తుల కొనుగోలులో ఇతర విధములైన ఆసక్తులతో లేదా ii. ప్రజానీకము నుండి టెండర్లు కోరుట ద్వారా లేదా iii. ఇ-వేలం విధానము ద్వారా కలుపుకొని బహిరంగ వేలం నిర్వహించుట ద్వారా iv. ప్రైవేట్ ఒప్పందం ద్వారా.

స్థిరాస్తి వివరములు: ఓల్డ్ ఆర్ఆర్ జిల్లా కోర్ట్, బ్లాక్ నెం. 1-8-506/ఎ/బి/4 (రజాక్‌ఘర్ వెనుకవైపు) మరియు సికింద్రాబాద్, ప్రకాష్ నగర్, పాటిగడ్డ వద్ద గల టి.ఎస్. నెం. 1/1&2, 6/2 & 3, 4/2 & 5/1&2, బ్లాక్ ఎ&ఇ, వార్డు నెం. 79 మరియు 99, టిఎస్ రికార్డ్స్ సర్వే నెం. 55/2, సాయి సాగర్ హైట్స్‌లో 76.18 చ.గ.ల యుడిఎస్‌తో పాటు 3100 చ.అ.ల విస్తీర్ణము, 8వ అంతస్తు, నివాస ఫ్లాట్ నెం. 801 తూర్పు భాగము. సరిహద్దులు: ఉత్తరం: కారిడార్, దక్షిణం: ఖాళీ ప్రదేశము, తూర్పు: ఖాళీ ప్రదేశము, పడమర: ఫ్లాట్ నెం. 801 పోర్షన్.

సదరు చట్టంలోని సెక్షన్ 13(8) ప్రకారం దినపత్రికలలో అమ్మకపు నోటీసు ప్రచురణకు పూర్వమే ఏ సమయములోనైనా మీ సెక్యూర్డ్ ఆస్తులను విడిపించుకొనవచ్చును. విఫలమైనచో సెక్షన్ 13(8) ప్రకారం మీ తనఖాపెట్టి ఆస్తిని విడిపించుకొను హక్కులను నిలిపివేయబడును. సదరు చట్టము క్రింద/ లేదా ఏదైనా ఇతర అమలులో గల చట్టం క్రింద సెక్యూర్డ్ క్రెడిటార్‌కు లభించు ఇతర హక్కులతో జారీ చేయుటయే తప్ప మరే దురుద్దేశ్యము లేదని పరిగణించగలరు.

తేది: 12.02.2025, ప్రదేశం: హైదరాబాద్ — సం/- అధీకృత అధికారి, కెనరా బ్యాంక్

కెనరా బ్యాంక్
(భారత ప్రభుత్వ రంగ సంస్థ)
सिंडिकेट Syndicate

ఎఆర్ఎం బ్రాంచ్, గ్రౌండ్ ఫ్లోర్, సర్కిల్ ఆఫీస్ బిల్డింగ్, రైల్ నిలయం ప్రక్కన, సికింద్రాబాద్-500026.
ఫోన్: 040-27725259, 27725260
ఇ-మెయిల్: cb2752@canarabank.com

**అమ్మకపు ప్రకటన**

సెక్యూరిటైజేషన్ & రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ అస్సెట్స్ & ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటరెస్ట్ యాక్ట్, 2002 మరియు సెక్యూరిటీ ఇంటరెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) రూల్స్, 2002 నందలి రూల్ 8(6) 9(1)లోని నిబంధనలను చదవబడుతూ స్థిరాస్తుల అమ్మకము కొరకు ఇ-వేలము అమ్మకపు ప్రకటన.

ఈ నోటీసు ద్వారా ప్రత్యేకించి రుణగ్రహీత(లు) మరియు హామీదారు(లు) మరియు సాధారణ ప్రజానీకమునకు తెలియజేయడమేమనగా క్రింద తెలిపిన స్థిరాస్తిని సెక్యూర్డ్ క్రెడిటార్‌కు తనఖా/కుదువ పెట్టగా ఎఆర్ఎం బ్రాంచ్, హైదరాబాద్, యొక్క అధీకృత అధికారి ద్వారా భౌతికముగా స్వాధీనము చేసుకొని అనంతరం బకాయిల వసూల కొరకు కెనరా బ్యాంక్ యొక్క జెఎస్ఎన్ కాలనీ బ్రాంచ్‌కు బదిలీ చేయబడినది, కెనరా బ్యాంక్ కు చెందిన బకాయిలు డిక్రీ ఆర్డర్ ఒఎ 121/2023 తేది 03.12.2024 నాటి ఉత్తర్వు ప్రకారం రూ.13,68,81,282.19, (రూపాయలు పదమూడు కోట్ల అరవై ఎనిమిది లక్షల ఎనభై ఒక్క వేల రెండు వందల ఎనభై రెండు మరియు పైసలు పందోమ్మిది మాత్రమే) + చెల్లించే తేది వరకు దరఖాస్తు తేది నుండి 11.55% చొప్పున తదుపరి వడ్డీతో రుణగ్రహీత : మెస్సర్స్ శ్రీవే ఇన్‌ఫ్రా ప్రాజెక్ట్స్ ప్రైవేట్ లిమిటెడ్, 101/ఎ, అక్షర బుక్స్ ఎదురుగా, జర్నలిస్ట్ కాలనీ, జుబ్లీహిల్స్, హైదరాబాద్, తెలంగాణ-500033. ల నుండి వసూలుచేసుకొనుటకు సదరు ఆస్తులను "ఎక్కడ ఎలా ఉందో ఏది ఎలా ఉందో మరియు ఏదైతే ఎలా ఉందో అది అలానే" ప్రాతిపదికన 27.02.2024న అమ్మబడును.

ధరావత్తు సొమ్ము డిపాజిట్ చేయుటకు ఆఖరి తేది: 25.02.2025 సా॥ 5.00 గం.ల లోగా.

రుణగ్రహీత(లు)/హామీదారు(లు) పేరు మరియు చిరునామా: శ్రీ మండవ వెంకట రఘునాథ్ తండ్రి ఎం రమేష్ బాబు, ఇం.నెం. 8-3-231/డబ్ల్యు/42, లక్ష్మి హోమ్స్, రోడ్ నెం.2, జూబ్లీహిల్స్, హైదరాబాద్. శ్రీమతి వేంపర్ల లోహిత భర్త శ్రీ నారాయం రావు, గ్రౌండ్ ఫ్లోర్, 5వ క్రాస్, బాలాజి లేఅవుట్, బెంగళూరు. మరియు ఇం.నెం. 8-3-231/డబ్ల్యు/42, లక్ష్మి హోమ్స్, రోడ్ నెం.2, జూబ్లీహిల్స్, హైదరాబాద్. శ్రీమతి మండవ లక్ష్మి నాయకమ్మ భర్త శ్రీ రమేష్ బాబు, 8-294, వికెయు బజార్, హర్షిణి డిగ్రీ కాలేజ్ దగ్గర, ఒంగోల్, ప్రకాశం, ఆంధ్రప్రదేశ్ -523001. శ్రీ ఆర్. శ్రీకాంత్ రెడ్డి తండ్రి శ్రీ ఆర్.పి. రెడ్డి, ఫ్లాట్ నం.301, బ్లాక్-1, సాయి డ్రీమ్ క్యాజిల్, నిజాంపేట్ రోడ్, శ్రీహోలిస్టిక్ హాస్పిటల్, కెపిహెచ్‌బి, కూకట్‌పల్లి, హైదరాబాద్ -500085.

మొత్తం బకాయిలు: డిక్రీ ఆర్డర్ ఒఎ 121/2023 తేది 03.12.2024 నాటి ఉత్తర్వు ప్రకారం రూ.13,68,81,282.19, (రూపాయలు పదమూడు కోట్ల అరవై ఎనిమిది లక్షల ఎనభై ఒక్క వేల రెండు వందల ఎనభై రెండు మరియు పైసలు పందోమ్మిది మాత్రమే) మరియు చెల్లించే తేది వరకు దరఖాస్తు తేది నుండి 11.55% చొప్పున తదుపరి వడ్డీతో

స్థిరాస్తి యొక్క వివరాలు మరియు పూర్తి వివరణ:

లాట్ -1: తెలంగాణ రాష్ట్రం, హైదరాబాద్, జిహెచ్ఎంసి క్రింద జూబ్లీహిల్స్, రోడ్ నం. 5 కు ప్రక్కన్న, బంజారాహిల్స్, ఉమేన్స్ హౌసింగ్ సొసైటీ వద్ద సర్వే నం. 403/72లో 666.66 చ॥గ॥లు లేదా 557.2 చ॥మీ॥ల విస్తీర్ణముతో గల ప్లాట్. హైదరాబాద్, జిహెచ్ఎంసి క్రింద జూబ్లీహిల్స్, రోడ్ నం. 5 కు ప్రక్కన్న, బంజారాహిల్స్, ఉమేన్స్ హౌసింగ్ సొసైటీ వద్ద సర్వే నం. 403/72లో 666.66 చ॥గ॥లు గల ప్లాట్.

ధరావత్తు (ఇ.ఎండి): రూ. 10,20,00,000/- — బిడ్డు గుణింపు: రూ. 1,02,00,000/-

లాట్ -2: ఒంగోలు, సాంబశివ నగర్ దగ్గర, చేన్నకేశవ నగర్ వద్ద సర్వే నం. 233/1 & 4 లలో ఆర్ఎస్ ఎన్‌క్లేవ్ లోని ప్లాట్ నం. 73 & 76లో ఇం.నం. 7-738 దగ్గర గ్రౌండ్ ఫ్లోర్ లో ఫ్లాట్ నం. జి-2, యావదాస్తి.

ధరావత్తు (ఇ.ఎండి): రూ. 63,00,000/- — బిడ్డు గుణింపు: రూ. 6,30,000/-

బ్యాంక్‌కు తెలిసినంత వరకు తాకట్టు రుణభారములు ఏమీ లేవు. అయినప్పటికీ ఆస్తి యొక్క టైటిల్ మరియు రుణములకు సబంధించి వారంతటవారే క్షుణ్ణముగా విచారించుకోవలసిందిగా కాగోరు బిడ్డర్లను కోరడమైనది.

అమ్మకం యొక్క వివరణాత్మక నియమ నిబంధనల కొరకు **కెనరా బ్యాంక్** వారి వెబ్‌సైట్ (**www.canarabank.com**) లో ఏర్పాటు చేసిన **"ఇ-వేలం"** లింక్‌ను రెఫర్ చేయగలరు లేదా **అధీకృత అధికారి, ఎఆర్ఎం బ్రాంచ్, కెనరా బ్యాంక్, ఫోన్ నెం. 040-27725283/ 27725285** కు ఏదైనా పని దినమున కార్యాలయ పనివేళలలో సంప్రదించవచ్చును.

తేది: 24.01.2025, ప్రదేశము: హైదరాబాద్ — సం/- అధీకృత అధికారి, కెనరా బ్యాంక్

## వైరాలో పొంగులేటి సుధాకర్ రెడ్డికి ఘన స్వాగతం



**వైరా, ఫిబ్రవరి21 (నినాదం న్యూస్) :** ఈనెల 27న జరగబోయే ఉపాధ్యాయ ఎమ్మెల్సీ ఎన్నికల సందర్భంగా భారతీయ జనతా పార్టీ అభ్యర్థి నల్గొండ ఖమ్మం వరంగల్ ఉమ్మడి జిల్లాల అభ్యర్థి పులి సరోత్తమ్ రెడ్డి విజయాన్ని కాంక్షిస్తూ తమిళనాడు కర్ణాటక రాష్ట్రాల ఇన్చార్జి జాతీయ నాయకులు పొంగులేటి సుధాకర్ రెడ్డి శుక్రవారం వైరాలో పత్రికా సమావేశం నిర్వహించి నారు. ఈ సందర్భంగా సుధాకర్ రెడ్డి మాట్లాడుతూ మాట్లాడుతూ రానున్న కాలంలో దేశం మొత్తం బిజెపి ఏ అని ఈ రాష్ట్ర ప్రభుత్వం ఇచ్చిన హామీలు నెరవేర్చకుండా ఏ మొహం పెట్టుకొని ప్రజల వద్దకు వెళ్తారని గత ప్రభుత్వం బాటలోనే ఈ ప్రభుత్వం కూడా నడుస్తుందని పేర్కొన్నారు కావున విజ్ఞులు అయినటువంటి ఉపాధ్యాయ గురువులందరికి పులి పురుషోత్తమ రెడ్డి ఒకటవ నెంబరు పై మొదటి ప్రాధాన్యత ఓటుగా ఒకటవ నెంబర్ని ఏసి అత్యధిక మెజార్టీతో గెలిపిస్తారని దైవసమానులైనటువంటి పూర్ఖ్య గురువులు అందరిని కోరనైనది. ఈ కార్యక్రమం వైరా అసెంబ్లీ కన్వీనర్ నెల్లూరి కోటేశ్వరరావు ఆధ్వర్యంలో వైరా పట్టణ అధ్యక్షులు మను బోలు వెంకటకృష్ణ అధ్యక్షతన నిర్వహించడం జరిగినది. రాష్ట్ర కార్యవర్గ సభ్యులు ఇవివి రమేష్ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు వాకధాని పుల్లారావు యాదవ్ వైరా అసెంబ్లీ ఎమ్మెల్సీ ఇన్చార్జి రాష్ట్ర నాయకులు సన్నె ఉదయ్ ప్రతాప్ రాష్ట్ర కౌన్సిల్ మెంబర్ కొవ్వూరి నాగేశ్వరావు జిల్లా ప్రధాన కార్యదర్శి నున్న రవికుమార్ జిల్లా నాయకులు నంబూరి రామలింగేశ్వరావు గుత్తా వెంకటేశ్వరరావు వేల్పుల సుధాకర్ నరుకుల్లా వెంకటేశ్వర రావు జిల్లా బీజేవైఎం ఉపాధ్యక్షులు దుద్దుకూరి కార్తీక్ మిశ్రా జి శ్రీ వీరుగౌడ్ మండల అధ్యక్షులు శ్రీ మనుబోలు వెంకటకృష్ణ కోసూరు గోపాలకృష్ణ నల్లమోతు రమేష్ మేకల మల్లేష్ కవిడ మురళి మండల నాయకులు ఓర్సు శ్రీనివాస్ పల్లె పోగు వెంకటేష్ యాదవ్ చింతనిప్పు రామారావు చెరుకూరి కృష్ణారావు ఏపూరి శ్రీనివాస్ దోస్పాటి కళ్యాణ్ గుప్తా నాగేంద్రబాబు కూరగాయల దిలీప్ కె కృష్ణ కాంత్ పాల్గొన్నారు.

## పరమశివుడి విగ్రహ ప్రతిష్ట

- దద్దరిల్లిన శివశక్తి మహాపీఠం
- కాశీ విశ్వనాథ్ గురూజీ చేతుల మీదుగా ప్రతిష్ట





**మణుగూరు, ఫిబ్రవరి21 (నినాదం న్యూస్) :** శివశక్తి మహాపీఠం చారిటబుల్ ట్రస్ట్ వారి ఆధ్వర్యంలో శ్రీ శ్రీ కాశీ విశ్వనాథ్ గురూజీ చేతుల మీదుగా పరమశివుడి విగ్రహ ప్రతిష్ట కార్యక్రమం శుక్రవారం అంగరంగ వైభవంగా మణుగూరు మండలం కట్టు మల్లారం గ్రామంలో జరిగింది. గత మూడు రోజులుగా శివశక్తి మహాపీఠం వారి ఆధ్వర్యంలో సాంప్రదాయ బద్ధంగా శివలింగాల ప్రతిష్ట కార్యక్రమము వైభోపేతంగా కార్యక్రమము జరిగింది. పరమశివుడి ప్రతిష్టను ఇనుమడింపజేసేందుకు కట్టు మల్లారం గ్రామంలో శివాలయాన్ని నిర్మించారు. శివాలయంలో అతి పవిత్రమైన మహిమ కలిగిన శివలింగాల ప్రతిష్ట కార్యక్రమము భక్తులను ఆకట్టుకుంది. ఈ కార్యక్రమాన్ని పురస్కరించుకొని మణుగూరు చుట్టుపక్కల ప్రాంతాలకు చెందినవారు వందలాది మంది భక్తులు పాల్గొని శివుడు సేవలో పరవశించిపోయారు. శ్రీ శ్రీ కాశీ విశ్వనాథ్ గురూజీ చేతుల మీదుగా ప్రతిష్ట మహిమ కలిగిన శివలింగ ప్రతిష్టను సాంప్రదాయపద్ధంగా నిర్వహించి శివుడు మహిమను గణపరిచారు. ప్రతిష్ట కార్యక్రమానికి మండలంలో ప్రభుత్వ అధికారులు ప్రజాప్రతినిధులు పాల్గొని శివుడు సేవలో పరవశించిపోయారు. శివశక్తి మహాపీఠం చారిటబుల్ ట్రస్ట్ వారు ఈనెల 26న మహాశివరాత్రి సందర్భంగా శివాలయంలో మహిమతో కూడిన పూజలు నిర్వహించేందుకు ఏర్పాటు చేశారు. విగ్రహ ప్రతిష్ట కార్యక్రమమునకు ధ్వజస్తంభం ప్రతిష్టించేందుకు వందలాది మంది భక్తులు సమక్షంలో శ్రీ శ్రీ కాశీ విశ్వనాథ్ గురూజీ ధ్వజస్తంభాన్ని ప్రతిస్తింపజేశారు. ఆలయ నిర్వహణ బాధ్యతలను చారిటబుల్ ట్రస్ట్ వారు స్వీకరించి అన్ని ఏర్పాట్లను భక్తులు కనుగుణంగా చేశారు. ఈనెల 26 మహాశివరాత్రి వరకు ప్రతి రాత్రి ఆలయంలో శివోహం శివనామం స్మరణ కార్యక్రమము కొనసాగుతుందని ఆలయ కమిటీ తెలియజేసింది. పరమశివుడికి ఇష్టమైన రోజు ఆయన కళ్యాణం జరిపించే శుభదిన గడియల వరకు ఆలయంలో భక్తులు పరవశించనున్నట్లు ఆలయ కమిటీ పేర్కొంది.

## తిరుమల వెంకన్న స్వామికి ఖమ్మం మహిళలు సేవలు

- లడ్డు ప్రసాదుల అమ్మకాల సేవలో మహిళా భక్తజనం





**ఖమ్మం, ఫిబ్రవరి20 (నినాదం న్యూస్) :** తిరుమల తిరుపతి వెంకటేశ్వర స్వామి ఆవరణంలో ఖమ్మం నగరం చెందిన మహిళా భక్తులు సేవా కార్యక్రమంలో పాల్గొన్నారు. గత15 రోజులుగా ఖమ్మం మహిళలు స్వామివారికి జరిగిన పలు సేవల్లో పాల్గొన్నారు. తిరుమల మూల విధుల్లో భక్తులకు అన్నప్రసాదాలు అందిస్తూ, క్యూ లైన్ లో భక్తులు వెల్దుకు పలు సూచనలు ఇస్తూ తమ సేవలు అందించారు. ఖమ్మం నగర పరిధిలోని ప్రశాంత్ నగర్ చెందిన రజిని మహిళా భక్త బృందం ఆధ్వర్యంలో20 మంది మహిళల భక్తులు స్వామివారికి పలు సేవల్లో నిమగ్నం అయ్యారు. దైవదర్శనంలో పాల్గొన్న భక్తులకు అల్పాహారం, పాలు, మంచినీళ్లు ఇచ్చి సేవలు అందించారు. ప్రతి సంవత్సరం లాగానే ఈసారి కూడా ఈ మహిళా బృందం15 రోజులుగా తిరుమల వెంకన్న స్వామి సన్నిధిలో సేవా కార్యక్రమం నిర్వహించారు.

**- ఆధ్యాత్మిక చింతన పెరిగింది..**
**బృందం భక్తురాలు రజిని**

వెంకన్న స్వామికి సేవా కార్యక్రమాల్లో పాల్గొనడం ఆధ్యాత్మిక చింతల పెరిగింది. వెంకన్న స్వామి సన్నిధిలో సేవలు చేయడం అదృష్టంగా భావిస్తున్నాం. భక్తులు అందర్నీ క్యూలైన్లో పంపించడం గోవింద నామ సర్వంతో సేవలు చేయడం మాలో ఉత్సవాన్ని పెంచింది.

**- తిరుపతి లడ్డు విక్రియాలు పాల్గొనడం అదృష్టం.**
**- అజ్మీర కుమారి వీరు నాయక్.**

తిరుపతి లడ్డు అంటేనే భక్తులు అందరూ మహాప్రసాదంగా భావిస్తారు. అటువంటి తిరుపతి లడ్డు విక్రయశాలలో వెంకన్న స్వామి లడ్డు ప్రసాద్ ని భక్తులకు అందించే మహాభాగ్యం మాకు దక్కింది. తిరుమల దర్శనం తర్వాత, దర్శనం టికెట్లు ఉన్న భక్తులకు పాము లడ్డులు విక్రయించడం ఆనందంగా ఉంది .


# బరితెగింపు


**- తగ్గేదే లేదంటున్న గ్రావెల్ మాఫియా కాంట్రాక్టర్**

- అధికారుల ఉదాసీనతను క్యాష్ చేసుకుంటున్నా అక్రమార్కులు
- ఎటువంటి అనుమతులు ఇవ్వలేదంటున్న రెవెన్యూ మైనింగ్ శాఖ వెల్లడి



**మణుగూరు, ఫిబ్రవరి21 (నినాదం న్యూస్) :** భద్రాద్రి కొత్తగూడెం జిల్లా మణుగూరు మండలం సాంబయ్య గూడెం ప్రాంతంలో గ్రావెల్ మట్టి తోలకాల అక్రమార్కుల రాజ్యమేలుతుంది. గతవారం నినాదం పత్రికలో ప్రచురితమైన వేలెడంత అనుమతులు కొండంత తవ్వకాలు కథనంతో, అధికారులు నామమాత్రంగా చర్యలు చేపట్టడంతో అక్రమార్కులు మరింత రెచ్చిపోయి ఇష్టం రాజ్యాంగ వ్యవహరిస్తున్నారు. మట్టి తోలకాల్లో బరితెగింపుకు పాల్పడుతూ తగ్గేది లేదంటూ, రేయం పగుళ్లు అక్రమ గ్రావెల్ మట్టి తోలకాల్లో లక్షల రూపాయల ఆర్జిస్తున్నారు. ఈ అక్రమ తోలకాల్లో కాంట్రాక్టర్లు అడ్డు అదుపు లేకుండా ఆకాశం ఎత్తులో ఉన్న కొండని పెద్ద పెద్ద జెసిబి మిషన్ సాయంతో తొలిచేస్తున్నారు. ఈ అక్రమార్కుడికి సంబంధిత అధికారులు కొమ్ము కాయడంతో తగ్గేది లేదంటూ రేయం పగుళ్లు మట్టి తోలకాల్లో మరింత రెచ్చిపోతున్నారు. అయినా సంబంధిత అధికారులు ఎవరూ తమకేమీ తెలియనట్టు పట్టి పట్టినట్లు వ్యవహరిస్తున్నట్లు ప్రజలు ఆరోపిస్తున్నారు. వేలడంత అనుమతులు తీసుకుని ఆకాశమంత ఎత్తు కొండల్ని తొలిచేస్తున్నాడు. ఇదేమని ప్రశ్నించిన రాజకీయ పార్టీలను ప్రజా ప్రతినిధులను సైతం పై ఎదురుదాడికి దిగుతూ బెదిరింపులకు పాల్పడుతున్నాడు. మట్టి మాఫియా కాంట్రాక్టర్లకు రాజకీయ అండదండలు ఉండటంతో అధికారులు సైతం వెనుకంజు వేస్తున్నట్టు ఆరోపణలు వినపడుతున్నాయి. ఈ గ్రావెల్ మాఫియా కు మైనింగ్ శాఖ నుంచి కానీ రెవెన్యూ అధికారుల నుంచి గాని ఎటువంటి అనుమతులు లేవని ఇరు శాఖ అధికారులు ప్రెస్ నోట్ విడుదల చేశారు. కోట్ల రూపాయల విలువైన గ్రావెల్ మట్టి మాఫియా కి బరితెగింపుకు పాల్పడటం పెద్ద చర్చి నీ అంశంగా మారింది. ఈ మట్టి మాఫియా బృందాన్ని ఈ ప్రాంతంలో అదుపు చేసే వారే లేకపోవడంతో వారు ఇష్టరాజ్యంగా వ్యవహరిస్తున్నట్లు స్థానిక ప్రజల ఆరోపిస్తున్నారు. ప్రభుత్వ నిబంధనలను చట్టాలను ధిక్కరిస్తూ మట్టి మాఫియాను తరలించడంలో తగ్గేది లేదని చాలెంజ్ విసురుతున్నాడు. ఈ మట్టి మాఫియా అక్రమార్కుడికి అధికార పార్టీ నుంచి ఎవరి అండదండలు ఉన్నాయో అర్థం కాని పరిస్థితిలో స్థానికులు కొట్టుమిట్లు ఆడుతున్నారు. దానికి రెవెన్యూ అధికారులను సంప్రదించగా మేము ఎటువంటి అనుమతి ఇవ్వలేదని మట్టి తోలకాల్లో పరిమితికి మించి తోలుతున్నట్లు మాకు సమాచారం ఉందని రెవెన్యూ సిబ్బంది పేర్కొంటున్నారు. ఎంత రాజకీయ పార్టీలు అండ ఉన్న ఏజెన్సీ గిరిజన ప్రాంతాల్లో నిబంధనలను ఉల్లంఘిస్తూ మట్టి మాఫియా చెలరేగిపోవటం స్థానిక ప్రజల్లో ఆందోళన కలిగిస్తుంది. ఇదేమని ప్రశ్నించే వారిపై ఎదురుదాడికి దిగుతూ బెదిరింపులకు పాల్పడుతున్నట్లు రామాంజరం సాంబయ్య గూడెం ప్రజలు ముక్తకంఠంతో ఆరోపిస్తున్నారు. ఇప్పటికే నెల రోజుల నుంచి కొన్ని వేల ట్రిప్పులు మట్టిని అక్రమంగా తరలిస్తూ అక్రమార్కులు కోట్ల రూపాయలు అర్జిస్తున్నట్లు ఆరోపణలు వినిపిస్తున్నాయి. ప్రభుత్వానికి వచ్చే కోట్ల రూపాయల ఆదాయానికి గండి కొడుతూ అక్రమార్కులు తగ్గేది లేదంటూ మట్టి మాఫియాను తరలింపులో వేగం పెంచారు. మట్టి మాఫియా కాంట్రాక్టర్లు అధికారుల ను సైతం బెదిరింపులకు పాల్పడడంతో ఎవరు కూడా అడ్డు చెప్పేందుకు ముందుకు రాకపోవడం బరితెగింపుకు అడ్డంగా మారిపోయింది. పట్టపగిలే అక్రమంగా కొన్ని వేల ట్రిప్పులు మట్టిని అక్రమంగా తరలిస్తున్న ఈ ప్రాంతంలో అడిగే దిక్కు లేకుండా పోయింది. ఇప్పటికైనా అధికారులు స్పందించి అక్రమ మట్టి మాఫియాను అదుపు చేయాల్సిన అవసరం ఉందని స్థానిక ప్రజలు ముక్తకంఠంతో విజ్ఞప్తి చేస్తున్నారు.





## రెక్కల రామక్కను దర్శించుకున్న జిల్లా ఎస్పీ రోహిత్ రాజ్





**ఆళ్లపల్లి, ఫిబ్రవరి 21 (నినాదం న్యూస్):** భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ఆళ్లపల్లి మండల పరిధిలోని మర్కోడు గ్రామపంచాయతీ పెద్దూరు గ్రామంలో కొమరం వంశీయుల ఆధ్వర్యంలో రెండేళ్లకు ఒకసారి అంగరంగ వైభవంగా నిర్వహించే శ్రీ రెక్కల రామక్క జాతరకు జిల్లా నలుమూలల నుండి భక్తులు తండోపతండాలుగా తరలివచ్చారు. గురువారం శ్రీ రెక్కల రామక్క అమ్మవారిని వనం నుండి ఆదివాసి గిరిజన సంప్రదాయంలో ఆలయానికి చేర్చడంతో శుక్రవారం రెక్కల రామక్క వన దేవతలను దర్శించుకోవడానికి విచ్చేసిన భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ఎస్పీ రోహిత్ రాజ్ శర్మను మహిళలు, భక్తులు, ఆలయ ద్వారం దగ్గర నుండి కోలాహలంగా భక్తజన సందోహం నడుమ తాళ్ల మేళాలతో, డప్పు వాయిద్యాలతో స్వాగతం పలికారు. తదనంతరం రెక్కల రామక్క తల్లిని దర్శించుకుని మొక్కులు చెల్లించుకున్నారు. అనంతరం రెక్కల రామక్క చరిత్ర గురించి కొమరం వంశీయులు వివరిస్తూ వారు మాట్లాడుతూ... బేరంబోయిన వంశం కొమరం వారి ఇలవేల్పు రెక్కల రామక్క చరిత్ర అతి ప్రాచీనమైనదని ఆదివాసి సమాజమూలానికి తొలి మెట్టు ఈ జాతర కోయ సమాజంలో గోదావరి పరివాహక ప్రాంతంలో అనేక వేల్పు జాతరలు కలవు అందులో ఈ వేల్పు జాతర ముఖ్యమైనది. ఎందుకంటే కోయ సమాజానికి దిశా నిర్దేశం నాగరికత రాజ్యపాలన గోట్టు గోత్రాల వ్యవస్థ ఏర్పాటు చేసింది బేరంబోయిన రాజు అందుకే దీనిని ఆదిమూలంగా కూడా చెప్పవచ్చని ఈ యొక్క జాతరలో 101 బొమ్మలతో కూడిన పడిగా చిత్ర లిపి చూడవచ్చు దీనిని ఆర్తిబిడ్డ డోలి వారు పూర్వం నుండి మౌఖిక సాహిత్య జానపద సాహిత్యంలో చరిత్రను బ్రతికించుకుంటూ వస్తున్నారని కొమరం వంశీయులు ఎస్పీకి తెలిపారు. జాతరకు ఆహ్వానించిన కొమరం వంశీయుల నిర్వహణ కమిటీ సభ్యులు జిల్లా ఎస్పీని చిరు సత్కారం శాలువాతో సత్కరించారు. రెక్కల రామక్క పై అధ్యయనం చేసిన పుస్తకాన్ని వారు ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో ఇల్లందు డిఎస్పి చంద్రబాను, టేకులపల్లి సిఐ సురేష్, స్థానిక ఎస్సై రతీస్, కొమరం వంశీయులు మాజీ జడ్పిటిసి కొమరం హనుమంతరావు, మంగపేట మాజీ ఎంపీపీ కొమరం రామ్మూర్తి, కొమరం సత్యనారాయణ, మాజీ ఎంపిటిసి కొమరం హనుమంత్, ప్రభుత్వ టీచర్ కొమరం రాంబాబు, కొమరం వెంకటకృష్ణ, బిఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షులు పాయం నరసింహారావు,కొమరం సతీష్ తదితరులు పాల్గొన్నారు.

## రెక్కల రామక్కకు భక్తులు మొక్కులు చెల్లింపు



**ఆళ్లపల్లి, ఫిబ్రవరి21 (నినాదం న్యూస్) :** మండల పరిధిలోని మర్కోడు గ్రామపంచాయతీ పెద్దూరు కొమరం వారి ఇలవేల్పు శ్రీ రెక్కల రామక్క నిండు జాతర ముగించుకొని శుక్రవారం రెక్కల రామక్కకు చతిస్గడ్ కొమరం వంశీయులు, భక్తులు ప్రత్యేక పూజలు నిర్వహించి మొక్కులు చెల్లించుకున్నారు. ఈ కార్యక్రమంలో మాజీ జెడ్పిటిసి కొమరం హనుమంతరావు, మంగపేట మాజీ ఎంపీపీ కొమరం రామ్మూర్తి, కొమరం రాంబాబు, కొమరం వెంకటేశ్వర్లు, తదితరులు పాల్గొన్నారు.

## యుద్ధ ప్రాతిపదికన వంద పడకల హాస్పిటల్ పనులు

**- పరిశీలించిన ఎమ్మెల్యే మాలోత్ రాందాస్ నాయక్**



**వైరా, ఫిబ్రవరి21 (నినాదం న్యూస్) :** వైరా నియోజకవర్గ ప్రజల చిరకాల కోరిక 100 పడకల ఆసుపత్రిని వేగవంతమైన100 పడకల ఆసుపత్రి పనులు ఎమ్మెల్యే రాందాస్ నాయక్ పరిశీలించారు ఎమ్మెల్యే తో పాటు జిల్లా కాంగ్రెస్ కమిటీ అధ్యక్షులు పువ్వాళ్ళ దుర్గాప్రసాద్ మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు శీలం వెంకట నర్సిరెడ్డి వైరా పట్టణ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు ఏదునూరి సీతారాములు పొదిల హరినాథ్ కొణిజర్ల మండల పార్టీ అధ్యక్షుడు వడ్డే నారాయణరావు వైరా నియోజకవర్గ యూత్ కాంగ్రెస్ మాజీ అధ్యక్షులు పమ్మి అశోక్ మాజీ ఎంపిటిసి మట్టూరి కృష్ణారావు ధరావత్ శంకర్ నాయక్ తదితరులు పాల్గొన్నారు.

## ఏజెన్సీ ప్రాంత ప్రజల సమస్యల పరిష్కారానికి పోలీసులు కృషి చేయాలి

- భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ఎస్పీ రోహిత్ రాజ్



**ఆళ్లపల్లి, ఫిబ్రవరి 21 (నినాదం న్యూస్):** భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ఎస్పీ రోహిత్ రాజ్ శర్మ ఇల్లందు సబ్ డివిజన్ పరిధిలోని ఆళ్లపల్లి మండల కేంద్రంలోని పోలీస్ స్టేషన్ శుక్రవారం సందర్శించారు. అందులో భాగంగా ఆళ్లపల్లి ఠాణాలో విధులు నిర్వహిస్తున్న పోలీస్ అధికారులను మండలంలోని ప్రజల ప్రస్తుత స్థితిగతులను అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా ఎస్పీ మాట్లాడుతూ... ఏజెన్సీ ప్రాంతాల్లో నివసించే ప్రజల సమస్యలను ఎప్పటికప్పుడు తెలుసుకొని సంబంధిత అధికారులతో మాట్లాడి, అట్టి సమస్యల పరిష్కారానికి కృషి చేయాలని పోలీస్ అధికారులకు సూచించారు. ఈ కార్యక్రమంలో ఇల్లందు డిఎస్పి చంద్రబాను, టేకులపల్లి సిఐ సురేష్, స్థానిక ఎస్సై రతీస్, పోలీస్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.






# ఋణం తీర్చుకోలేనిది

- ఎల్ఆర్ఎస్పై హర్షం
- సబ్సిడీ గడువు ఆరు నెలలు పొడిగించాలి : వత్సవాయి రవి
- సీఎం రెవిన్యూ మంత్రిల చిత్ర పటాలకు పాలాభిషేకం

**ఖమ్మం, ఫిబ్రవరి21 (నినాదం న్యూస్):** ఎల్ఆర్ఎస్ ( ల్యాండ్ రెగ్యులేషన్ పథకం ) ప్రకటించటం హర్షనీయం అని, ప్రభుత్వం ఋణం ఎలా తీర్చుకోవాలలో తెలియటం లేదని శ్రీ బాలాజీ ఎస్టేట్స్ అధినేత వత్సవాయి రవి కొనియాడారు. గురువారం నగరంలోని శ్రీ బాలాజీ స్టేట్ ఆధ్వర్యంలో ఎల్ ఆర్ ఎస్ ప్రకటించడంపై ధన్యవాదాలు తెలుపుతూ సభ నిర్వహించారు . సీఎం రేవంత్ రెడ్డి, రెవెన్యూ మంత్రి శ్రీనివాస్ రెడ్డి చిత్రపటాలకు పాలాభిషేకం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా రవి మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ, మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి అకుంఠిత దీక్షతో ఎన్నికలకు ముందు ఇచ్చిన వాగ్దానాన్ని నిలబెట్టుకుందన్నారు. అంతేకాకుండా 25% సబ్సిడీని ప్రకటించటం కాంగ్రెస్ ప్రభుత్వం చిత్తశుద్ధికి నిదర్శనం అని కొనియాడారు. ఎల్ఆర్ఎస్ వల్ల ప్రజలకు,రియల్ ఎస్టేట్ వ్యాపారులకు,ఏజెంట్ మిత్రులకు వరంగా మారిందన్నారు. ఎల్ఆర్ఎస్ పథకం కోసం గత నాలుగున్నర సంవత్సరాల నుంచి ప్రజలు రియల్, ఎస్టేట్ వ్యాపారులు ఎదురుచూస్తున్నారు. గత ప్రభుత్వం విధానం వల్ల రియల్ ఎస్టేట్ వ్యాపారులు అనేక రకాల ఇబ్బందులకు గురి అయ్యారని తన ఆవేదన వ్యక్తం చేశారు. దాని ఫలితంగా దాదాపు నాలుగున్నర సంవత్సరాల వ్యాపార కాలం వృథా ప్రయాసగా మారిందని వాపొయ్యారు. కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన 14 నెలల్లోనే ఎల్ఆర్ఎస్ సమస్యను పరిష్కరించిందని తెలియజేశారు. 25 శాతం సబ్సిడీ ప్రభుత్వం ప్రకటించటం హర్షించదగ్గ అంశమని కానీ ఇలా సబ్సిడీ ప్రకటిస్తారని మీము ఊహించలేదని ఆయన తెలియజేశారు. ప్రభుత్వం ప్రకటించిన ఈ సదవకాశాన్ని సద్వినియోగం చేసుకుంటామని పేర్కొన్నారు. సబ్సిడీ గడువు కాలం మార్చి 31 వరకు ఇవ్వటం తమకే కలిసొచ్చే అంశం అయినప్పటికీ ఇప్పటివరకు పెండింగ్లో ఉన్న ప్లాట్ల క్రయవిక్రయాలు ఇక ప్రారంభించాల్సి ఉంటుంది. ప్లాట్లు కొన్నవారికి రిజిస్ట్రేషన్ కు గడువు కాలం పడుతుంది కాబట్టి సబ్సిడీ సమయాన్ని మరో ఆరు నెలలు పొడిగించాలని ఆయన ప్రభుత్వానికి విజ్ఞప్తి చేశారు. తద్వారా పెండింగ్లో ఉన్న ప్లాట్ల క్రయవిక్రయాలు ఊపొందుకొని ప్రభుత్వానికి రెవెన్యూ పెరిగిద్దని ఆశించారు. ఇంతటి బృహొత్తర కార్యక్రమానికి సహకరించిన రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్క కు,రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావుకు,మంత్రివర్గ ఉప సంఘానికి ధన్యవాదాలు తెలిపారు. అనంతరం ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి రెవెన్యూ మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి చిత్రపటాలకు పాలాభిషేక కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో కొనిజర్ల మాజీ ఎంపీపీ గోసు మధు ఆఫీస్ ఇంచార్జ్ పోగుల రవికుమార్ సీనియర్ మార్కెటింగ్ డైరెక్టర్లు షేక్ తాజుద్దీన్,కాసాని శ్రీశైలం, గాలి నారాయణ,తోట వెంకటేశ్వర్లు, ,బాబురావు,జానీ భాష,వసీం, కళ్యాణ్ చౌదరి, సాయి కిరణ్, శ్రీకృష్ణ,ప్రశాంత్, శ్రీనివాసరావు,మల్లికార్జున్, పిఎన్ఆర్ ఏఎన్ఆర్,రవి కుమార్,కృష్ణ చౌదరి, రజినీకాంత్ చంద్రన్న గౌడ్ ఉపేందర్, సుమన్, అలవాల నారాయణ తదితరులు పాల్గొన్నారు.

## కుంభమేళాలో ఎమ్మెల్యే దంపతుల పుణ్యస్నానం



**నర్సంపేట, ఫిబ్రవరి 21(నినాదం న్యూస్):** ఉత్తరప్రదేశ్ లోని ప్రయాగ్ రాజ్ మహా కుంభమేళలో నర్సంపేట ఎమ్మెల్యే దొంతి మాధవరెడ్డి-శాలిని రెడ్డి దంపతులు శుక్రవారం పుణ్య స్నానాలు చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే దొంతి మాట్లాడుతూ కుంభమేళాలో పుణ్య స్నానాలా కార్యక్రమం ఉత్సాహంగా సాగుతోందన్నారు. కోట్లాది మంది భక్తులు పుణ్యస్నానాలు యా ఆచరిస్తున్నారని పేర్కొన్నారు . మహా కుంభమేళలో పాల్గొని పుణ్యస్నానాలు ఆచరించడంతో తన జీవితం ధన్యమైందని అన్నారు. ప్రతి ఒక్కరి జీవితంలో ఈ ఘట్టం చారిత్రాత్మక క్షణం అని చెప్పారు. తెలంగాణ రాష్ట్ర ప్రజలు, నర్సంపేట నియోజకవర్గం ప్రజలు సుఖసంతోషాలతో ఉండాలని, పాడిపంటలు సమృద్ధిగా పండాలని, స్వామి వారి ఆశీర్వాదం ఉండాలని మొక్కులు చెల్లించి పుణ్య స్నానం ఆచరించడం జరిగిందన్నారు.

## మాతృ భాష గొప్పదనం ఎనలేనిది

## - మండల విద్యాధికారి పాశం సంజీవరెడ్డి



**మహాముత్తారం, ఫిబ్రవరి 21(నినాదం):**

మాతృభాష గొప్పదనం ఎనలేనిదని, ప్రతి ఒక్కరు మాతృభాషలో మాట్లాడడం జన్మ హక్కుగా బావించాలని మండల విద్యాధికారి పాశం సంజీవరెడ్డి అన్నారు. అంతర్జాతీయ మాతృభాషా దినోత్సవ వేడుకలను మహముత్తారం మండలం ములుగుపల్లి ఉన్నత పాఠశాలలో తెలుగు ఉపాధ్యాయులు పేనుకల యాదగిరి అధ్యక్షుతన ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అమ్మనైన కమ్మని తెలుగు భాషను కాపాడుకోవాల్సిన బాధ్యత విద్యార్థులపై ఎంతో ఉందన్నారు. తెలుగు భాష గొప్పదనం గూర్చి వివరించారు. తెలుగు భాషలోనే ఆత్మీయత అనుబంధం ఇమిడి ఉన్నాయని విద్యార్థులు మాతృభాషపై మమకారం పెంచుకొని ఉత్తమ పౌరులుగా ఎదగాలని పేర్కొన్నారు. అనంతరం తెలుగు భాష ఉపాధ్యాయులు యాదగిరి మాట్లాడుతూ యునెస్కో 2000 సంవత్సరం ఫిబ్రవరి 21 నుంచి మాతృభాషా దినోత్సవాన్ని నిర్వహిస్తుందని అందులో భాగంగా మన తెలుగు రాష్ట్రాల్లో తెలుగు ప్రజలు మాతృభాష దినోత్సవాన్ని జరుపుకుంటున్నారని, తెలుగు భాషను ప్రతి ఒక్కరు అభిమానించాలని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు అనిల్ నాయక్ సకారం నాయక్, కామిడి సతీష్ రెడ్డి, చంద్రకళ సుధాకర్ రెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

## రాష్ట్రస్థాయి కబడ్డీ పోటీలకు ఎంపిక



**మహాదేవపూర్ ఫిబ్రవరి 21, ( నినాదం న్యూస్):** జయశంకర్ భూపాలపల్లి జిల్లా మహాదేవపూర్ జిల్లా పరిషత్ ప్రభుత్వ బాలికల పాఠశాలలో పదవ తరగతి చదువు తున్న విద్యార్థిని పెద్ద అంజలి రాష్ట్రస్థాయి కబడ్డీ పోటీలకు ఎంపికైనట్లు పిడి గురుసింగ పూర్ణిమ ఒక ప్రకటనలో తెలిపారు. భూపాల పల్లి జిల్లా స్థాయిలో కబడ్డీ అసోసియేషన్ వారు నిర్వహించిన పోటీలలో అంజలి ఉత్తమ ప్రతిభ కనబరిచి, ఈనెల 21,22,23 తేదీలలో వికారాబాద్ లో జరుగుతున్నటువంటి భూపాలపల్లి జిల్లా తరపున ఆడుతుందని ఆమె వివరించారు. రాష్ట్రస్థాయి కబడ్డీ పోటీలకు ఎంపికైన విద్యార్థినికి ప్రధానోపాధ్యాయురాలు సరిత, పిడి గురుసింగపూర్ణిమ ఉపాధ్యాయులు మడక మధు, సుధారాణి, సరితా దేవి, ఎండి ఒలి పాషా , శ్రీనివాస్, వసుదప్రియ, వీరేశం,సమ్మయ్య, లీలారాణి,రజిత, ఫర్హానా కౌసర్, సాహెదా బేగం, ప్రసూన, దీపిక ఆంజనేయులు కృతజ్ఞతలు తెలిపారు.

## ఆరెకుల సంక్షేమ సంఘం

## రాష్ట్ర కార్యదర్శి సంతాజీకి ఘన సన్మానం



**ఎల్కతుర్తి, (నినాదం న్యూస్):** ఆరెకుల సంక్షేమ సంఘం రాష్ట్ర కార్యదర్శిగా ఇటీవల ఎన్నికైన నాయకుడు సుకినె సంతాజీని తెలంగాణ రైతు రక్షణ సమితి(టీ ఆర్ ఆర్ ఎస్) ఉమ్మడి వరంగల్ జిల్లా అధ్యక్షుడు వరికెల కిషన్ రావు ఆధ్వర్యంలో నాయకులు శాలువాతో ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా కిషన్ రావు మాట్లాడుతూ.. స్వీట్స్ తినిపించి.. ఆరె కులస్తుల పక్షాన శుభాకాంక్షలు తెలిపారు. అధికార పార్టీ నేతగా సంతాజి రైతుల పక్షాన కూడా సమస్యల పరిష్కారానికి చొరవ చూపించాలని కోరగా, సానుకూలంగా స్పందించారని వెల్లడించారు. గత ప్రభుత్వంలో ఆరె కులస్తుల కోసం హైదరాబాద్ లో కేటాయించిన భూమి రక్షణకు సంతాజీ శక్తి వచన లేకుండా కృషి చేశారని పేర్కొన్నారు. మంత్రి పొన్నం ప్రభాకర్ వద్దకు సమస్యను తీసుకెళ్లి రూ.కోట్ల విలువైన భూమిని కాపాడారని చెప్పారు. సంతాజి భవిష్యత్తులో మరిన్ని ఉన్నత పదవులు అధిరోహించాలని ఆకాంక్షించారు. సన్మాన కార్యక్రమంలో తెలంగాణ రైతు రక్షణ సమితి హనుమకొండ జిల్లా అధ్యక్షుడు హింగే భాస్కర్, ఆరె సంక్షేమ సంఘం నాయకులు సుకినె సుధాకర్ రావు, రవీందర్ హింగే, సంఘం మండల అధ్యక్షుడు కుడుతాడి రాజు, రైతు సంఘం నాయకుడు కోదాటి మాధవరావు తదితరులు పాల్గొన్నారు.

## సమ్మిడి పాండురంగా రెడ్డి వర్ధంతిలో పాల్గొన్న

## ఎమ్మెల్యే నేనావత్ బాలు నాయక్



**చింతపల్లి, ఫిబ్రవరి 21 (నినాదం న్యూస్):** మండలం లోని కుర్మపల్లి గ్రామానికి చెందిన సమ్మిడి పాండురంగా రెడ్డి ప్రథమ వర్ధంతి సంద ర్భంగా మండలంలోని కురు మేడు గేటు వద్ద ఉన్న భాగ్యమ్మ ఫంక్షన్ హాల్ లో శుక్రవారం జరిగిన వర్ధంతి కార్యక్రమంలో స్థానిక ఎమ్మెల్యే నేనావత్ బాలు నాయక్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన పాండురంగారెడ్డి చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో మాల్ మార్కెట్ కమిటీ చైర్మన్ దొంతం అలివేలు సంజీవ రెడ్డి, నల్గొండ పార్లమెంట్ కోఆర్డినేటర్ సిరాజ్ ఖాన్,మాజీ ఎంపీపీ భవాని పవన్ కుమార్, మండల పార్టీ అధ్యక్షులు అంగిరేకుల నాగభూషణం,మాజీ జడ్పీటీసీ హరి నాయక్,మాస భాస్కర్, మాజీ సర్పంచ్ ముచ్చర్ల యాద గిరి, ప్రధాన కార్యదర్శి ఎరుకల వెంకటయ్య గౌడ్,బ్లాక్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు శ్రీనివాస్ యాదవ్, మాజీ సర్పంచ్ జితేందర్ రెడ్డి,నాయకులు మల్లేష్,అశోక్ గౌడ్,యువజన కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# రబీ పంటకు అవసరమైన సాగునీటిని అందించాలి

- **నీటి సరఫరాకు అవసరమైన అన్ని చర్యలను చేపట్టాలి**
- **అధికారుల రివ్యూ మీటింగ్ లో కలెక్టర్ రాహుల్ శర్మ**



**భూపాలపల్లి, ఫిబ్రవరి 21 (నినాదం న్యూస్):** రబీ పంటకు అవసరమైన నీటి సరఫరా కోసం తగిన చర్యలు తీసుకోవాలని జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ వ్యవసాయ, ఇరిగేషన్ అధికారులను ఆదేశించారు. శుక్రవారం ఐడిఓసి కార్యాలయ కాన్ఫరెన్స్ హాలులో వ్యవసాయ, ఇరిగేషన్ శాఖల అధికారులతో రబీలో సాగునీటి సౌకర్యంపై సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ రబీ పంటకు అవసరమైన నీటి సరఫరా కోసం తగిన చర్యలు తీసుకోవాలని సూచించారు. రైతులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా పంటలకు సమృద్ధిగా సమయానికి సాగు నీరు అందించేందుకు ముందస్తు ప్రణాళిక రూపొందించాలని ఆదేశించారు. ఆయా ప్రాంతాల్లో నీటి పరిస్థితి, కాలువల ద్వారా నీటి సరఫరా, భూగర్భ జలాల స్థితిగతులు మొదలైన అంశాలను అధికారులు పరిగణలోకి తీసుకుంటూ పంటలు ఎండిపోకుండా సంరక్షణ చర్యలు చేపట్టాలని తెలిపారు. రైతుల సాగునీటి అవసరాలను గుర్తించి తక్షణ ప్రత్యామ్నయ చర్యలు తీసుకోవాలని అన్నారు. జిల్లాలో ఎస్ఆర్ఎస్పి నుండి సరఫరా అయ్యే నీటి విడుదల వల్ల రేగొండ, చిట్యాల మండలాల రైతులకు మేలుజరుగుతుందని తెలిపారు. వ్యవసాయ ఇరిగేషన్ శాఖల అధికారు లు క్షేత్ర స్థాయిలో పరిశీలించి వ్యత్యాసం లేకుండా సాగు వాస్తవ నివేదికలు అందించేయాలని పేర్కొన్నారు. జిల్లాలో గత రబీ సీజన్లో 86 వేల ఎకరాలలో పంట సాగు జరిగిందని, ఈ రబీ సీజన్లో 82 వేల ఎకరాలలో సాగయ్యే అవకాశం ఉందని తెలిపారు. గత సంవత్సరం నీరందక పంటలు ఎండిపోయిన ప్రాంతాలను, భూగర్భ జలాలు అడుగంటిన ప్రాంతాలను గుర్తించి ప్రత్యామ్నయ ఏర్పాట్లుపై రైతులకు అవగాహన కల్పించాలని , అందుబాటులో వనరులను సమర్ధవంతంగా వినియోగించుకోవాలని సూచించారు. అక్రమ నీటి వినియోగాన్ని అరికట్టేందుకు పర్యవేక్షణ చేయాలని ఆదేశించారు.

యూరియా కొరత రాకుండా చూడాలిలి యూరియా కొరత రాకుండా నిరంతర పర్యవేక్షణ చేయాలని వ్యవసాయ అధికారులను ఆదేశించారు. టాస్క్ ఫోర్స్ టీములు ఎరువుల దుకాణాలను తనిఖీ చేస్తూ స్టాకు వివరాలు పరిశీలించాలని ఆదేశించారు. వ్యాపారులు ఎరువులు నిల్వ వివరాలు నోటీస్ బోర్డ్ పై ప్రదర్శించాలని సూచించారు. క్షేత్రస్థాయిలో తనిఖీలు చేస్తామని ఏదేని వ్యత్యాసం వస్తే చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. జిల్లాకు 25 వేల టన్నుల యూరియా వచ్చిందని, అదనంగా 5 వేలు వచ్చే అవకాశం ఉందని తెలిపారు. రైతులకు ఎలాంటి జాప్యం లేకుండా యూరియా సరఫరా చేయాలని తెలిపారు. ఆధార్ నమోదుతో మాత్రమే యూరియా ఇవ్వాలని తెలిపారు. ఎరువులు కృత్రిమ కొరత సృష్టిస్తే పిడి యాక్టు నమోదు చేయాలని స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్ అశోక్ కుమార్, వ్యవసాయ శాఖ అధికారి విజయ్ భాస్కర్, ఇరిగేషన్ ఈఈలు బసవ ప్రసాద్, యాదగిరి, తిరుపతి రావు, ఇరిగేషన్ ఏఈలు, వ్యవసాయ శాఖ ఏఈఓలు తదితరులు పాల్గొన్నారు.

## పత్తి పంటను సీసీఐ కొనుగోలు చేయాలి



**ములుగు ప్రతినిధి, (నినాదం):** జిల్లాలో సాగు చేసిన పత్తి పంటను సీసీఐ ద్వారా కొనుగోలు చేయించాలని తెలంగాణ రాష్ట్ర రైతు సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి ఎండి అంజాద్ పాషా కోరారు. ఈ మేరకు శుక్రవారం తెలంగాణ రాష్ట్ర రైతు సంఘం జిల్లా కమిటీ ఆధ్వర్యంలో అదనపు కలెక్టర్‌కు వినతిపత్రం అందజేశారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ జిల్లాలో ఈ ఏడాది సీజన్‌లో సుమారు 15వేల ఎకరాలలో పత్తి పంట సాగు అయిందని, అధిక వర్షాల వలన పంట ఆలస్యంగా చేతికి వచ్చిందన్నారు. ఈ క్రమంలో జిల్లాలో పంటను ఫిబ్రవరి నెల ఆఖరి వరకు కొనుగోలు చేయాలని కోరారు. అలాగే సాంకేతిక కారణాలతో సీసీఐ బంద్ అయిందని చెప్పి గత వారం రోజులుగా సీసీఐని బంద్ చేయడం మూలంగా రైతులు ప్రైవేట్ వ్యాపారస్తుల మీద ఆధారపడి తక్కువ ధరకే అమ్ముకుని మద్దతు ధర పొందక ఆర్థికంగా నష్టపోయి అప్పుల పాలవుతున్నారన్నారని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. జిల్లా అధికారులు రైతులను దృష్టిలో పెట్టుకుని సీసీఐని వెంటనే ప్రారంభించేలా చర్యలు తీసుకోవాలని వినతిపత్రం ద్వారా కోరారు. అలాగే జిల్లాలో మిర్చి పంట సుమారు 25వేల ఎకరాలలో సాగు అయిందని, మిర్చి పంటను ప్రభుత్వం మార్కెఫెడ్ ద్వారా కొనుగోలు చేసి కింటాకు 25 వేల రూపాయల ఇచ్చి రైతులను ఆదుకోవాలని ఆయన ఈ సందర్భంగా ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో సిపిఐ మండల కార్యదర్శి ముత్యాల రాజు. సీనియర్ నాయకులు ఇంజన్ కొమరయ్య. రైతు సంఘం నాయకులు బోద రమేష్, వట్టం సమ్మయ్య. తదితరులు పాల్గొన్నారు.

## నూతన వధూవరులను ఆశీర్వదించిన మోకుదెబ్బ రమేష్ గౌడ్



**నర్సంపేట, ఫిబ్రవరి 21(నినాదం న్యూస్):** నర్సంపేట మండలం గురిజాల గ్రామంలో వేముల అనిత -వేణు గౌడ్-దంపతుల కుమారుడు సౌమ్య -నితిన్ గౌడ్ వివాహ రిసెప్షన్ ఫంక్షన్ శుక్రవారం జరిగింది. వివాహ మహోత్సవానికి హాజరైన గౌడ జన హక్కుల పోరాట సమితి మోకుదెబ్బ స్టేట్ వర్కింగ్ ప్రెసిడెంట్ అనంతుల రమేష్ గౌడ్ నూతన వధూవరులను ఆశీర్వదించడం జరిగింది. ఈ కార్యక్రమంలో మోకుదెబ్బ రాష్ట్ర ప్రచార కార్యదర్శి గోడిశాల సదానందం గౌడ్, మోకుదెబ్బ నర్సంపేట మండల అధ్యక్షులు జనగాం మల్లికార్జున్ గౌడ్, మాచర్ల ఐలుమల్లు గౌడ్, డా. పుల్లూరి శ్రీనివాస్ గౌడ్,గోడిశాల శ్రీనివాస్ గౌడ్, మూల ప్రసాద్ గౌడ్, మచ్చిక రవి గౌడ్, మంద వీరాస్వామి గౌడ్, మంచిక కుమారస్వామి గౌడ్, వేముల వీరాస్వామి గౌడ్, బత్తిని ప్రశాంత్ గౌడ్, కక్కేర్ల రవి గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

## ఎమ్మెల్సీ ఎన్నికల్లో సుందర్ రాజ్‌ను సమిష్టిగా గెలిపించుకుందాం



**నర్సంపేట, ఫిబ్రవరి 21(నినాదం న్యూస్):** వరంగల్ జిల్లా నర్సంపేట నియోజకవర్గంలోని నెక్కొండ మండలంలో ఉపాధ్యాయ ఎమ్మెల్సీ ఎన్నికల్లో భాగంగా బీసీ సంక్షేమ సంఘం నియోజకవర్గ ఇంచార్జ్ ద్యాగల శ్రీనివాస్ ముదిరాజ్ ఆధ్వర్యంలో ఎమ్మెల్సీ అభ్యర్థి సుందర్ రాజ్ యాదవ్ సతీమణి ఆశాజ్యోతి నెక్కొండ మండల వ్యాప్తంగా ప్రచారంతో పాటు కరపత్రాలను శుక్రవారం ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆశాజ్యోతి మాట్లాడుతూ ఈ సమాజ నవ నిర్మాణంలో ఉపాధ్యాయ వృత్తి ఎంతో కీలకం అయినది. అలాంటి ఉపాధ్యాయ వృత్తిలో ఉన్న ప్రైవేటు మరియు ప్రభుత్వ ఉపాధ్యాయుల సమస్యలు పరిష్కారం కావాలంటే మీ మొదటి ప్రాధాన్యత ఓటు 19వ నెంబర్ లో వేసి అత్యధిక మెజార్టీతో గెలిపించాలని మనస్ఫూర్తిగా కోరుతున్నాను అని అన్నారు. ద్యాగల శ్రీనివాస్ మాట్లాడుతూ ఉమ్మడి వరంగల్, ఖమ్మం, నల్గొండ ఉపాధ్యాయ శాసనమండలి (ఎమ్మెల్సీ) ఎన్నికల్లో బీసీ సంఘాలు, ఉపాధ్యాయులు, ఉద్యమకారులు, సామాజిక సంఘాలు బలపర్చిన అభ్యర్థి ఎస్ సుందర్ రాజ్ యాదవ్ ను గెలిపించుకోవడం కోసం నర్సంపేట నియోజకవర్గ వ్యాప్తంగా ప్రతి ఒక్కరూ సమిష్టిగా కృషి చేయాలన్నారు. ఎమ్మెల్సీ అభ్యర్థి సుందర్ రాజ్ యాదవ్ సతీమణి ఆశాజ్యోతి, ఉమ్మడి వరంగల్ జిల్లా అధ్యక్షులు బుట్టి శ్యామ్ కుమార్ యాదవ్, నర్సంపేట నియోజకవర్గ ఇంచార్జ్ ద్యాగల శ్రీనివాస్ ముదిరాజ్, నియోజకవర్గ నాయకులు మరుపల వీరస్వామి కురుమ, చెన్నారావుపేట మండల మహిళా అధ్యక్షురాలు బండి విజయ, చెన్నారావుపేట గ్రామ మహిళా అధ్యక్షురాలు ముంజ లక్ష్మి, నర్సంపేట మండల నాయకులు ఎల్లబోయిన కుమారస్వామి, నల్లబెల్లి మండల నాయకులు చల్లా నారాయణ, ప్రమోద్ కుమార్, గంద్రకోట రాకేష్ కుమార్ లతోపాటు ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

## జైపాల్ సింగ్ ముండా విగ్రహ ప్రతిష్ఠాపనకు భూమి పూజ



**మంగపేట, ఫిబ్రవరి 21 (నినాదం ):** భారత రాజ్యాంగంలోని ఐదు, ఆరవ షెడ్యూల్ రచయిత, జార?ండ్ ఆదివాసి ముద్దుబిడ్డ జైపాల్ సింగ్ ముండా విగ్రహ ప్రతిష్టాపన కోసం శుక్రవారం మండల కేంద్రంలోని తెలంగాణ సెంటర్లో మన్య సీమ పరిరక్షణ సమితి డోలి దెబ్బ రాష్ట్ర అధ్యక్షుడు గొప్ప వీరయ్య ఆధ్వర్యంలో భూమి పూజ చేశారు. ఈ సందర్భంగా గొప్ప వీరయ్య మాట్లాడుతూ ఈరోజు దేశంలో ఆదివాసీలు తమ అస్తిత్వాన్ని కాపాడుకుంటూ మనగలుగుతున్నారంటే దానికి కారణం జైపాల్ సింగ్ ముండా అని అన్నారు. ఆదివాసి ప్రజల కోసం రాజ్యాంగంలో ఐదు ఆరు షెడ్యూల్ రచించిన జైపాల్ సింగ్ కు సముచిత స్థానం ఇచ్చి గౌరవించుకోవడం ఆదివాసీల అందరి బాధ్యత అని అన్నాడు. అందులో భాగంగానే మండల కేంద్రంలో ఆయన విగ్రహాన్ని ఏర్పాటు చేయబోతున్నట్లు వీరయ్య వెల్లడించారు. ఈ కార్యక్రమంలో ఆదివాసీ హక్కుల పోరాట సమితి తుడుందెబ్బ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కబ్బాక శ్రావణ్. రాష్ట్ర ఉపాధ్యక్షులు నల్లెబోయిన లక్ష్మణ్ దొర, గిరిజన సంఘ నాయకులు జబ్బ సమ్మయ్య, అయ్యోరి యానయ్య, చాద మల్లయ్య, గాదె సమ్మయ్య, పూనెం ప్రశాంత్, కాంగ్రెస్ పార్టీ మైనార్టీ సెల్ మండల అధ్యక్షులు హిదాయాతుల్లా జైపాల్ సింగ్ ముండా విగ్రహకమిటీ అధ్యక్షులు ప్రధాన కార్యదర్శిలు పోలెబోయిన ఆదినారాయణ తాటి నాగరాజు ఉపాధ్యక్షులు పూనెం రాములు తోలెం సుధాకర్ సలహా దారు తోలెం నర్సింహా రావు సోయం ఈశ్వరయ్య నల్లెబోయిన లక్ష్మణ్ రావు పాత్రికేయులు నల్లూరి మాధవ్ ఇప్పలపల్లి రమేష్ ఈసం పెల్లి సురేందర్ తదితరులు పాల్గొన్నారు.

### బీఎస్పీ జిల్లా ఈసీ మెంబర్‌గా తాటి ధనాకర్

**ములుగు ప్రతినిధి, (నినాదం న్యూస్):** బహుజన్ సమాజ్ పార్టీ తెలంగాణ రాష్ట్ర అధ్యక్షులు మంద ప్రభాకర్ ఆదేశాల మేరకు నూగూరు వెంకటాపురం మండల కేంద్రానికి చెందిన తాటి దనాకర్‌ను జిల్లా కార్యవర్గ సభ్యునిగా నియమించడం జరిగిందని బీఎస్పీ జిల్లా అధ్యక్షులు కాడపాక రాజశేఖర్ వర్మ తెలిపారు. ములుగు జిల్లాలోని ప్రతి మండలం, గ్రామంలో పార్టీని బలోపేతం చేసి రాజ్యాధికారం సాధించే దిశగా ప్రయాణం చేస్తామని అన్నారు. అగ్రకుల పార్టీలు బానిసలుగా వాడుకొని మద్యం, డబ్బు ఆశ చూపెట్టి మన ఓట్లను వారి గెలుపుకు ఉపయోగిస్తున్నారని, జనాలలో ఓటు చైతన్యం చేసి అధికారానికి దూరంగా ఉన్న కులాలకు అధికారం అందచేయడమే బహుజన్ సమాజ్ పార్టీ ముఖ్య ఉద్దేశం అని అన్నారు. రానున్న స్థానిక ఎన్నికలలో అగ్రకుల పార్టీలకు ఓటు రూపకంగా బుద్ధి చెప్పి బహుజన్ సమాజ్ పార్టీని గెలుపు దిశగా ప్రయాణం కొనసాగిస్తామని అన్నారు.

## కాంగ్రెస్ గూటికి బీఆర్ఎస్ మండల యూత్ అధ్యక్షుడు



**ములుగు ప్రతినిధి, (నినాదం న్యూస్):** గోవిందరావుపేట మండల బీఆర్ఎస్ పార్టీ యూత్ అధ్యక్షుడు జన్ను రాంబాబు కాంగ్రెస్ పార్టీ తీర్థం పుచ్చుకున్నారు. శుక్రవారం ఐఎన్టీయూసీ అధ్యక్షుడు కొంపెల్లి శ్రీనివాసరెడ్డి ఆధ్వర్యంలో కాంగ్రెస్ పార్టీ కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. ఈ సందర్భంగా శ్రీనివాస్ మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ అంటేనే పేదల పార్టీ అని, కాంగ్రెస్ పార్టీనీ నమ్ముకొని వచ్చిన ప్రతి కార్యకర్తకు మంత్రి సీతక్క, జిల్లా అధ్యక్షుడు అశోక్‌లు అండగా ఉంటారన్నారు, ఈ సందర్భంగా కాంగ్రెస్ పార్టీలో చేరిన రాంబాబుకు ఆయన శుభాకాంక్షలు తెలిపారు. ఎలాంటి ప్రలోభాలకు లొంగకుండా కాంగ్రెస్ పార్టీ కోసం పని చేస్తూ పార్టీకి ఎలాంటి ఇబ్బందులూ లేకుండా అందరితో పార్టీకోసం కృషి చేస్తానని జన్ను రాంబాబు చెప్పారు. తనను పార్టీలోకి ఆహ్వానించిన మంత్రి సీతక్క, జిల్లా అధ్యక్షులు అశోక్, ఐఎన్టీయూసీ నాయకులు శ్రీనివాస్‌రెడ్డి, కాంగ్రెస్ పార్టీ జిల్లా కమిటీ, మండల, గ్రామ కమిటీ నాయకులకు ఆయన కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో మండల, యూత్, సీనియర్ కాంగ్రెస్ నాయకులు,తదితరులు పాల్గొన్నారు.

## ఎంసిపిఐ(యు ) పార్టీ కార్యాలయంలో రెడ్ బుక్ డే



**నర్సంపేట, ఫిబ్రవరి 21 (నినాదం ):** నర్సంపేట పట్టణం లోని ఎంసిపిఐ(యు )పార్టీ డివిజన్ కమిటీ కార్యాలయంలో రెడ్ బుక్ డే కార్యక్రమాన్ని శుక్రవారం నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా తెలంగాణ రాష్ట్ర పార్టీ కార్యదర్శి గాదెగోని రవి మాట్లాడుతూ ప్రపంచ వ్యాప్తంగా కమ్యూనిస్ట్ నిబంధనావళి ఆవిష్కరణ రోజు నిర్వహించడం జరుగుతుందని ఆయన పేర్కొన్నారు. ప్రపంచ ఆర్థిక స్థితి గతులను కమ్యూనిస్ట్ మేనిఫెస్టో గ్రంధం మార్చిందని వివరించారు. ఎంసిపిఐ (యు ) నర్సంపేట డివిజన్ కార్యదర్శి మహమ్మద్ రాజా సాహెబ్ అధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమంలో పార్టీ రాష్ట్ర,జిల్లా,డివిజన్ నాయకులు పాల్గొన్నారు.

## 24న జిసిసి ఎన్నికలు

**మహాదేవపూర్ ఫిబ్రవరి 21, ( నినాదం న్యూస్ ):** గిరిజన ప్రైమరీ కో-ఆపరేటివ్ సంస్థ లిమిటెడ్( జిసిసి ) ఎన్నికలు ఈనెల 24 సోమవారం నిర్వహిస్తున్నట్లు సంస్థ ఎన్నికల అధికారి శైలజ ఒక ప్రకటనలో తెలిపారు. మండల కేంద్రంలోని మాడ అతిథి గృహంలో మూడు డైరెక్టర్ పదవులకు గాను ఉదయం 8 గంటల నుండి మధ్యాహ్నం 1 గంట వరకు ఎన్నికలు నిర్వహించబడతాయని గిరిజన స్త్రీ మరియు పురుష ఓటర్లందరూ పాల్గొని తమ యొక్క ఓటు హక్కును వినియోగించుకోవాలని ఆమె కోరారు. ప్రభుత్వం గుర్తించిన ఏదైనా ఒక గుర్తింపు కార్డును వెంట తీసుకొచ్చుకోవాలని ఆమె సూచించారు..

### చంద్రబాబు జపం మానవా చంద్రశేఖరా.!

**కోదాడ, ఫిబ్రవరి 21(నినాదం న్యూస్):** టీడీపీ అధినేత చంద్రబాబును దూషిస్తూ తన ఉనికిని కాపాడుకొనే ప్రయత్నం చేస్తున్న బీఆర్ఎస్ నేత కల్వకుంట్ల చంద్రశేఖర్రావు కుట్రలిక సాగవని తెలుగు రైతు సంఘం రాష్ట్ర మాజీ ప్రధాన కార్యదర్శి కొల్లు వెంకటేశ్వరరావు హెచ్చరించారు. తెలంగాణ భవన్ లో ఇటీవల బిఆర్ఎస్ శ్రేణులను ఉద్దేశించి కేసీఆర్ మాట్లాడుతూ సమయం సందర్భం కాకున్నా చంద్రబాబు నాయుడు పేరును ప్రస్తావించి విమర్శించడాన్ని తీవ్రంగా ఖండించారు. ఇరవై నాలుగేండ్ల క్రితం తెలంగాణలో పార్టీ పెట్టి, పదేండ్లు తెలంగాణ రాష్ట్రానికి ముఖ్యమంత్రిగా పరిపాలన చేసి, చెప్పటానికి తన దగ్గర ఏమిలేనట్లు ఇప్పటికీ చంద్రబాబు నాయుడును తెలంగాణ ద్రోహిగా చిత్రించటం భావ్యం కాదని విమర్శించారు.

## యూరియా కోసం రైతులు ఆందోళన చెందవద్దు

- కృత్రిమ కొరత సృష్టిస్తే చర్యలు
- అధికారులు స్పందించి రైతులకు యూరియా అందించాలి
- టిపిసిసి సభ్యులు పత్తి కృష్ణారెడ్డి



**జమ్మికుంట, ఫిబ్రవరి 21 (నినాదం న్యూస్) :** హుజురాబాద్ నియోజకవర్గం లోని హుజురాబాద్ జమ్మి కుంట ఇల్లంతకుంట వీణవంక మండలాల్లో యూరియా అందుబాటులో లేదని రైతులు ఆందోళన చెందుతున్నారని అలాంటి ఆందోళన అవసరం లేదని రైతులందరికీ సరిపడా యూరియా సప్లై చేయడానికి ప్రభుత్వం సిద్ధంగా ఉందని ఆయన ఒక ప్రకటనలో తెలిపారు. మార్క్ఫెడ్ బఫర్ స్టాక్స్ లో నిల్వ ఉన్న యూరియాని వెంటనే విడుదల చేయాలని మార్కెట్లో కొరత వల్ల డీలర్లు ఇతర ఫెర్టిలైజర్ షాపుల యజమానులు ఇతర మందులకు లింకులు చేసి అమ్ముతున్నారని ఇది సరైన పద్ధతి కాదని ఆయన అన్నారు. రైతులను మోసం చేసే పని ఎవరు చేసినా సహించేది లేదని వెంటనే ప్రభుత్వ రంగ సంస్థల్లో బఫర్ స్టాక్స్ గా నిల్వ ఉన్న యూరియాను విడుదల చేసి నియోజకవర్గంలోని రైతులకు యూరియా అందుబాటులో ఉంచాలని అదేవిధంగా ఈ సీజన్ నియోజకవర్గం లోని రైతులు వేసిన పంటలకు గాను సుమారు 6 టన్నుల యూరియా అవసరముంటుందని ఆ యూనియన్ విడుతలవారి గా డీసీఎంఎస్ సొసైటీలో ఉంచాలని ఆయన జిల్లా కలెక్టర్ జిల్లా వ్యవసాయ అధికారి మార్క్ ఫెడ్ అధికారులను పత్తి కృష్ణారెడ్డి ఒక ప్రకటనలో కోరారు.

## ఎమ్మెల్సీ ఎన్నికల్లో కాంగ్రెస్ అభ్యర్థిని గెలిపించాలి

- హుజురాబాద్ నియోజకవర్గ ప్రజలు చైతన్యవంతులు
- నరేందర్ రెడ్డి గెలుపునకు ప్రతి కార్యకర్త కృషి చేయాలి
- పార్టీ కో-ఆర్డినేటర్‌ల సమావేశంలో ఎమ్మెల్యే రేవూరి, ప్రణవ్



**జమ్మికుంట, ఫిబ్రవరి 21 (నినాదం న్యూస్) :** ఎమ్మెల్సీ ఎన్నికల్లో ప్రతి కార్యకర్త కష్టపడి పనిచేసి ఆల్ఫోర్స్ నరేందర్ రెడ్డిని గెలిపించాలని,హుజురాబాద్ నియోజకవర్గం నుంచి మంచి మెజారిటీ ఇవ్వాలని పరకాల ఎమ్మెల్యే రేవూరి ప్రకాష్ రెడ్డి కోరారు.శుక్రవారం రోజున హుజురాబాద్ పట్టణంలోని కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో హుజురాబాద్ కాంగ్రెస్ పార్టీ నియోజకవర్గ ఇంచార్జి వొడితల ప్రణవ్ ఆధ్వర్యంలో హుజరాబాద్ పట్టణ,మండల కో-ఆర్డినేటర్ల సమీక్షసమావేశం నిర్వహించారు.అనంతరం ఆయన మాట్లాడుతూ ఎమ్మెల్సీ ఎన్నికల్లో హుజురాబాద్ సత్తా చాటాలని కో-ఆర్డినేటర్ లను కోరారు.హుజురాబాద్ నియోజకవర్గంలోని పట్టభద్రుల ఇంటికి వెళ్లి ఓటరును నేరుగా కలవాలని సూచించారు.ప్రతి కార్యకర్త కష్టపడితేనే విజయం సాధిస్తామని తెలిపారు.పట్టభద్రుల సంక్షేమానికి కాంగ్రెస్ ప్రభుత్వం పెద్దపీట వేస్తుందని అది ఓటర్లోకి బలంగా తీసుకువెళ్లాలని సూచించారు.ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ మండల,పట్టణ నాయకులు పాల్గొన్నారు.

## అయిత రాజ్యలక్ష్మి మృతి బాధాకరం

- మృతురాలి చిత్రపటానికి ఘన నివాళులు
- టిపిసిసి సభ్యులు పత్తి కృష్ణారెడ్డి



**జమ్మికుంట, ఫిబ్రవరి 21 (నినాదం న్యూస్) :** నినాదం దినపత్రిక హుజురాబాద్ ఆర్సి ఇంచార్జ్ అయిత రాధాకృష్ణ మాతృమూర్తి అయిత రాజ్యలక్ష్మి ఇటీవల అనారోగ్యంతో మృతిచెందగా వారి కుటుంబ సభ్యులను పరామర్శించి తన ప్రగాఢ సానుభూతి తెలిపిన టిపిసిసి సభ్యులు పత్తి కృష్ణారెడ్డి. శుక్రవారం మండలంలోని విలాసాగర్ గ్రామంలో గల వారి నివాసానికి వెళ్లి ఆమె చిత్రపటానికి పూలమాలవేసి ఘన నివాళులర్పించారు. ఈ సందర్భంగా పత్తి కృష్ణారెడ్డి మాట్లాడుతూ రాజ్యలక్ష్మి మృతి ఆ కుటుంబానికి తీరని లోటు అని ఆమె పవిత్ర ఆత్మకు శాంతి చేకూరాలని ఆ భగవంతున్ని ప్రార్థిస్తున్నట్లు ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో జమ్మికుంట వ్యవసాయ మార్కెట్ కమిటీ డైరెక్టర్ మానుపాటి సూర్య శ్రీధర్ తదితరులు పాల్గొన్నారు.

### జమ్మికుంట మార్కెట్‌లో
## సీసీఐ పత్తి కొనుగోళ్లు ప్రారంభం
### -పరిశీలించిన మార్కెట్ చైర్‌పర్సన్ పుల్లూరి స్వప్న సదానందం



**జమ్మికుంట, ఫిబ్రవరి 21 (నినాదం న్యూస్):** జమ్మికుంట వ్యవసాయ మార్కెట్ యార్డులో శుక్రవారం రోజున సీసీఐ పత్తి కొనుగోళ్ళు పునః ప్రారంభం ఐనందున జమ్మికుంట పరిధిలో ఉన్న సీసీఐ కి కేటాయించబడిన సీతారామ కాటన్ ఇండస్ట్రీస్,సరిత కాటన్ ఇండస్ట్రీస్, రాజశ్రీ కాటన్ ఇండస్ట్రీస్ మూడు జిన్నింగ్ మిల్లులను జమ్మికుంట మార్కెట్ చైర్ పర్సన్ పుల్లూరి స్వప్న - సదానందం కొనుగోల్లను పరిశీలించారు. అనంతరం వారు రైతులతో మాట్లాడుతూ మీరు పండించిన పత్తిని ఆరబెట్టి, శుభ్రపరిచన పత్తిని తీసుకవస్తే సీసీఐ కోనుగోలు చేస్తారని నీళ్లు చల్లిన పత్తిని సీసీఐ వారు కొనుగోలు చేయరని రైతు సోదరులు గమనించి పుచ్చు, కౌడి పత్తిని తీసుకరాకుండా మంచి పత్తిని తీసుక వచ్చి ప్రభుత్వం మద్దతు ధరలు పొందాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో మార్కెట్ ఉన్నత శ్రేణికార్యదర్శి ఆర్ మల్లేశం , సీసీఐ సెంటర్ ఇంచార్జి పేరం చంద్రశేఖర్, ద్వితీయ శ్రేణి కార్యదర్శి ఎన్ రాజా, మార్కెట్ సిబ్బంది పత్తి వ్యాపారస్థులు తదితరులు పాల్గొన్నారు.

## బిజెపి ఎమ్మెల్సీ అభ్యర్థులను గెలిపించండి

- బిజెపి నాయకుల ఇంటింటి ప్రచారం



**జమ్మికుంట, ఫిబ్రవరి 21(నినాదం న్యూస్):** బిజెపి పట్టణ అధ్యక్షులు కొలకాని రాజు ఆధ్వర్యంలో జమ్మికుంట పట్టణంలోని కృష్ణ కాలనీ, ఎంప్లాయిస్ కాలనీలలో పట్టభద్రుల, టీచర్ ఎమ్మెల్సీ ఎన్నికల ప్రచార కార్యక్రమాన్ని పట్టభద్రుల ఓటరు ఇంటింటికీ ప్రచారం చేపట్టి బిజెపి బలపరిచిన అభ్యర్థులను గెలిపించాలని ఓటర్లను కోరారు.కొలకాని రాజు మాట్లాడుతూ ఈ ఎన్నికలు టీచర్స్, రానున్న రోజుల్లో నిరుద్యోగ యువత కోసం ప్రశ్నించే గొంతుక వినిపిచాలంటే బిజెపి బలపరిచిన పట్టభద్రుల ఎమ్మెల్సీ అభ్యర్థి అంజిరెడ్డికి, మల్కా కొమురయ్యకు ఓటును వెయ్యాలన్నారు.

# సమ్మిళిత అభివృద్ధి.. పెట్టుబడుల సాధనే లక్ష్యంగా బడ్జెట్ రూపకల్పన

- వికసిత్ భారత్‌కి అనుగుణంగా బడ్జెట్లో కేటాయింపులు
- 12 లక్షల వరకు పన్ను మినహాయింపు కోట్లాదిమందికి ఊరటనిచ్చే విషయం
- ఆంధ్రప్రదేశ్ బిజెపి రాష్ట్ర అధ్యక్షురాలు, ఎంపీ దగ్గుపాటి పురందేశ్వరి




**కరీంనగర్, ఫిబ్రవరి 21(నినాదం న్యూస్ ):** 2047 నాటికి వికసిత్ భారత్ (అభివృద్ధి చెందిన భారతదేశం) లక్ష్యానికి అనుగుణంగా ఇటీవల కేంద్ర ప్రభుత్వం బడ్జెట్ ను ప్రవేశపెట్టిందని , దేశ స్థితిగతిని మార్చే విధంగా అన్ని వర్గాలకు న్యాయం జరిగేలా బడ్జెట్ కేటాయింపులు ఉన్నాయని, త్వరిత, సమ్మిళిత, అభివృద్ధి, పెట్టుబడుల సాధన లక్ష్యంగా కేంద్ర ఆర్థిక మంత్రి నిర్మల సీతారామన్ అద్భుతమైన బడ్జెట్ రూపొందించారని ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర బిజెపి అధ్యక్షురాలు, పార్లమెంటు సభ్యులు దగ్గుపాటి పురందరేశ్వరి అన్నారు. 2025- 2026 కేంద్ర బడ్జెట్ పై శుక్రవారం రోజున కరీంనగర్లోని వైశ్య భవన్లో మేధావులతో సదస్సుకు పురందరేశ్వరి ముఖ్యఅతిథిగా హాజరైమాట్లాడారు. అంతకుముందు కరీంనగర్లోని శ్వేతా హెూటల్లో బడ్జెట్ కేటాయింపుల అంశంపై మీడియాతో ఆమె మాట్లాడారు. ఇటీవల కేంద్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన బడ్జెట్ కేటాయింపుల పై తగిన అవగాహన కల్పించాలనే ఉద్దేశంతో పార్టీ ఆధ్వర్యంలో కార్యక్రమాలు జరుగుతున్నా యన్నారు. ప్రధానంగా బడ్జెట్లో అన్ని వర్గాల ప్రజలకు న్యాయం జరిగేలా కేటాయింపులు ఉన్నాయన్నారు. రక్షణ , విద్య, వైద్యం, వ్యవసాయం, స్కిల్ డెవలప్మెంట్ ల కు ఎంతో ప్రాధాన్యం ఇచ్చారని తెలిపారు. రక్షణ రంగానికి 6 లక్షల 80 వేల కోట్లు, హెూం మంత్రిత్వ శాఖకు రెండు లక్షల 33 వేల కోట్లు, వ్యవసాయ రంగానికి రెండు లక్షల 75 వేల కోట్లు , వైద్యానికి 96 వేల కోట్లు, విద్యకు 50 వేల కోట్లు ఇలా ప్రతి ఒక్క ప్రధాన రంగానికి అద్భుతమైన కేటాయింపులు ఈ బడ్జెట్ లో జరిగాయన్నారు. ముఖ్యంగా 12 లక్షల వరకు ఇన్కమ్ టాక్స్ లేదనే ప్రకటన కోట్లాదిమంది కి సంతోషాన్ని ఇచ్చిందన్నారు. గరీబి హటావో నినాదంతో దేశాన్ని దశాబ్దాలు ఏలిన కాంగ్రెస్ పేదరికాన్ని నిర్మూలించలేకపోయిందన్నారు. గత పదేళ్ల మోడీ ప్రభుత్వ పాలనలో సాధించిన అభివృద్ధి, సంస్కరణలతో దాదాపు 25 కోట్ల మంది పేదరికం నుండి బయటపడ్డారన్నారు. ప్రపంచవ్యాప్తంగా ఆర్థిక అభివృద్ధి మందగించిన భారత్ మెరుగైన పనితీరు సాధించిందన్నారు. బిజెపి ప్రభుత్వం ప్రజా సంక్షేమానికి పెద్ద పీట , అనేక సంక్షేమ కార్యక్రమాలు చేపడుతుందన్నారు. ఉచిత రేషన్ బియ్యం, గ్రామీణ ఉపాధి హామీ పనులునిధులతో డంపు యార్డ్ నిర్మాణాలు, సిసి రోడ్లు, డ్రైనేజీలు , స్వచ్ఛభార త్ ద్వారా గ్రామాల్లో మరుగుదొడ్ల నిర్మాణం , పల్లె ప్రకృతి వనాలు , ప్రతి గ్రామంలో వీధి దీపాలు, పంట నష్ట పరిహారం కింద పసల్ బీమా యోజన, మహిళలకు ప్రధానమంత్రి ఉజ్వల గ్యాస్ యోజన పథకం కింద ఉచిత గ్యాస్ కనెక్షన్లు , ప్రధానమంత్రి మాతృ వందన యువజన ద్వారా గర్భిణీ స్త్రీలకు సహాయం, దేశంలోని ప్రతి ఒక్కరికి బ్యాంక్ అకౌంట్ ను కల్పించాలనేఉద్దేశంతో జన్ ధన్ యోజన ( జీరో అకౌంట్స్) తీసుకువచ్చి , ప్రధానమంత్రి సురక్ష బీమా యోజన, జీవన్ జ్యోతి భీమా యోజన స్కీంలను అమలు చేస్తూ, నేరుగా ప్రతి సంక్షేమ ఫల మొత్తాన్ని బ్యాంకు ఖాతాలో జమ చేస్తుందన్నారు. అలాగే ఆడపిల్లల భవిష్యత్తు కోసం సుకన్య సమృద్ధి యోజన, పీఎం కిసాన్ సమ్మన్ నిధి యోజన, పీఎం కిసాన్ మన్ ధన్ యోజన బ్యాంకు ద్వారా 60 సంవత్సరాలు దాటిన వ్యవసాయ కూలీలకు పింఛన్ పొందే పథకాన్ని తీసుకువచ్చిం దన్నారు. ప్రధానమంత్రి గ్రామీణ సడక్ యోజన, సంసద్ ఆదర్శ గ్రామ యోజన , రాష్ట్రీయ గ్రామీణ అజీవక మిషన్, ప్రధాన మంత్రి కౌశల్ వికాస్ యోజన ద్వారా నిరుద్యోగులకు స్కిల్స్ కొరకు దేశవ్యాప్తంగా ఉచిత ట్రైనింగ్, ప్రధానమంత్రి ఆవాస్ యోజన పథకం ద్వారా ప్రతి ఒక్కరిఇంటి కల నెరవేర్చడం, ప్రధానమంత్రి ముద్ర యోజన , అటల్ పెన్షన్ యోజన , ప్రధానమంత్రి విశ్వకర్మ యోజన పథకంతో 18 కులాలు 14 చేతివృత్తుల వారికి లబ్ధి చేకూర్చే ప్రోగ్రాం విజయవంతంగా కొనసాగుతుందన్నారు. స్టార్టప్, మేకింగ్ ఇండియా ప్రోగ్రాం ద్వారా అంకుర పరిశ్రమలు, సర్వీస్ రంగాలకు తగిన ప్రోత్సాహం, నేషనల్ లవ్లీ స్టాక్ మిషన్ , నాన్ అగ్రికల్చర్ (డైరీ, కోళ్ల, ఫిష్ యూనిట్లకు 50 లక్షల సబ్సిడీ తో) కార్యక్రమాలు, రాష్ట్రీయ గోకుల్ మిషన్ పథకం ద్వారా స్వదేశీ ఆవుల రక్షణ, పాల ఉత్ప త్తుల పెంపుదల కొరకు ప్రభుత్వం పెద్ద ఎత్తున సబ్సిడీలు అందిస్తుంది అన్నారు.

## ప్రముఖ కవి గోస్కుల రమేష్‌కు ఘన సన్మానం



**జమ్మికుంట ఫిబ్రవరి 21 (నినాదం న్యూస్):** హనుమకొండలోని పింగిళి ప్రభుత్వ మహిళా కళాశాల (స్వయం ప్రతిపత్తి) తెలుగు విభాగం ఆధ్వర్యంలో శుక్రవారం మాతృభాషా దినోత్సవం, కవితారచన కార్యశాల నిర్వహించారు. ఈ కార్యక్రమానికి కళాశాల ఇంచార్జ్ ప్రిన్సిపాల్ డా. జి సుహాసిని అధ్యక్షత వహించి మాట్లాడుతూ తెలుగు భాష మధురమైన భాష అని, కవితారచన ద్వారా విద్యార్థులు తమ సృజనాత్మక శక్తిని వెలికి తీయడానికి ఉపయోగ పడుతుందని అన్నారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హుజురాబాద్ కు చెందిన ప్రముఖ కవి, కైతికాల సృష్టి కర్త గోస్కుల రమేష్ విచ్చేసి తెలుగు కవితా రచన ప్రాధాన్యతను, కవితా రచన మెళకువలను తెలియజేస్తూ తాను రాసిన అనేక కవితలను వివరించారు. విద్యార్థులకు నూతన కవితా ప్రక్రియ కైతికాల గురించి తెలియజేస్తూ కైతికాల లక్షణాలు వివరించారు. కార్యక్రమ నిర్వాహకులు, తెలుగు విభాగాధిపతి ఎస్.మధు కార్యక్రమం యొక్క ఉద్దేశ్యాన్ని, ప్రాముఖ్యతను తెలియజేస్తూ మాతృభాష దినోత్సవం రోజున తెలుగు కవితా రచన కార్యశాల నిర్వహించడం ఎంతో ఆనందాన్ని కలిగించిందని, కవితా రచన సృజనాత్మకత ప్రతిభను పెంపొందిస్తుందని అన్నారు. తెలుగు విభాగ అధ్యాపకులు మధు, లక్ష్మీకాంతం, రత్నమాల, సునీత సభలో శ్రావ్యంగా కవితలను వినిపించారు. ఈ కార్యక్రమంలో కళాశాల విద్యార్థుల చేత కవితలు రాయించారు. వారి చేత కవితా పఠనం చేయించారు. ప్రతిభ కనబరచిన విద్యార్థులకు బహుమతులు అందజేశారు. తదనంతరం కవి గోస్కుల రమేష్ ను శాలువా, పుష్పగుచ్ఛం, జ్ఞాపికతో ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో ఐక్యూ ఏసీ కోఆర్డినేటర్ డా. సురేష్ బాబు, అకడమిక్ కో ఆర్డినేటర్ డా. ఎం అరుణ, అధ్యాపకులు డా.లక్ష్మీ కాంతం, రామా రత్నమాల, డా.సునీత, మమత, రాజేశ్వరి, డా.సామ్యూల్, ప్రవీణ్ కుమార్, డా.సారంగపాణి, ప్రశాంతి, సుజాత, సువర్ణ, ఉదయశ్రీ, రాజిరెడ్డి, రాంరెడ్డి, రమేష్ కుమార్, మరియు భోధన, బోధనేతర సిబ్బంది, విద్యార్థులు పాల్గొన్నారు.

## విద్యవేత్తకు - వ్యాపార వేత్తకు పోటీ

- ఓటమి భయంతో సోషల్ మీడియాలో ప్రచారం
- నోట్ల కట్టలతో వస్తున్నవారికి ఓట్లతో బుద్ధి చెప్పండి
- కాంగ్రెస్ ఎమ్మెల్సీ అభ్యర్థి అల్ఫోర్స్ నరేందర్ రెడ్డి



**కరీంనగర్, ఫిబ్రవరి 21(నినాదం న్యూస్ ):** రానున్న ఎమ్మెల్సీ ఎన్నికల్లో విద్యావేత్తకు పారిశ్రామికవేత్త కు పోటీ నడుస్తుందని నోట్ల కట్టలతో వస్తున్న పారిశ్రామికవేత్తకు పట్టభద్రులంతా ఓట్లతో బుద్ధి చెప్పాలని కాంగ్రెస్ ఎమ్మెల్సీ అభ్యర్థి అల్ఫోర్స్ నరేందర్ రెడ్డి పిలుపునిచ్చారు.. శుక్రవారం ధర్మపురి పట్టణ కేంద్రంలో ప్రభుత్వ విప్ అడ్లూరు లక్ష్మణ్ కుమార్ ఆధ్వర్యంలో కాంగ్రెస్ శ్రేణులు, పట్టభద్రులతో ఆత్మీయ సమ్మేళనం జరిగింది.. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా ఐటీ పరిశ్రమల శాఖ మంత్రివర్యులు దుద్దిల్ల శ్రీధర్ బాబు ముఖ్య అతిథిగా హాజరయ్యారు.ఈ సందర్భంగా నరేందర్ రెడ్డి మాట్లాడుతూ గత 34 సంవత్సరాలుగా తన విద్యా సంస్థల్లో నాణ్యమైన క్రమశిక్షణతో కూడిన విద్యనాంధిస్తూ అన్ని వర్గాల ప్రజలతో సత్సంబంధాలు..కొనసాగిస్తున్నట్లు వెల్లడించారు. ఉద్యోగ నిరుద్యోగ పట్టభద్రుల సమస్యల పట్ల అవగాహన ఉన్న తనకు తనపై నమ్మకంతో కాంగ్రెస్ పార్టీ తన అభ్యర్థిత్వాన్ని ఖరారు చేసిందని.. అన్ని వర్గాల ప్రజలకు అందుబాటులో ఉండి సేవ చేసేందుకు తాను రాజకీయాల్లోకి వచ్చానని పేర్కొన్నారు.. తన ప్రత్యర్థులు ఓటమి భయంతో సోషల్ మీడియా ద్వారా కోట్లు వెచ్చించి తనపై విష ప్రచారం చేస్తున్నారని..అన్నారు.. తాను ఎమ్మెల్సీగా గెలిచి విద్యాసంస్థలు యూనివర్సిటీలు ఏర్పాటు చేస్తానని తన ప్రతిపక్షాలు తనపై అబద్ధాలు ప్రచారం చేస్తున్నారని ఉమ్మడి నాలుగు జిల్లాల పరిధిలో ఒక్క విద్య సంస్థ ను కూడా నెలకొల్పేది లేదని వెల్లడించారు.. నాలుగు జిల్లాల పరిధిలో నసుయ్ ఐ యూత్ కాంగ్రెస్, సోషల్ మీడియా చాలా చురుకుగా పనిచేస్తుందని ఇప్పటికే అన్ని వర్గాల ప్రజలు, వివిధ సంఘాలు మద్దతు ఇస్తున్నట్లు వెల్లడించారు.

## ప్రసన్న హరికృష్ణకు కరీంనగర్ ఉమ్మడి జిల్లా సంపూర్ణ మద్దతు



**కరీంనగర్, ఫిబ్రవరి 21(నినాదం న్యూస్ ):** నిరుద్యోగులకు, విద్యార్థులకు బలహీన వర్గాల ప్రజలకు ఉచిత సేవలు అందిస్తూ వారి హక్కుల కొరకు పోరాటం చేస్తున్న ఉమ్మడి కరీంనగర్, మెదక్ నిజామాబాద్, అదిలాబాద్ జిల్లాల పట్టభద్రుల ఎమ్మెల్సీ అభ్యర్థి డాక్టర్ పులి ప్రసన్న హరికృష్ణకు కరీంనగర్ జిల్లా గౌడ్ అఫీషియల్స్ అండ్ ప్రొఫెష నల్ అసోసియేషన్ (గోప) పక్షాన సంపూర్ణ మద్దతు ప్రకటిస్తున్నామని గోప కరీంనగర్ ఉమ్మడి జిల్లా నాయకులు బుర్ర జగదీశ్వర్ గౌడ్ అన్నారు.జిల్లా కేంద్రంలోని తమ స్వగృహంలో సమావేశం నిర్వహించి ప్రసన్న హరికృష్ణకు పూర్తి మద్దతు ప్రకటిస్తున్నట్లు తెలిపారు.నిరుద్యోగుల కోసం19 సంవత్సరాల ఉద్యోగ జీవితాన్ని తృణప్రాయంగా వదిలిన ఘనత ప్రసన్న హరికృష్ణది అన్నారు. ఉద్యోగం సంపాదించిన 2008 నుండే ఆయన సంపాదించిన జీతంలో 30 శాతం నిరుద్యోగులకు,ఉద్యోగులకు ఉచిత పుస్తకాల పంపిణీచేస్తూ ఉదార గుణాన్ని చాటారన్నారు.దాదాపు విన్నర్స్ పబ్లికేషన్స్ ద్వారా 30 వేల మంది నిరుద్యో గులకు గ్రూప్ వన్,టు,త్రీ, ఫోర్,ఎస్సై, కానిస్టేబుల్ జూనియర్ లెక్చరర్లుగా తీర్చిదిద్దిన ఘనత ఆయనదని కొనియాడారు.పట్ట బద్రుల సమస్యలు తెలిసిన బీసీ ముద్దుబిడ్డ అని,ఎలాంటి లాభాపేక్షను ఆశించకుం డా నిరుద్యోగుల కోసం తన జీవితాన్ని అంకితం చేసిన ప్రసన్న హరికృష్ణకు సీరియల్ నెంబర్ 3 పై మొదటి ప్రాధాన్య త ఓటు వేసి అత్యధిక మెజారిటీ తో గెలిపించి శాసన మండలికి పంపించాలని విజ్ఞప్తి చేశారు.

## పారమిత స్కూల్‌లో శ్రీ మాత జన్మదిన వేడుకలు



**కరీంనగర్, ఫిబ్రవరి 21(నినాదం న్యూస్ ):** అరవిందో సొసైటీ , కరీంనగర్ సెంటర్ ఆధ్వర్యంలో ఘనంగా శ్రీ మాత జన్మ దిన వేడుకలు. పారమిత హెరిటేజ్ స్కూల్ పద్మనగర్ , కరీంనగర్ శ్రీ మాత జన్మ దిన వేడుకలు ఘనంగా జరిగాయి. అనంతరం కార్యక్రమం లో ముఖ్య అతిథి గా పాల్గొన్న పారమిత విద్యా సంస్థల ఛైర్మెన్ ఇ.ప్రసాద రావు మాట్లాడుతూ,మదర్ అని పిలువబడిన మిర్రా అల్ఫాస్సా 21 ఫిబ్రవరి 1878 నాడు ప్యారిస్ లో జన్మించింది. 1914లో ఆమె భారతదేశంలోని పాండిచ్చేరి వచ్చి అరబిందోను దర్శించింది. అరబిందోను ఆమె గొప్ప ఆధ్యాత్మిక గురువుగా స్వీకరించింది. అరబిందో అనుచరురాలు అయ్యింది . అరబిందో ఆమెను తనతో సమానమైన యోగ స్థాయిని కలిగి ఉన్నట్లు భావించాడు. ఆమె అరబిందో ఆశ్రమాన్ని నిర్వహించి అభివృద్ధి చేసింది. 1943లో, ఆమె ఆశ్రమంలో ఒక పాఠశాలను ప్రారంభించింది, 1968లో మానవ ఐక్యత, పరిణామానికి అంకితమైన ప్రయోగాత్మక టౌన్షిప్ అయిన ఆరోవిల్‌ను స్థాపించింది. ఆమె అరవిందో సమగ్ర యోగా గురించి తెలిపింది.

### లయన్స్ ఇంటర్నేషనల్ ఆధ్వర్యంలో
## ఉచిత అల్పాహార వితరణ




**కరీంనగర్, ఫిబ్రవరి 21(నినాదం న్యూస్ ):** లయన్స్ ఇంటర్నేషనల్ జిల్లా 320 ఆధ్వర్యంలో మీల్స్ ఆన్ వీల్స్ ద్వారా సందర్భము బొక్కల మనీషా, లయన్ చింతల కిషన్ పటేల్, లయన్స్ క్లబ్ ఆఫ్ కరీంనగర్ బొమ్మకల్ పుట్టిన రోజు సందర్భంగా కరీంనగర్ ప్రభుత్వ ఆసుపత్రి ప్రాంగణంలో 200 మందికి పైగా అవసరార్థులకు అల్పాహార వితరణ చేయడము జరిగినది మరియు బొమ్మకల్ సెంట్రల్ లైటింగ్ ఇటుక బట్టీల వద్ద వలస కూలీలకు అన్న ప్రసాద వితరణ కార్యక్రమం చేపట్టడం జరిగినది ఈ కార్యక్రమంలో చింతల కిషన్ పటేల్ జోన్ చైర్ పర్సన్, కామిరెడ్డి నరసింహారెడ్డి, బట్టు రాజేందర్, మాసినెని చక్రధర్, లయన్స్ క్లబ్ ఆఫ్ కరీంనగర్ బొమ్మకల్ రావి కంటి కృష్ణ కిషోర్, మంద విష్ణువర్ధన్, కోంజర్ల నవీన్ కుమార్, బద్దం మల్లారెడ్డి, జీవి లక్ష్మీనారాయణ, చింతల శివాని, సుమన్ పటేల్ పాల్గొన్నారు.

## టీఎన్జీవోల సమస్యలకు సానుకూలంగా స్పందించిన సీఎం
### -ఎంప్లాయిస్ జేఏసీ చైర్మన్ మారం జగదీశ్వర్



**కరీంనగర్, ఫిబ్రవరి 21(నినాదం న్యూస్):** కరీంనగర్ జిల్లా టీఎన్జీవోల సంఘ భవనానికి టీఎన్జీవోల కేంద్ర సంఘం రాష్ట్ర అధ్యక్షులు ఎంప్లాయిస్ జేఏసీ చైర్మన్ మారం జగదీశ్వర్ విచ్చేయడం జరిగింది ఈ సందర్భంగా టిఎన్జీవోల జిల్లా అధ్యక్షులు దారం శ్రీనివాస్ రెడ్డి కార్యదర్శి సంగెం లక్ష్మణ్ రావు వారిని హృదయ పుర్వకంగా స్వాగతించడం జరిగింది. ఈ కార్యక్రమంలో మారం జగదీశ్వర్ మాట్లాడుతూ, ఇటీవల తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ని మర్యాదపూర్వకంగా కలిసిన సందర్భంలో ఉద్యోగులకు ఉన్నటువంటి సమస్యలను ముఖ్యమంత్రి దృష్టికి తీసుకు వెళ్లడం జరిగిందని అట్టి సమస్యలకు ముఖ్యమంత్రి సానుకూలంగా స్పందించి ప్రతి సమస్యకు తాను ముందుండి పరిష్కరించే విధంగా చూస్తానని హామీ ఇవ్వడం జరిగింది ఇట్టి సందర్భంలో రాబోయే రోజుల్లో తెలంగాణ ఎన్జీవోల సంఘం 80వ సంవత్సర వేడుకలను హైదరాబాదులోని ఎల్బి స్టేడియంలో ఘనంగా నిర్వహించడం జరుగుతుందని అట్టి కార్యక్రమానికి ముఖ్యమంత్రి ని ముఖ్య అతిథిగా హాజరవలని కోరడం జరిగింది అదేవిధంగా హాస్టల్ వెల్ఫేర్ అసోసియేషన్ ఉద్యోగులకు సంబంధించి సమస్యలను , పెండింగ్ బిల్లుల సమస్యలను ఉద్యోగులకు రావలసిన డిఏలను . అదేవిధంగా ఆర్థికపరమైన సమస్యలను ఆర్థికేతర సమస్యలను ముఖ్యమంత్రి కి దృష్టికి తీసుకువెళ్లడం జరిగిందిని ఈ క్రమంలో ముఖ్యమంత్రి మాట్లాడుతూ, రాబోయే ఏప్రిల్ లోగా పెండింగ్ బిల్లులను 2 డీఏలను చెల్లిస్తానని. అదేవిధంగా ఇతర సమస్యలను కూడా పరిష్కరిస్తామని హామీ ఇవ్వడం జరిగింది అదేవిధంగా చాలా రోజుల నుండి మున్సిపల్ టాక్స్ కు సంబంధించి టీఎన్జీవోల సర్వీసెస్ అసోసియేషన్లకు మున్సిపల్ సిబ్బంది మున్సిపల్ టాక్స్ వేస్తున్నారని అట్టి సమస్యను ముఖ్యమంత్రి దృష్టికి తీసుకువెళ్లడం జరిగింది ఈ సందర్భంగా ముఖ్యమంత్రి మున్సిపల్ శాఖ అధికారులకు టాక్సును మాఫీ చేసే విధంగా సంబంధిత అధికారులకు ఆదేశిస్తానని హామీ ఇవ్వడం జరిగింది ప్రభుత్వ ఉద్యోగులు ప్రభుత్వము వేరు కాదని ప్రజలకు ఇవ్వాల్సినటువంటి సంక్షేమ పథకాలను చేరవేసే క్రమంలో ఇరువురి సహాయ సహకారాలు చాలా అవసరమని పేర్కొన్నారు.

# రోజుకో పియర్ సమస్యలన్నీ పరార్

ఈ చిన్ని పండు వల్ల ఆరోగ్య ప్రయోజనాలు బోలెడు..



పియర్ ఫ్రూట్.. రుచిలో ఎంతో అద్భుతంగా ఉండే.. ఈ పండు ఆరోగ్యానికి కూడా దివ్యౌషధంగా పనిచేస్తుందని పోషకాహార నిపుణులు చెబుతున్నారు. ఇది అనేక రకాల వ్యాధుల నుండి రక్షిస్తుంది. ఇందులో విటమిన్ సి, కార్బోహైడ్రేట్, ఫైబర్, కాపర్, జింక్, పొటాషియం, కాల్షియం మొదలైన పోషకాలు పియర్‌ఫ్రూట్‌లో పుష్కలంగా ఉన్నాయి. పియర్ ఫ్రూట్‌గా లేదంటే, జ్యూస్ కూడా తీసుకోచ్చునని చెబుతున్నారు. ఫైబర్ అధికంగా ఉండే పియర్ తీసుకోవడం వల్ల బరువు అదుపులో ఉంటుంది. బేరిని రోజూ తీసుకుంటే ఆరోగ్యానికి ఎంత మేలు చేస్తుందో తెలుసుకుందాం. పియర్స్‌లో రాగి సమృద్ధిగా ఉంటుంది. ఇది థైరాయిడ్‌ను నియంత్రించడంలో సహాయపడుతుంది. ఇందులోని పోషకాలు థైరాయిడ్ రోగులకు మేలు చేస్తాయి.

విటమిన్-B3, విటమిన్-B6 బేరిలో తగినంత పరిమాణంలో ఉంటాయి. ఇది మెదడు అభివృద్ధికి సహాయపడుతుంది. పియర్ పండు మలబద్ధకం, మధుమేహం సమస్యలకు దివ్యౌషధంగా పనిచేస్తుందని పోషకాహార నిపుణులు చెబుతున్నారు. ఇది చర్మం, జుట్టుకు కూడా చాలా ఉపయోగకరంగా ఉంటుంది. పియర్‌లో పొటాషియం పుష్కలంగా ఉంటుంది. ఇందులో ఫైబర్ కూడా పుష్కలంగా ఉంటుంది. ఇది అధిక రక్తపోటును నియంత్రించడంలో సహాయపడుతుంది. ఒక పియర్‌లో 6 గ్రాముల ఫైబర్ ఉంటుంది. ఇది మీ రోజువారీ అవసరంలో 21 శాతం. పియర్‌లో పెక్టిన్ పుష్కలంగా ఉంటుంది. ఇది కడుపు ఆరోగ్యాన్ని మెరుగుపరుస్తుంది. ఈ పండు మలబద్ధకం నుండి ఉపశమనం కలిగిస్తుంది. పియర్ యొక్క తొక్కలో ఫైబర్ పుష్కలంగా ఉంటుంది. కాబట్టి ఈ పండును పొట్టు తీయకుండా తినడం మంచిది. పియర్‌ఫ్రూట్‌ని క్రమం తప్పకుండా తీసుకోవడం వల్ల మెదడు ఆరోగ్యంగా ఉంటుంది. ఇందులో ఫైబర్, ప్రొటీన్లు పుష్కలంగా ఉంటాయి. బరువు తగ్గాలనుకునే వారు క్రమం తప్పకుండా రోజువారీ ఆహారంలో చేర్చుకోవటం వల్ల మంచి ఫలితం ఉంటుందని చెబుతున్నారు.

# బొప్పాయితో బోలెడు ప్రయోజనాలు

**బొప్పాయి ప్రయోజనాలు:**

షుగర్‌ని నియంత్రించడం నుండి బరువు తగ్గడం వరకు, ఉదయాన్నే ఖాళీ కడుపుతో బొప్పాయి తినడం వల్ల అనేక ప్రయోజనాలను పొందవచ్చు. బొప్పాయి చాలా రుచికరమైన పండు. ఇందులో అనేక విటమిన్లు, ఖనిజాలు ఉంటాయి. ఇందులో ఉండే పాపిన్ అనే ఎంజైమ్ ఆరోగ్యానికి ఎంతో మేలు చేస్తుంది. అందువల్ల, బొప్పాయిని ఉదయాన్నే ఖాళీ కడుపుతో తినడం వల్ల అనేక ప్రయోజనాలు లభిస్తాయి. బొప్పాయిలో పపైన్ ఉంటుంది. ఇది జీర్ణక్రియను మెరుగుపరుస్తుంది. ఈ ఎంజైమ్ ప్రోటీన్లను జీర్ణం చేయడంలో సహాయపడుతుంది. బొప్పాయి సహజమైన భేదిమందు కూడా. ఇది మలబద్ధకం నుండి ఉపశమనాన్ని అందించడంలో కూడా సహాయపడుతుంది. అందువల్ల, ఉదయం ఖాళీ కడుపుతో దీన్ని తినడం వల్ల ప్రేగుల కదలిక మెరుగుపడుతుంది. ఉబ్బరం సమస్యను నివారిస్తుంది.బొప్పాయిలో యాంటీ-ఆక్సిడెంట్లు పుష్కలంగా ఉంటాయి. ఇది శరీరంలో ఫ్రీ రాడికల్స్ డ్యామేజ్‌ని తగ్గిస్తుంది. దీని వల్ల అనేక ఆరోగ్య సమస్యలు తలెత్తుతాయి. ఇది కెరోటినాయిడ్స్ వంటి యాంటీ-ఆక్సిడెంట్లను కలిగి ఉంటుంది. ఇది ఆక్సీకరణ ఒత్తిడిని తగ్గించడంలో సహాయపడుతుంది. అనేక వ్యాధులను నివారిస్తుంది.



**గుండెకు ప్రయోజనకరం:** బొప్పాయిలో విటమిన్ సి, యాంటీ-ఆక్సిడెంట్లు పుష్కలంగా ఉంటాయి. ఇది మంచి కొలెస్ట్రాల్ స్థాయిని పెంచుతుంది. వాపును తగ్గించడంలో సహాయపడుతుంది. తద్వారా గుండె జబ్బుల ప్రమాదాన్ని తగ్గిస్తుంది. అందువల్ల, బొప్పాయి తినడం ఆరోగ్యకరమైన గుండెకు చాలా ఉపయోగకరంగా ఉంటుంది.


**చర్మాన్ని ఆరోగ్యంగా ఉంచుతుంది:**

బొప్పాయిలో లైకోపీన్, విటమిన్ సి ఉన్నాయి. ఇది ఫ్రీ రాడికల్స్ డ్యామేజ్‌ని తగ్గిస్తుంది. అకాల వృద్ధాప్యాన్ని నివారిస్తుంది. డార్క్ స్పాట్స్‌తో పాటు ముడతలు, ఫైన్ లైన్‌లను తగ్గించడంలో కూడా ఇది చాలా సహాయపడుతుంది. ఫలితంగా మెరిసే, ఆరోగ్యకరమైన చర్మం ఏర్పడుతుంది.

**రక్తంలో చక్కెరను నియంత్రిస్తుంది:** ప్పాయిలో ఉండే ఫైబర్ బ్లడ్ షుగర్ నియంత్రణలో సహాయపడుతుంది . ఇది ఇన్సులిన్ సెన్సిటివిటీని పెంచుతుంది, ఇది రక్తంలో చక్కెరను నియంత్రించడంలో చాలా సహాయపడుతుంది.

**కడుపు నిండుగా ఉంటుంది:** బొప్పాయిలో ఫైబర్ ఉంటుంది. ఇది చాలా కాలం పాటు కడుపు నిండుగా ఉంచుతుంది. దీని కారణంగా, అతిగా తినాలనే కోరిక ఉండదు. బరువు పెరగడం లేదా ఉబ్బరం వంటి సమస్యలను నివారించడంలో కూడా ఇది సహాయపడుతుంది.

బొప్పాయిలో యాంటీ-ఆక్సిడెంట్లు పుష్కలంగా ఉంటాయి. ఇది శరీరంలో ఫ్రీ రాడికల్స్ డ్యామేజ్‌ని తగ్గిస్తుంది. దీని వల్ల అనేక ఆరోగ్య సమస్యలు తలెత్తుతాయి. ఇది కెరోటినాయిడ్స్ వంటి యాంటీ-ఆక్సిడెంట్లను కలిగి ఉంటుంది. ఇది ఆక్సీకరణ ఒత్తిడిని తగ్గించడంలో సహాయపడుతుంది. తద్వారా అనేక వ్యాధులను నివారిస్తుంది. అకాల వృద్ధాప్యాన్ని నివారిస్తుంది. డార్క్ స్పాట్స్‌తో పాటు ముడతలు, ఫైన్ లైన్‌లను తగ్గించడంలో కూడా ఇది చాలా సహాయపడుతుంది.



## మార్కెట్




## స్టాక్ మార్కెట్లకు
# మళ్లీ నష్టాలే

గురువారం అమెరికా మార్కెట్లు నష్టాలతో ముగిశాయి. ఆ ప్రభావం దేశీయ సూచీలపై పడింది. ఉదయం ఫ్లాట్‌గా మొదలైన సూచీలు ఆద్యంతం నష్టాల్లోనే కదలాడాయి. ముఖ్యంగా ఆటోమొబైల్ రంగం సూచీల పతనానికి కారణమైంది. ఉదయం ఫ్లాట్‌గా మొదలైన సూచీలు క్రమంగా నష్టాల్లోకి జారుకుని ఏ దశలోనూ కోలుకోలేదు. చివరకు నష్టాలతోనే రోజును ముగించాయి. సెన్సెక్స్ 400 పాయింట్లకు పైగా కోల్పోయింది. నిఫ్టీ మళ్లీ 22, 800 దిగువకు పడిపోయింది. గురువారం ముగింపు (75, 735)తో పోల్చుకుంటే శుక్రవారం ఉదయం 100 పాయింట్లకు పైగా నష్టంతో రోజును ప్రారంభించిన సెన్సెక్స్ ఆ తర్వాత మరింతగా నష్టాల్లోకి జారుకుంది. మధ్యాహ్నం తర్వాత ఆ నష్టాలు మరింత పెరిగాయి. ఒకదశలో సెన్సెక్స్ 600 పాయింట్లకు పైగా కోల్పోయి 75, 112 వద్ద ఇంట్రాడే కనిష్టానికి చేరుకుంది. చివరకు 424 పాయింట్ల నష్టంతో 75, 311 వద్ద రోజును ముగించింది. మరో వైపు నిఫ్టీ కూడా సెన్సెక్స్ బాటలోనే కదలాడింది. చివరకు 117 పాయింట్ల నష్టంతో 22, 795 వద్ద స్థిరపడింది. సెన్సెక్స్‌లో జేఎస్‌డబ్ల్యూ ఎనర్జీ, ఎల్ అండ్ టీ టెక్నాలజీస్, నాల్కో, పీబీ ఫిన్‌టెక్ షేర్లు లాభాలను ఆర్జించాయి. సయంట్, ఎమ్ అండ్ ఎమ్, గోద్రేజ్ ప్రాపర్టీస్, బయోకాన్ షేర్లు నష్టాలను చవిచూశాయి. కాగా, భారీ నష్టాలను చవిచూస్తున్న స్మాల్, మిడ్ క్యాప్ ఇండెక్స్‌లు గురువారం కూడా నష్టపోయింది. నిఫ్టీ మిడ్ క్యాప్ ఇండెక్స్ ఏకంగా 677 పాయింట్లు కోల్పోయింది. బ్యాంక్ నిఫ్టీ 353 పాయింట్ల నష్టంతో రోజును ముగించింది. డాలర్‌తో పోల్చుకుంటే రూపాయి మారకం విలువ 86.71గా ఉంది.

# ప్రజా సేవే మాకు పరమావధి

## తెలంగాణలో 10 కొత్త శాఖలను ప్రారంభించిన ఎస్‌బిఐ

### ఆయా ప్రాంతాల్లో వినియోగదారులకు మరింత చేరువైన సేవలు - ఎస్‌బిఐ చైర్మన్ చల్లా శ్రీనివాసులు శెట్టి

**హైదరాబాద్, (నినాదం):**

టే బ్యాంక్ ఆఫ్ ఇండియా (ఎస్‌బిఐ) తన విస్తరణ ప్రణాళికలో భాగంగా తెలంగాణ రాష్ట్రంలో మరో పది శాఖలను ఫిబ్రవరి 21 శుక్రవారం, ప్రారంభించింది. ఎస్‌బిఐ ఛైర్మన్ చల్లా శ్రీనివాసులు శెట్టి, చీఫ్ జనరల్ మేనేజర్ రాజేష్ కుమార్ సమక్షంలో ఈ శాఖల ప్రారంభోత్సవం వర్చువల్ విధానంలో జరిగింది. ఈ కొత్త శాఖలు ఆలంపూర్ ఎక్స్ రోడ్, చిన్నాంబవి, రాఘవేంద్ర కాలనీ (కొండాపూర్), నియోపోలిస్, కిష్టారెడ్డిపేట్ (పటాన్‌చెరు), ఖాజాగూడ, ఉస్మాన్ నగర్, కంగ్టి (నారాయణ్‌ఖేడ్), సుచిత్ర సర్కిల్ (కుత్బుల్లాపూర్), నందిపేట్ లలో ప్రారంభించబడ్డాయి. ఈ పది శాఖలలో ఐదు గ్రామీణ ప్రాంతాలలో, మిగిలిన ఐదు పట్టణ ప్రాంతాలలో ఉన్నాయి. ఈ కొత్త శాఖలతో తెలంగాణలో ఎస్‌బిఐ శాఖల సంఖ్య 1206 కి చేరుకుంది. బ్యాంకింగ్ సేవలు అందుబాటులో లేని ప్రాంతాలలో బ్యాంకింగ్ సేవలను అందుబాటులోకి తీసుకురావడం, అభివృద్ధి చెందుతున్న పట్టణ ప్రాంతాలలో ప్రజల పెరుగుతున్న బ్యాంకింగ్ అవసరాలను తీర్చడం ఈ విస్తరణ లక్ష్యంగా ఎస్బీఐ తెలిపింది.ఈ సందర్భంగా ఎస్బీఐ ఛైర్మన్ శెట్టి మాట్లాడుతూ, కస్టమర్లే తమకు ప్రధానమని, బ్యాంకు సిబ్బంది "కస్టమర్ సంతృప్తి, వ్యాపార వృద్ధి, స్థిరమైన వృద్ధి, ఉద్యోగి సంతృప్తి" అనే నాలుగు సూత్రాలపై దృష్టి పెట్టి పని చేయాలని సూచించారు. ఎక్కువ మంది కస్టమర్లను చేరుకోవడానికి, అత్యున్నత స్థాయి సేవలను అందించడానికి ఎస్‌బీఐ కట్టుబడి ఉందని ఆయన అన్నారు. ఈ కొత్త శాఖలు ఎస్‌బీఐ విస్తరణకు, సేవలు అందరికీ అందుబాటులో ఉంచాలనే నిబద్ధతకు నిదర్శనమని ఆయన పేర్కొన్నారు."ఇది భారతదేశ దశాబ్దం అయితే, ఇది ఎస్‌బిఐ దశాబ్దం కూడా" అని ఆయన అన్నారు. భారతదేశం ప్రపంచ వేదికపై ఎదుగుతున్న తరుణంలో ఎస్‌బీఐ కీలక పాత్ర పోషిస్తుందని ఆయన అన్నారు. రాబోయే దశాబ్దం భారతదేశానికి మరియు ఎస్‌బీఐకి పరివర్తనాత్మక కాలం అవుతుందని, దేశ ఆర్థిక భవిష్యత్తును రూపొందించడంలో ఎస్‌బీఐ కేంద్ర పాత్ర పోషిస్తుందని ఆయన తెలిపారు. ఉద్యోగులందరూ ఉత్తమ బ్యాంకుగా, అత్యంత విలువైన బ్యాంకుగా నిలబడాలని ఆయన సూచించారు. స్థిరత్వం, సాంకేతిక పరిజ్ఞానాన్ని ఉపయోగించి ఉత్పాదకత, స్థితిస్థాపకత అనే మూడు స్తంభాలు భారత దేశంలో ఉత్తమ బ్యాంకుగా ఎదగడానికి మార్గనిర్దేశం చేస్తాయని శెట్టి అన్నారు.దేశ ఆర్థిక వ్యవస్థను బలోపేతం చేయడంలో ఎస్‌బీఐ కీలక పాత్ర పోషిస్తోందని, "ప్రపంచంలోని అత్యంత విశ్వసనీయ బ్యాంకుల" జాబితాలో నాల్గవ స్థానంలో ఉందని,



గ్లోబల్ ఫైనాన్స్ మ్యాగజైన్ ద్వారా "2024 సంవత్సరానికి భారతదేశపు ఉత్తమ బ్యాంక్"గా, పెద్ద సంస్థలలో "హెచ్‌ఆర్ లీడర్ ఆఫ్ ది ఇయర్"గా గుర్తింపబడిందని, ఈటీ హ్యూమన్ క్యాపిటల్ అవార్డ్స్‌లో "బిజినెస్ కంటిన్యూటీలో నైపుణ్యం" సాధించిందని ఆయన అన్నారు. ప్రపంచంలోని టాప్ 10 బ్యాంక్‌లలో ఒకటిగా ఉండాలనే లక్ష్యాన్ని సాధించడానికి కృషి చేస్తున్నామని ఆయన తెలిపారు.

# 2047 నాటికి అధిక ఆదాయ దేశంగా భారత్

వచ్చే 22 ఏళ్లలో (2047 నాటికి) భారత్ అధిక ఆదాయం కలిగిన దేశంగా అవతరించనుందని, జీడీపీ 23-35 లక్షల కోట్ల డాలర్లకు చేరుకోనుందని బెయిన్ అండ్ కో, నాస్కామ్ సంయుక్తంగా గురువారం విడుదల చేసిన నివేదిక అంచనా వేసింది. భారత సేవల రంగమే వృద్ధికి ప్రధాన చోదకం కానుందని నివేదికలో పేర్కొంది. మరిన్ని ముఖ్యాంశాలు.. 2047 నాటికి భారత జీడీపీలో సేవల రంగం వాటా 60 శాతానికి పెరగనుంది. మాన్యుఫాక్చరింగ్ రంగం 32 శాతం వాటా కలిగి ఉండనుంది. ఈ రెండూ ఆర్థిక వృద్ధిలో కీలక పాత్ర పోషించనున్నాయి. ముమ్ముందు దశాబ్దాల్లో దాదాపు 20 కోట్ల ఉద్యోగాల కల్పన జరగవచ్చు. అధికాదాయం పంచే ఆధునిక ఉద్యోగాల కల్పన ద్వారా ఆర్థికంగా బలపడే వినూత్న అవకాశం భారత్ కలిగి ఉంది. రంగాల వారీగా సాంకేతిక పురోగతి ప్రణాళికలు ఈ పరివర్తనంలో కీలక పాత్ర పోషించగలవు. కృత్రిమ మేధ (ఏఐ) ఆధారిత చిప్ డిజైన్, మాన్యుఫ్యాక్చరింగ్‌లో పూర్తి స్థాయి యాంత్రీకరణ, విడిభాగాల తయారీ, డిజైన్‌తో తిరోగమన అనుసంధానం ద్వారా ధరలో పోటీ సామర్థ్యం, ఆవిష్కరణల సామర్థ్యాన్ని పెంచనుంది. దాంతో ఆ రంగ ఎగుమతి వాటా 24 శాతం నుంచి 2047 నాటికి 45-50శాతానికి పెంచుకునే వీలుంటుంది. అలాగే, జీడీపీలో ఈ రంగం వాటా 3 శాతం నుంచి 8-10 శాతానికి చేరుకోవచ్చు. 2023 నాటికి దేశంలో ఉత్పత్తయ్యే మొత్తం విద్యుత్‌లో పునరుత్పాదక ఇంధన రంగం వాటా 24 శాతంగా ఉండగా.. 2047 నాటికి 70 శాతానికి చేరుకోవచ్చు. ఐసీఈ మార్కెట్లో వాటా పెంచుకోవడంతో పాటు ఈవీలకు మారడం ద్వారా వాహన విడిభాగాల ఎగుమతుల రంగం 2047 నాటికి 20,000-25,000 కోట్ల స్థాయికి చేరుకోవచ్చు. ఎలక్ట్రానిక్స్, ఎనర్జీ, రసాయనాలు, ఆటోమోటివ్, సర్వీసెస్ రంగాలు వ్యూహాత్మక వృద్ధి చోదకాలుగా పని చేయనున్నాయి. పెరుగుతున్న ఆదాయాలు, నిపుణులతో పాటు మెరుగవుతున్న మౌలిక వసతులు ఆర్థిక వృద్ధికి దోహదపడనున్నాయి. భారత ఆర్థిక వ్యవస్థకు కొన్ని సవాళ్లున్నాయి. 2030 నాటికి నిపుణుల కొరత 5 కోట్లకు పెరగవచ్చని అంచనా. ఈ నేపథ్యంలో సైన్స్, టెక్నాలజీ, ఇంజనీరింగ్, మేథమెటిక్స్ (ఎస్‌టీఈఎం) విద్యను మరింత మెరుగుపరచడంతో పాటు నైపుణ్యాభివృద్ధి కార్యక్రమాలపై దృష్టిపెట్టాల్సిన అవసరం ఉంది. స్థానికంగా తయారీ సహా కీలక విడిభాగాల ఉత్పత్తి, డిజైనింగ్‌కు మరింత ప్రాధాన్యమివ్వాలి. తద్వారా విడిభాగాల కోసం దిగుమతులపై ఆధారం తగ్గుతుంది. ఏఐలో ప్రభుత్వ, ప్రైవేట్ భాగస్వామ్యం, హరిత ఇంధనం, ఇతర కీలక



రంగాలు, ఆర్ అండ్ డీలో పెట్టుబడుల పెంపు దేశీయంగా ఆవిష్కరణలకు దోహదపడటంతో పాటు అంతర్జాతీయ సరఫరా వ్యవస్థపై ఆధారపడటాన్ని తగ్గించుకోగలుగుతాం. మౌలిక వసతుల పెంపు, నైపుణ్య కొరతను తగ్గించుకోవడంతో పాటు అంతర్జాతీయ భాగస్వామ్యాలు, సాంకేతికత ద్వారా ఆవిష్కరణలను వేగవంతం చేయడంపైనే భారత ఆర్థిక వృద్ధి ఆధారపడి ఉంది. డిజిటల్, రవాణ మౌలిక సదుపాయాల్లో పెట్టుబడులు, దేశీయంగా తయారీ పెంపు, భాగస్వామ్యాల ద్వారా పరిశోధన, అభివృద్ధి కార్యక్రమాల ద్వారా భవిష్యత్ టెక్నాలజీలు, ప్రపంచ వాణిజ్యంలో భారత్‌ను అగ్రగామిగా నిలబెట్టవచ్చని నాస్కామ్ సీనియర్ వైస్ ప్రెసిడెంట్ సంగీత గుప్తా అన్నారు. బహుముఖ, సాంకేతిక విధానం ద్వారా సమ్మిళిత, సుస్థిర వృద్ధికి బాటలు వేయవచ్చన్నారు.



# ఇందులో ఇన్వెస్ట్ చేస్తే లక్షాధికారి కావచ్చు..!

లక్షాధికారులు కావాలని అందరికి ఉంటుంది. కానీ కొందరికి మాత్రమే సాధ్యమవుతుంది. మీరు నెలనెల కొంత ఇన్వెస్ట్‌మెంట్ చేస్తే మెచ్యూరిటీ సమయంలో లక్షల రూపాయలు సంపాదించవచ్చు. మంచి రాబడి పొందేందుకు రకరకాల పథకాలు అందుబాటులో ఉన్నాయి. మీరు సిస్టమాటిక్ ఇన్వెస్ట్‌మెంట్ ప్లాన్‌ను ఎంచుకుని.. మ్యూచువల్ ఫండ్లలో పెట్టుబడి పెట్టడం మంచి ఎంపిక కావచ్చు. మీ దగ్గర పెద్దగా డబ్బు లేకపోయినా, ప్రతి నెలా కొద్ది మొత్తంలో పెట్టుబడి పెట్టడం ప్రారంభించవచ్చు. దీని కోసం మీరు సిస్టమాటిక్ ఇన్వెస్ట్‌మెంట్ ప్లాన్ ద్వారా పెట్టుబడి పెట్టాలి. నెలవారీ సిప్‌తో మీరు మీ ఆర్థిక లక్ష్యాలను చేరుకోవచ్చు. ఈ డబ్బుతో మీరు కొన్ని సంవత్సరాలలో లక్షాధికారి కావచ్చు. మ్యూచువల్ ఫండ్ పెట్టుబడులలో రాబడికి ఎటువంటి పరిమితి లేదు. అయితే సగటున 12.5 శాతం రాబడి ఆధారంగా సిప్ గణనను మీరు అర్థం చేసుకోవచ్చు. అప్‌స్టాక్స్ సిప్ లెక్కింపు ప్రకారం.. ఒక పెట్టుబడిదారుడు SIPలో 15 సంవత్సరాల పాటు నెలకు రూ. 19,000 పెట్టుబడి పెడితే, అతను మెచ్యూరిటీ సమయానికి లక్షాధికారి అవుతాడు. నెలకు రూ.19,000 చొప్పున 15 సంవత్సరాలలో మొత్తం రూ.34,20,000 పెట్టుబడి అవుతుంది. అదే మొత్తంపై 12.5 శాతం వడ్డీ రేటుతో 66,38,880 రూపాయలు. ఈ మొత్తాన్ని కలిపితే 15 సంవత్సరాలలో మొత్తం రాబడి రూ. 1,00,58,8 అవుతుంది. కావాలనుకుంటే మ్యూచువల్ ఫండ్లు ఒకేసారి పెట్టుబడి పెట్టవచ్చు. ఇక్కడ ప్రజలు సిస్టమాటిక్ ఇన్వెస్ట్‌మెంట్ ప్లాన్‌ల ద్వారా పెట్టుబడి పెట్టే లేదా ఒకేసారి పెట్టుబడులు పెట్టే అవకాశం ఉంది. రెండింటికీ వాటి స్వంత ప్రాముఖ్యతను కలిగి ఉంటాయి. అయితే మ్యూచువల్ ఫండ్స్‌లో పెట్టుబడి పెట్టే వారు ముందుగా ఫండ్స్ నిపుణుల సలహాలు, సూచనలు తెలుసుకొని ఇన్వెస్ట్ చేయడం మంచిదని సూచిస్తున్నాము.

## ఎమ్మెల్సీ ఎన్నికల్లో అదే స్ఫూర్తితో పనిచేయాలి

- తెలంగాణాలో అధికారంలోకి వస్తాం
- కేంద్రహెూంశాఖ సహాయమంత్రి బండి సంజయ్





**పెద్దపల్లి, ఫిబ్రవరి21(నినాదం) :** ఎమ్మెల్సీ ఎన్నికల్లో బీజేపీ బలపర్చిన మూడు ఎమ్మెల్సీ అభ్యర్తులే గెలువడం ఖాయమని కేంద్ర హెూంశాఖ సహాయమంత్రి బండి సంజయ్ స్పష్టం చేశారు. ఈ నెల 27న జరగబోయే ఎన్నికల్లో బీజేపీ కార్యకర్తలంతా గెలుపు కోసం కృషి చేయాలని ఆయన పిలుపునిచ్చారు.రాబోయే స్థానిక సంస్థల ఎన్నికల్లో ప్రజా ప్రతినిధులుగా గెలిపించే బాధ్యతను తీసుకుంటామని సంజయ్ పునరుద్ఘాటించారు. ఎమ్మెల్సీ ఎన్నికల నేపథ్యంలో శుక్రవారం పెద్దపల్లి జిల్లా కేంద్రంలోని నందనా గార్డెనులో బీజేపీ పచ్చీస్ ప్రభారీ సమావేశాన్ని నిర్వహించారు.జిల్లా అధ్యక్షులు సంజీవరెడ్డి అధ్యక్షతన జరిగిన సమావేశంలో బీజేపీ ఎమ్మెల్యే వెంకటరమణారెడ్డి,మాజీ ఎమ్మెల్యేలు గుజ్జుల రామక్రిష్ణారెడ్డి,చింతల రామచంద్రారెడ్డి,కాశీపేట లింగయ్య, టీచర్, గ్రాడ్యుయేట్ అభ్యర్థులు మల్క కొమరయ్య,చిన్నమైల్ అంజిరెడ్డి, పలువురు స్థానిక నాయకులు పాల్గొన్నారు.ఈ సందర్భంగా బండి సంజయ్ మాట్లాడుతూ,తెలంగాణలో బీజేపీని ఒక్కసారైనా అధికారంలోకి తీసుకురావాలనేది లక్షలాది మంది కార్యకర్తల ఆశయమని అన్నారు. ఎంతోమంది కార్యకర్తలు ఆ కల నెరవేరకుండానే చనిపోయారని నిరాశను వ్యక్తం చేశారు.

ముస్లీం రిజర్వేషన్లకు వ్యతిరేకం.

రిజర్వేషన్ల పేరుతో ముస్లింలను బీసీ జాబితాలో చేర్చడాన్ని బీజేపీ తీవ్రంగా వ్యతిరేకిస్తుందన్నారు.మనకు గోత్రం, జన్మ నామం, జన్మ నక్షత్రం ఉంటుందని,మొలదారం కట్టుకుంటామని,మన సంప్రదాయాలు వేరని అలాంటి సందర్భంలో హిందువుల జాబితాలో ముస్లింలను ఎలా కలుపుతారని ప్రశ్నించారు. ఒకవైపు బీసీ జనాభాను తగ్గించి చూపుతున్నారని, ఇంకోవైపు 42శాతం రిజర్వేషన్లు ఇస్తామని చెప్పి అందులో 10శాతం ముస్లింలకు కేటాయించడం కాంగ్రెస్ పార్టీ కుటిలనీతికి నిదర్శనమన్నారు. బీసీలకు ద్రోహం చేస్తుంటే ఎట్లా ఊరుకుంటామని, బీసీ జాబితాలో ముస్లింలను కలిపి బిల్లు పంపితే కేంద్రం ఆమోదించే ప్రసక్తే లేదని స్పష్టం చేశారు.

భారీగా తరలివచ్చిన కాషాయశ్రేణులు..

పచ్చీస్ ప్రభారీ కార్యక్రమానికి జిల్లలోని కాషాయశ్రేణులు భారీగా తరలివచ్చారు.దీంతో నందనాగార్డెను కిక్కిరిసిపొఇంది.సమావేశానంతరం గుజ్జుల రామక్రిష్ణారెడ్డి ఆహ్వానం మేరకు కేంద్ర మంత్రి బండి సంజయ్ కుమార్ పెద్దపల్లిలోని ఆయన నివాసానికి వెళ్లారు.కామారెడ్డి ఎమ్మెల్యే వెంకటరమణారెడ్డి,బీజేపీ టీచర్, గ్రాడ్యుయేట్ ఎమ్మెల్సీ అభ్యర్థులతోపాటు స్థానిక నాయకులతో కలిసి బండి సంజయ్ భోజనం చేశారు.ఈ సమావేశంలో దళితమోర్చ జిల్లా ప్రధాన కార్యదర్శి పల్లె సదానందం,బెజ్జంకి దిలీప్ కుమార్,శివంగారి సతీష్,సిలివేరి ఓదెలు,పర్స సమ్మయ్య,రామగిరి అఖిల్, జంగ చక్రధర్ రెడ్డి,అక్కపల్లి క్రాంతి కుమార్,గనబోయిన రాజేందర్, తూడి రవీందర్,సందీప్,గాదె రంజిత్ రెడ్డి,నారాయనస్వామి,కడారి అశోక్ రావు, తదితరులు పాల్గొన్నారు.

## పోచమ్మ గుడి పునర్నిర్మాణానికి
## అనుమతి కోరుతూ ఏఐటీయూసి వినతి

**8ఇంక్లైన్ కాలనీ, ఫిబ్రవరి 21, నినాదం న్యూస్:** లి8 ఇంక్లైన్ కాలనీ జయ శంకర్ నగర్ లో పోచమ్మ గుడి పునర్నిర్మాణానికి అను మతి కోరుతూ ఏఐటీయూసి వినతిపత్రం ఇచ్చారు. రామ గుండం టూ ఏరియాలోని 8 ఇంక్లైన్ కాలనీ జయశంకర్ నగర్ లో ఉన్న పోచమ్మ గుడి శిదిలావస్థకు చేరగా పునర్ని ర్మాణానికి అనుమతి కోరుతూ మన గుర్తింపు సంఘమ్ సింగరేణి కాలరీస్ వర్కర్స్ యూనియన్ ఏఐటీయూసి తరపున అర్జీ2 జనరల్ మేనేజర్ కి వినతిపత్రం అందజేయడం జరిగింది.ఈ సందర్భంగా కాలనీ ప్రజలు, భక్తగణం, మరియు సభ్యులు గుడి పునర్నిర్మాణం అత్యవసరమని, సదరు ప్రాంత ప్రజల ఆధ్యాత్మిక అవసరాలను తీర్చే విధంగా ఇది ఎంతో కీలకమని జయశంకర్ నగర్ అభివృద్ధి కమిటీ తరపున నిర్ణయించి కాలనీ అభివృద్ధి ప్రయోజనాలను దృష్టిలో ఉంచుకుని, పోచమ్మ గుడి పునర్ నిర్మాణంకు అనుమతి ఇవ్వాలని మన గుర్తింపు సంఘమ్ ఏఐటీయూసి తరపున జీఎం ని కోరడం జరిగినది. ఈ కార్యక్రమంలో బ్రాంచ్ సహాయ కార్యదర్శి శాంసన్,బ్రాంచ్ వైస్ ప్రెసిడెంట్ అన్నారావు, బ్రాంచ్ సహయ కార్యదర్శి గంధం సాంబశివరావు,బ్రాంచ్ ఆర్గనైసింగ్ సెక్రటరీ ఆవుల రవికుమార్ మరియు నాయకులు సీహెచ్.మహేందర్, టీ సాంబశివరావు, రాజ్ కుమార్, ఆంజనేయులు, తదితరులు పాల్గొన్నారు.

## సేమ్ టు సేమ్



**మంచిర్యాల ప్రతినిధి, ఫిబ్రవరి 21 (నినాదం న్యూస్):** ఒక్కరి కన్నా ఎక్కువ మంది జన్మిస్తే వారిని కవలలుగా పేర్కొంటారు. సృష్టిలో మనిషిని పోలిన మనుషులు ఏడుగురు ఉంటారని పెద్దలు చెబుతుంటారు. ఆ ఏడుగురు.. ఎవరు ఎక్కడుంటారో.. ఎవరికీ తెలియదు. కానీ అందులో ఒకే రూపం.. కలిగిన ఇద్దరు పిల్లలు.. ఒకే ఇంట్లో ఉంటే.. అబ్బో అది గొప్ప అనుభూతే.. ఒకే రూపంతో ఉండే కవలలంటే ఇష్టపడని హృదయముండదు. ఒకే కాన్పులో ముగ్గురు మాత్రం జన్మించిన సంఘటనలు చాలా తక్కువ ఉంటాయి. అంతర్జాతీయ కవలల దినోత్సవ సందర్భంగా ప్రత్యేక కథనం.గోదావరిఖని పట్టణానికి చెందిన తలగంప ఉమాదేవి సంపత్ దంపతుల కుమార్తెలు మేదశ్రీ, ప్రజ్ఞశ్రీ , శ్రద్ధశ్రీ, వీరు ప్రస్తుతం ముగ్గురు రెండవ తరగతి చదువుతున్నారు.

## నాడు జీఎం.. నేడు డైరెక్టర్



**మంచిర్యాల ప్రతినిధి, ఫిబ్రవరి 21(నినాదం న్యూస్):** నూతనంగా నియమితులైన సింగరేణి డైరెక్టర్ (పిపి) వెంకటేశ్వర్లు శుక్రవారం శ్రీరాంపూర్ ఏరియాకు రావడంతో ఏఐటీయూసీ ఆధ్వర్యంలో ఘనంగా సన్మానించడం జరిగింది, ఈ సందర్భంగా ఏఐటీయూసీ అధ్యక్షులు వాసిరెడ్డి సీతారామయ్య గారు మాట్లాడుతూ జనరల్ మేనేజర్ గా విధులు నిర్వహిస్తూ సింగరేణి సంస్థలో డైరెక్టర్ (పీ పీ )గా వెంకటేశ్వర్లు ఎన్నిక కావడం హర్షించదగ్గ విషయమని పేర్కొన్నారు. సంస్థ మనుగడకు, కార్మికుల సంక్షేమానికి తనదైన శైలిలో పనిచేస్తూ ప్రత్యేకమైన గుర్తింపును పొందారని పేర్కొన్నారు. అంతేకాక శ్రీరాంపూర్ ఏరియా కి నూతనంగా వచ్చిన జీఎం శ్రీనివాస్ గారికి శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో డిప్యూటీ జనరల్ సెక్రెటరీ ముస్కే సమ్మయ్య, బ్రాంచ్ కార్యదర్శి బాజీ సైదా, ఉపాధ్యక్షులు శ్రీ కొట్టే కిషన్ రావు, అసిస్టెంట్ కార్యదర్శి శ్రీ మోత్కూరి కొమురయ్య, మరియు జిఎం చర్చల ప్రతినిధులు, అన్ని గనుల ఫిట్ కార్యదర్శులు తదితరులు పాల్గొన్నారు

## ప్రమాదాలకు చెక్

- ముళ్ల పొదలు తొలగింపు
- ప్రత్యేక చొరవ చూపిన సీఐ






**మంచిర్యాల ప్రతినిధి, ఫిబ్రవరి 21(నినాదం న్యూస్):** శ్రీరాంపూర్ లో జాతీయ రహదారి-63 విస్తరణ పనులు ప్రమాదకరంగా మారాయి. విస్తరణ కోసం అధికారులు శ్రీరాంపూర్ బస్టాండ్ నుంచి జీఎం కార్యాలయం వరకు ఏడాది క్రితం కందకాలు చేపట్టారు. అటవీ శాఖ అనుమతులు లేవంటూ కందకాలు తూతూ మంత్రంగా మట్టితో పూడ్చారు. అప్పటినుండి తరచూ ప్రమాదాలు చోటు చేసుకున్నాయి. గతంలో ఆర్టీసీ బస్సు సైతం కందకంలో పడిపోయింది. కందకంలో ముళ్ళపొదలు ఏపుగా పెరిగాయి. దీంతో వాహనదారులకు రోడ్డు సరిగా కనిపించక ప్రమాదాలు మరింతగా పెరిగాయి. అధికారులు మాత్రం అటువైపు చూసిన దాఖలాలు లేవు. ప్రమాదాల నివారణకు ఇలాంటి చర్యలు చేపట్టలేదు. దీంతో శుక్రవారం శ్రీరాంపూర్ సీఐ వేణు చందర్ స్పందించి కందకంలో ఏపుగా పెరిగిన ముళ్లపొదలను తొలగించారు. దీంతో వాహనదారులు సీఐ కి కృతజ్ఞతలు తెలిపారు. రహదారికి సమానంగా కందకంలో మట్టిని పోయిస్తేనే మరోసారి ప్రమాదాలు జరగకుండా ఆస్కారం ఉంటుందని వాహనదారులు పేర్కొన్నారు. అధికారులు స్పందించి కందకంలో పూర్తిస్థాయిలో మట్టిని పోయాలని వాహనదారులు విజ్ఞప్తి చేస్తున్నారు.

## ముదురుతున్న ఎండలు.. పెరుగుతున్న నీటి ఎద్దడి

- మున్సిపల్‌లో తాగునీటి తిప్పలు తప్పవా
- భగీరథ నీళ్లు అంతంత మాత్రంగానే



**సుల్తానాబాద్, ఫిబ్రవరి (నినాదం న్యూస్):** ఇంకా వేసవికాలం ఆరంభం కాకముందే.. ఓ వైపు రోజు రోజుకు ఎండలు ముదురుతుండగా మరో వైపు మున్సిపల్ కేంద్రంలో తాగు నీటి ఎద్దడి మొ దలైంది...సుల్తానాబాద్ మున్సిపల్ కేంద్రంలో ఆ యావార్డులో తీవ్ర నీటి సమస్య లు మొదలయ్యా యి.ఈసారి వేసవి ఎండలు ఫిబ్రవరి రెండో వారం లోనే తీవ్రమయ్యాయి. ఓ వైపు మండు టెండలు, మరో వైపు తాగు నీటి తిప్పలుతో పనులకు వెళ్లే మహిళలుసతమతమవుతున్నారు. మార్చి నెల లో ఉండాల్సిన ఎండలు ఫిబ్రవరి లోనే మండి పో తున్నాయి.అయితే ఎండ ముదరడంతోత్రాగు నీ టి సరఫరాలో ఆటంకాలు ఏర్పడడంతో రోజువారి ఉపాధికి వెళ్లే మహిళలు, వెళ్ల కుండా నీటి కోసం ఎదురు చూస్తున్నారు.అసలే రోజు విడిచి రోజు నీ టి సరఫరా అరగంట జరుగుతుంది.యేండ్ల నాటి పాత పైప్ లైన్ కావడంతో తరచూ లీకేజీలు ఏర్ప డడం, దీనికి తోడు కరెంటు మోటార్లు కాలిపోవ డం సమస్యలతో సిబ్బంది అష్ట కష్టాలు పడి మ రమ్మత్తులు చేస్తున్నారు.మరమ్మత్తులు చేసిన మ రుసటి రోజే మళ్లీ లీకేజీలు,ఇప్పటికే సుమారు వం ద లీకేజీలు మరమ్మత్తులు చేసినా షరా మాములే, రెండు రోజుల క్రితం కరెంటు మోటార్లు కాలి పోవ డం తో త్రాగు నీటి కోసం ఎదురు చూశారు.చివ రకు నాలుగవ రోజు నీటి సరఫరా జరిగింది. వేస వి కాలం రాక ముందే తాగునీటి ఎద్దడి మొదలైం దని, ఈ వేసవికాలం గట్టెక్కేది ఎలా అని మహిళ లు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.అయితే ఇంటింటి కి అందించే నీటి సరఫరా అంతంత మాత్రం గానే ఉందని, అరగంట నీరు అందించడంతో నీరు సరి పోక ఇబ్బందులు ఎదుర్కొంటున్నామని,మున్సి పల్ అధికారులుమరింత సమయం కేటాయించా లని, ఇకనైనా నీటి ఎద్దడి నివారణకు ప్రత్యేక చ ర్యలు చేపట్టాలని మహిళలు కోరారు.

### నీటి ఎద్దడి నివారణకు ప్రత్యేక చర్యలు

**-మున్సిపల్ కమిషనర్ మహమ్మద్ నియాజ్**



నీటి ఎద్దడి నివారణకు ప్రత్యేక చర్యలు చేపట్టా మని, ఏదైనా సమస్య ఉంటే వెంటనే పరిష్కరించి నీటి సరఫరా చేస్తామన్నారు. శాశ్వత నీటి సమ స్య నివారణకు కలెక్టర్ దృష్టికి తీసుకెళ్లి పరిష్కా రానికి కృషి చేస్తానని అన్నారు.

## రచ్చపల్లిలో ముందస్తు బడిబాట



**ధర్మారం ఫిబ్రవరి 21 ( నినాదం న్యూస్):** మండలంలోని రచ్చపల్లిలో ప్రాథమిక పాఠశాల ఉపాధ్యాయులు ముందస్తుగా బడిబాట కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ రోజు ఉదయం ప్రధానోపాధ్యాయులు సముద్రాల వంశీ మోహనాచార్యుల ఆధ్వర్యంలో గ్రామంలో ఇంటింటా తిరుగుతూ పిల్లలను తమ బడికే పంపాలని కోరారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రవేటు పాఠశాలల్లో చదివే విద్యార్థులకంటే తమ పాఠశాలలో చదువుతున్న విద్యార్థులు అన్ని విషయాల్లో చురుకుగా ఉన్నారని కావాలంటే తమ పాఠశాలలో చదివే విద్యార్థులతో ప్రవేటు పాఠశాలలకు వెళ్తున్న వారు పోటీ పడి ఏ సబ్జెక్టులో అయినా తమ విద్యార్థులను అదిగమిస్తే ఐదువందల రూపాయల బహుమతినిస్తామని లేదంటే ప్రవేటు పాఠశాలల్లో చదివే విద్యార్థులను తమ పాఠశాలకు పంపాలని ఓపెన్ చాలెంజ్ చేశారు.అలాగే ప్రత్యేకంగా రూపొందించిన కరపత్రాలు పంచుతూ ప్రచారం కొనసాగించారు.దీనికి కొందరు తల్లిదండ్రులు స్పందించి రచ్చపల్లి ప్రాథమిక పాఠశాలలో విద్యాభివృద్ధికి ఆకర్షితులై తమ పిల్లల్ని ప్రభుత్వ పాఠశాలకు పంపిస్తామని చెప్పారు.ఈ కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయులు వంశీమోహనాచార్యులు ఉపాధ్యాయులు సంపత్, లక్ష్మణ్, అమ్మ ఆదర్శ పాఠశాల ఛైర్ పర్సన్ తాళ్లపల్లి ప్రమీల, అంగన్వాడి టీచర్ రచన తల్లిదండ్రులు పాల్గొన్నారు.

## గౌడ బిడ్డను మేధావుల సభకు మేధావులను పంపండి

**గోప ఉమ్మడి జిల్లా నాయకుడు బుర్ర జగదీశ్వర్ గౌడ్**



**సుల్తానాబాద్, ఫిబ్రవరి 21 (నినాదం న్యూస్):** గౌడ బిడ్డ కరీంనగర్, ఆదిలాబాద్, నిజామాబాద్, మెదక్ ఉమ్మడి జిల్లాల పట్టబద్రుల ఎమ్మెల్సీ అ భ్యర్థి పులి ప్రసన్న హరికృష్ణ గౌడ్ ను మేధావుల సభకు మేధావులను పంపిం చండి అని కరీంనగర్ ఉమ్మడి జిల్లా గోపా నాయకుడు బుర్ర జగదీశ్వర్ గౌడ్ కోరారు. గోప రాష్ట్ర కమిటీ పిలుపుమేరకు పెద్దపల్లి జిల్లా గోపా సమావేశం దేవేందర్ గౌడ్ ఆ ధ్వర్యంలో నిర్వహించారు. ఈ కార్యక్రమంలో రా ష్ట్రంలో పోటీ చేస్తున్న గౌడ బిడ్డ పులి ప్రసన్న హరి కృష్ణ గౌడ్ కు పెద్దపల్లి జిల్లా బిసి, గోప నాయకు లు కరీంనగర్ జిల్లా అధ్యక్షుడు అమరగాని నరస య్య, నాయకులు పరకాల మురళి,బుర్ర జగదీశ్వ ర్ గౌడ్,అంజయ్య,దశరథం,బిసి గోపా నాయకు లు సంపూర్ణ మద్దతు సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగాకరీంనగర్,నిజామాబాద్ ఆదిలా బాద్,మెదక్ ఉమ్మడి జిల్లాల పట్టభద్రుల పులి ప్రసన్న హరికృష్ణకు మద్దతుగా మొదటి ప్రాధాన్య త ఓటు వేసి గెలిపించాలని కోరారు. ఈనెల 27న జరగనున్న పట్టాభద్రుల ఎన్నికలలో బీసీ బిడ్డ ను ఆదరించి గెలిపించాలని కోరా రు.కార్పొరేట్ వ్యక్తు లను కాకుండా సామాన్యులకు అందు బాటులో ఉండే, సామా న్యంగా ఉండే వ్యక్తిని ఆదరించి చ ట్టసభలకు మేధావుల సభకు పంపిస్తే న్యాయం జరుగుతుందని పేర్కొన్నారు.

## మతి స్థిమితం కోల్పోయి మాట్లాడుతున్న మధు

**దుద్దిల్ల కుటుంబం చరిత్ర తెలియదా**



**మంథని ఫిబ్రవరి 21( నినాదం న్యూస్):** కమాన్ పూర్ మాజీ జడ్పిటిసి పుట్ట మధు మతిస్థిమితం కోల్పోయి మాట్లాడుతున్నాడని కాంగ్రెస్ పార్టీ జిల్లా ఉపాధ్యక్షుడు, మాజీ జడ్పిటిసి చొప్పరి సదానందం మండల అధ్యక్షులు దొడ్డ బాలాజీ అన్నారు. శుక్రవారం ముత్తారం కాంగ్రెస్ పార్టీ కార్యాలయం లో వారు మాట్లాడుతూ శ్రీపాదరావు ఎమ్మెల్యే గా ఉన్నప్పుడు కరెంటు లేని గ్రామాలకు కరెంటు ఏర్పాటు చేశారని, గ్రామాల లో ముందుగా ప్రైమరి స్కూల్ లు సాంక్షన్ చేయించి వాటిని ఆ తరువాత హైస్కూల్స్ గా అప్ గ్రేడింగ్ చేసిన ఘనత శ్రీపాద రావుదే అని అన్నారు.అప్పుడు నువ్వు కూడా ఎన్ఎస్ యూ ఐ కార్యకర్త గా ఉన్న విషయం గుర్తు చేసుకో అన్నారు. అంతేకాకుండా ఆ రోజుల్లో భూములు లేని వారికీ భూములు పంపిణి తో పాటు చదువుకున్న చాలా మందికి ఉమ్మడి జిల్లాలో ఉద్యోగాలు సైతం పెట్టించిన ఘనత శ్రీపాద రావు కె దక్కుతుందన్నారు. శ్రీధర్ బాబు సైతం తండ్రి బాటలో నడుస్తూ ఆయన మెదటి సారి ఎమ్మెల్యే అయినా తరువాత అప్పుడు టిడిపి ప్రభుత్వం ఉందని ఆ తరువాత రెండవ సారి ఎమ్మెల్యే అయినా తరువాత పేద వారికీ విడతల వారీగా భూ పంపిణి కార్యక్రమం చేశారన్నారు. పేదవారికి చదువును అందుబాటులో ఉంచాలానే ఉద్దేశ్యం తో ఉమ్మడి రాష్టంలో ఎక్కడ లేని విద్యా సంస్థ లు ఇక్కడ నెలకొల్పారని అన్నారు. అదే ఉద్దేశ్యం తో సెంటర్ కాలనీలో %జీచీఖ% ఏర్పాటు చేయడం జరిగిందన్నారు. చదువుకోని వారికీ చదువు విలువ ఏమి తెలుస్తుంది అని అన్నారు.అదే విధంగా మంథని, ముత్తారం, కమాన్ పూర్, మంథని మండలాల కు శ్రీపాద ఎల్లంపల్లి నుండి రెండు టీఎంసీల నీటిని తీసువచ్చిన ఘనత శ్రీధర్ బాబుదే అన్నారు. ఒకప్పుడు సస్య శ్యామలంగా ఉన్న ఈ ప్రాంతం ను నువ్వు ఎమ్మెల్యే జడ్పి చైర్మన్ అయ్యాక నడి రోడ్డు పై మర్డర్ లు చేయించి ఈ ప్రాంతం ను బ్రష్టు పట్టించవని అన్నారు. ఇక్కడకు పారిశ్రామిక వేత్తలు రావాలంటే భయం తో వణుకుతున్నారని అన్నారు. శ్రీధర్ బాబు ఈ ప్రాంతం అభివృద్ధి చేయడం కోసం ఈ ప్రాంతం లో పరిశ్రమలు నెలకొల్పి ఇక్కడ ఉన్న నిరుద్యోగులకు ఊపాది కల్పించాలని చూస్తున్నారన్నారు.ఇప్పటికైనా దుద్దిల్ల కుటుంబం మీద అసత్యపు ఆరోపణలు మానుకో అస్సలు ఆ మాటలు అనడానికి ముందుగా ని మనస్సే ఒప్పుకోదని అన్నారు. మరొక్క సారి తప్పుగా మాట్లాడితే సహించేది లేదని అగ్రహా%శీ% వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా కాంగ్రెస్ పార్టీ ఎస్ఎస్ఎల్ ఉపాధ్యక్షులు మద్దెల రాజయ్య, ఓబీసీ సెల్ మండల అధ్యక్షులు అల్లం కుమారస్వామి, ,కిసాన్ సెల్ అధ్యక్షుడు గాదం శ్రీనివాస్, ఎస్సీ సెల్ అధ్యక్షుడు ఎడవెన సంపత్,యువజన కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు బక్కతట్ల వినీత్,గ్రామ శాఖ అధ్యక్షుడు అనుము సమ్మయ్య నాయకులు మోహన్ రెడ్డి, లక్కం ప్రభాకర్,తటిపాముల శంకర్,రాజు,కుమార్, తిరుపతి ,ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

## నరేందర్ రెడ్డి గెలుపే లక్ష్యంగా పని చేయాలి

**-పెద్దపల్లి ఎమ్మెల్యే విజయ రమణారావు**



**సుల్తానాబాద్, ఫిబ్రవరి 21(నినాదం న్యూస్):** పట్టభద్రుల ఎమ్మెల్సీ కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి, అల్ఫో ర్స్ విద్యా సంస్థల అధినేత ఉట్కూరి నరేందర్ రె డ్డి గెలుపు కోసం పట్టభద్రులు పని చేయాలని పెద్ద పల్లి ఎమ్మెల్యే చింతకుంట విజయ రమణారావు అన్నారు.శుక్రవారం ఉమ్మడి మెదక్, నిజామాబా ద్,ఆదిలాబాద్,-కరీంనగర్ పట్టభద్రుల నియోజక వర్గ కాంగ్రెస్ పార్టీ ఎమ్మెల్సీ అభ్యర్థి “అల్ఫోర్స్” డా. వూట్కూరి నరేందర్ రెడ్డి గెలుపు కోసం పట్ట ణంలోని యశోద కృష్ణ ఫంక్షన్ హాల్ లో వైశ్య సం ఘం నాయకులు,పట్టభద్రులతో కలిసి సమావేశం నిర్వహించారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లా డుతూ ప్రతి ఒక్క పట్టభద్రునికి ప్రభుత్వం చేపట్టి న సంక్షేమ అభివృద్ధి పథకాలను వివరించి కాంగ్రె స్ పార్టీ అభ్యర్థికి ఓటు వేసే విధంగా ప్రచారం ని ర్వహించా లని సూచించారు. సంవత్సరం కాలం లోని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి యువతకు అం దించిన ఉద్యోగాలు రానున్న రోజుల్లో చేపట్టబో యే కార్యక్రమాలను క్లుప్తంగా వివరించి కాంగ్రెస్ అభ్యర్థి గెలుపే లక్ష్యంగా పనిచేయాలని సూచిం చారు.జిల్లా గ్రంధాలయ సంస్థ చైర్మన్ అంతటి అన్నయ్య గౌడ్, మార్కెట్ కమిటీ చైర్మన్ మినుపాల ప్రకాష్ రావు, సింగిల్ విండో చై ర్మన్ శ్రీగిరి శ్రీనివాస్, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు దా న్నాయక్ దామోదర్ రావు, మండల అధ్యక్షులు చిలుక సతీష్, వైశ్య సంఘం నాయకులు పల్లా మురళి, అల్లెంకి సత్యనారాయణ, కొమురవెల్లి భాస్కర్ పాల్గొన్నారు.

## 23న గురుకుల ఉమ్మడి ప్రవేశ పరీక్ష




**మంథని టౌన్ ఫిబ్రవరి 21 (నినాదం న్యూస్) :** తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వంచే ప్రతిష్టాత్మకంగా నిర్వహించ బడుతున్న గురుకులాల ఉమ్మ డి ప్రవేశ పరీక్ష ఈ నెల 23 ఆదివారం నిర్వహించబ డుతుందని మంథని తెలంగాణ సాంఘిక సంక్షేమ గురుకుల పాఠశాల/కళాశాల (బాలురు) ప్రిన్సిపాల్ శ్రీనాథ్ శుక్రవారం ఒక ప్రకటనలో తెలిపారు. ఉమ్మడి గురుకుల ఐదో తరగతికి ప్రవేశ పరీక్ష, అదేవిధంగా 6, 7, 8, 9 తరగతులకు మిగిలిన సీట్లకు ప్రవేశ పరీక్ష నిర్వహించబడుతుందని ఆయన పేర్కొన్నారు. ప్రవేశ పరీక్షకు హాజరయ్యే విద్యార్థులు తప్పనిసరిగా తమ హాల్ టికెట్, ఆధార్ కార్డ్, బ్లూ, లేదా బ్లాక్ బాల్ పాయింట్ పెన్ వెంట తెచ్చుకోవాలని ఆయన సూచించారు. పరీక్ష సమయం ఉదయం 11 గంటలకు ప్రారంభమవుతుందని, పరీక్ష కేంద్రానికి ఉదయం 9:30 లోపు చేరుకోవాలని ఆయన సూచించారు.

## హైకోర్టులో సింగరేణి స్టాండింగ్ కౌన్సిల్‌గా రమణకుమార్ రెడ్డి



**మంథని టౌన్ ఫిబ్రవరి 21 (నినాదం న్యూస్)** తెలంగాణ హైకోర్టులో సింగరేణి అదనపు స్టాండింగ్ కౌన్సిల్ గా మంథని పట్టణానికి చెందిన రమణకుమార్ రెడ్డి నియమితులయ్యారు. ఈ మేరకు ప్రభుత్వ న్యాయ వ్యవహారాలు, శాసన వ్యవహారాల కార్యదర్శి ఆర్ .తిరుపతి మంగళవారం ఉత్తర్వులు జారీ చేశారు. దీంతో హైకోర్టులో సింగరేణి కాలరీస్ కంపెనీ లిమిటెడ్ కి అదనపు స్టాండింగ్ కౌన్సిల్ గా రమణ కుమార్ రెడ్డి మూడు సంవత్సరాల పాటు ఆ పదవిలో కొనసాగనున్నారు. సింగరేణి గనులు విస్తరించి ఉన్న పెద్దపెల్లి జిల్లా నుంచి స్టాండింగ్ కౌన్సిల్ కు తాను ఎంపిక రావడంతో సింగరేణి సంస్థ ,ఉద్యోగులు ,ల్యాండ్ అక్విజేషన్ ,కాంట్రాక్టు ,సర్వీస్ మ్యాటర్స్ ఇతర న్యాయ వ్యవహారాల పరిష్కారానికి కృషి చేస్తానని పేర్కొంటూ అడ్వకేట్ జనరల్ సుదర్శన్ రెడ్డి ద్వారా ఆయన చార్జి తీసుకున్నారు..ఈ పదవి రావడానికి కృషిచేసిన రాష్ట్ర ఐటీ, పరిశ్రమల శాఖ మంత్రి దుద్దిల్ల శ్రీధర్ బాబుకు, సింగరేణి సిఎండి బలరాం నాయక్ ని కలిసి ఆయన కృతజ్ఞతలు తెలిపారు.

## ఆకట్టుకున్న ట్రెడిషనల్ డే

**-శ్రీవాణి కళాశాల అధినేత శశాంక**



**సుల్తానాబాద్, ఫిబ్రవరి 21(నినాదం న్యూస్):** సుల్తానాబాద్ మండల కేంద్రంలోని శ్రీవాణి డిగ్రీ, పీజీ కళాశాలలో ట్రెడిషనల్ డే సెలబ్రేషన్స్ శుక్ర వారం అంగరంగ వైభవంగా నిర్వహించారు.ఈ సందర్భంగా కళాశాల కరస్పాండెంట్ రేకులపల్లి శశాంక మాట్లాడుతూ విద్యార్థులకు చదువుతో పాటు అన్ని అంశాలపై అవగాహన కల్పించడానికి మన దేశంలోని వివిధ రాష్ట్రాల సంస్కృతి సాం ప్రదాయాలు విద్యార్థులకు తెలియపరచడానికి కళాశాలలో ట్రెడిషనల్ డే సెలబ్రేట్ చేయడం జరి గిందని తెలిపారు. అనంతరం కళాశాల ప్రిన్సిపల్ బండారి కమలాకర్ మాట్లాడుతూ విద్యార్థులు ట్రె డిషనల్ డే లో భాగంగా వివిధ రాష్ట్రాల వేషధార ణతో పాటు వివిధ రాష్ట్రాల వంటకాలను వివిధ సంస్కృతులను తెలియజేసే పోస్టర్ ప్రజెంటేషన్ ఏర్పాటు చేయడం జరిగింది అని అన్నారు. జూ నియర్ కళాశాల ప్రిన్సిపల్ బాలసాని శ్రీనివాస్ మాట్లాడుతూ డిగ్రీ విద్యార్థులతో పాటు జూనియ ర్ కళాశాల విద్యార్థులకు కూడా అవగాహన క ల్పించడానికి ఇంటర్ విద్యార్థులను కూడా భాగ స్వాములు చేయడం జరిగిందని అన్నారు.



## సేవే పరమావధిగా మీ ముందుకు వస్తున్నా
# ఆశీర్వదించండి

### ట్రస్మా బలపరిచిన స్వతంత్ర ఎమ్మెల్సీ అభ్యర్థి యాదగిరి శేఖర్ రావు




**కరీంనగర్, ఫిబ్రవరి 21(నినాదం న్యూస్):**
విద్యను వ్యాపారం చేయలేదని సర్వీస్ చేస్తున్నానని మార్పు కోసం వస్తున్న ఆశీర్వదించండి పట్టభద్రుల స్వతంత్ర ఎమ్మెల్సీ అభ్యర్థి యాదగిరి శేఖర్ రావు అన్నారు. శుక్రవారం రోజు సిద్దిపేట ప్రెస్ భవన్లో జరిగిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు దేశంలో పలు రాష్ట్రాలకు చెందిన ప్రైవేట్ స్కూల్ మేనేజ్మెంట్ ప్రతినిధులు తన గెలుపు కోసం వివిధ ప్రాంతాల్లో ప్రచారం చేస్తున్నారని తెలిపారు బిజినెస్ చేసేవారు తన లాభం కోసం చూస్తారు గాని నిస్వార్థంగా సేవ చేయలేరన్నారు పార్టీ కోసం కష్టపడే కార్యకర్తలను కాదని వేలకోట్ల సంపాదించే కార్పొరేట్ వ్యక్తులకు పార్టీ టికెట్లు ఇచ్చి పార్టీలో కార్యకర్తలను మోసం చేస్తున్నాయని ఆరోపించారు నేడు 40 మంది ఉన్న శాసనమండలిలో ఎలాంటి చర్చ జరుగుతా లేదన్నారు తనను గెలిపిస్తే 6 సంవత్సరాలలో ప్రతి నెల జీతం ఒక్కొక్క మండలానికి ఇచ్చి రిసోర్స్ సెంటర్లు ఏర్పాటు చేసి ఉచితంగా కోచింగ్ ఇచ్చి పట్టభద్రుల అభివృద్ధికి దోహదపడతానని అన్నారు. వైయస్ రాజశేఖర్ రెడ్డి రియంబర్స్మెంట్ తీసుకొచ్చి ఎంతోమంది విద్యార్థుల భవిష్యత్తుకు బంగారు బాటలు వేశారని ఇప్పుడు రియంబర్స్మెంట్ రాక చాలామంది విద్యార్థులు చదువును కొనసాగించలేకపోతున్నారని పెండింగ్లో ఉన్న ఫీజు రియంబర్స్మెంట్ నిధులను వెంటనే విడుదల చేయాలని బెస్ట్ అవైలబుల్ స్కూల్ లకు సంబంధించిన నిధులు గత కొన్ని సంవత్సరాలుగా పెండింగ్లో ఉన్నాయని వాటిని కూడా త్వరగా విడుదల చేయాలని ప్రభుత్వాన్ని కోరారు ముఖ్యంగా పత్రిక సోదరులకు ఇస్తానన్న హామీలు కూడా తుంగలో తొక్కారని తనను అధిక మెజారిటీతో గెలిపిస్తే పత్రిక విలేకరులకు డబుల్ బెడ్ రూమ్ ఇండ్లు కావచ్చు వాళ్ళ పిల్లల చదువుల్లో రాయితీలను కావచ్చు వచ్చేలా కృషి చేస్తానని అన్నారు. ఉన్న డబ్బును కాపాడడానికి ఆస్తులు పెంచుకోవడానికి ఎమ్మెల్సీగా పోటీ చేయడం లేదని సేవ చేయడానికి మీ ముందుకు వచ్చానని ఆశీర్వదించండి అని అన్నారు ఈ ఎలక్షన్లు ముఖ్యంగా కామన్ మ్యాన్ కు కార్పొరేట్ మ్యానుకు మధ్య జరుగుతుందని అన్నారు. పార్టీలను చూసి గాని కులాలను చూసి గాని ఓట్లు వేయకండి సేవా గుణం ఉన్న వ్యక్తిని నేనని అన్నారు.కొంతమంది వ్యక్తుల వల్ల రాజకీయాలంటేనే డబ్బు అనే అభిప్రాయం ప్రజల్లో నాటుకుపోయిందని దీన్ని మార్చడానికి తాను ఎమ్మెల్సీ స్వతంత్ర అభ్యర్థిగా పోటీ చేస్తున్న అని అన్నారు. రాష్ట్రంలో ఉన్న వందలాది ట్రస్మా సంఘంలోని పాఠశాలలన్నీ తనకు మద్దతు ప్రకటిస్తున్నాయని అన్నారు సిద్దిపేటలోని వివిధ పాఠశాలలోని పట్టభద్రులను కలిసి ఓట్లను అభ్యర్థించారు.ఈ కార్యక్రమంలో సిద్దిపేట జిల్లా ట్రస్మా అధ్యక్షులు నాగిని నరసింహారెడ్డి, ట్రెజరరీ శ్రీధర్ రెడ్డి, రాష్ట్ర అసోసియేట్ అధ్యక్షుడు సుభాష్, శైలేందర్ జిల్లా ఉపాధ్యక్షులు,కే నారాయణ రెడ్డి రాష్ట్ర సలహాదారు మరియు ట్రస్మా భాద్యులు పాల్గొన్నారు.

# సేవాలాల్ మహారాజ్ బోధనలు ఆచరణీయం

## ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి

**మహేశ్వరం, ఫిబ్రవరి 21 ( నినాదం న్యూస్):**
సేవాలాల్ మహారాజ్ ఆశయ సాధనకు ప్రతి ఒక్కరు కృషి చేయాలని రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అన్నారు. శుక్రవారం మహబూబ్ బాద్ ఎంపీ బాల్ రామ్ నాయక్, రాష్ట్ర పిసిసి అధ్యక్షులు బి. మహేష్ కుమార్ గౌడ్, మాజీ ఎంపీ మాజీ మంత్రి ధారావత్ రవీంద్ర నాయక్, భారత్ గోర్ బంజారా సేవ సమితి రాష్ట్ర చైర్మన్ డాక్టర్ జగన్ నాయక్ విస్లావత్, తమిళనాడు బంజారా సంఘం అధ్యక్షులు రామావత్ రవి నాయక్ కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు నాగేష్ కుమార్ తో సీఎం రేవంత్ రెడ్డి కు మర్యాదపూర్వకంగా కలిసి పూలమాలలు వేసి శాలువాతో ఘనంగా సత్కరిస్తూసేవాలాల్ 286 జయంతి సందర్భంగా శుభాకాంక్షలు తెలుపుతూ రామరాజ్యం గురు సేవాలాల్ సమితి ట్రస్ట్ ఆధ్వర్యంలో 2025 క్యాలెండర్ ను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ... సేవాలాల్ మహారాజ్ బోధనలు ఆచరణీయం తెలంగాణ రాష్ట్రం ఏర్పడిన 10 సంవత్సరాల్లో జరిగిన ఆర్థిక విధ్వంసం మరియు అనేక కుంబకోణాలతో ప్రజలు ఎదుర్కొన్న పలు సమస్యల పరిష్కారానికి ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి గారి ఇందిరమ్మ ప్రజాపాలనలో రైతులకు 2 రెండు



లక్షల రుణ మాఫి చేసి, స్త్రీ లకు ఫ్రీ బస్సు సౌకర్యం, 200 యూనిట్ల ఫ్రీ విద్యుత్తు, 1.75 లక్షా డెబ్బె వేల కోట్ల విదేశి పెట్టుబడులు మరియు దేశ చరిత్రలోనే మొదటిసారిగా కులగణన చేసి చరిత్ర సృష్టించి ప్రజారంజక పాలన అందిస్తున్న రేవంత్ రెడ్డి గారికి శుభాకాంక్షలు. గురువారం 1976 సం.లో బంజారాలను STలుగా గుర్తించిన అప్పటి ప్రధాని ఇందిరా గాంధి గారికి, 60 సంవత్సరాల తెలంగాణ ప్రజల కలను సాకారం చేసిన సోనియా గాంధీ కి, మాజి కేంద్ర మంత్రివర్యులు జైపాల్ రెడ్డి కి బంజారాలు ఎల్లప్పుడు ఋణపడి ఉంటారు. ఈ కార్యక్రమంలో అభిమానులు భారత్ గోర్ బంజారా సేవ సమితి రాష్ట్ర మీడియా అధ్యక్షులు సింగ్ జర్నలిస్టు అభిమానులు తదితరులు పాల్గొన్నారు

# ఎన్నికల నిర్వహణకు పకడ్బందీ ఏర్పాట్లు

## కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్

**ఖమ్మం, ఫిబ్రవరి21( నినాదం న్యూస్ ):**
జిల్లాలో ఉపాధ్యాయ ఎమ్మెల్సీ ఎన్నికల పోలింగ్ నిర్వహణకు పకడ్బందీ ఏర్పాట్లు చేసినట్లు జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్ అన్నారు. శుక్రవారం హైదరాబాద్ నుండి రాష్ట్ర ప్రధాన ఎన్నికల అధికారి సి. సుదర్శన్ రెడ్డి గ్రాడ్యుయేట్, టీచర్స్ ఎమ్మెల్సీ స్థానాల ఎన్నికలపై జిల్లాల కలెక్టర్ లతో నిర్వహించిన వీడియో కాన్ఫరెన్స్ లో కలెక్టరేట్ వీడియో కాన్ఫరెన్స్ హాల్ నుండి జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్, పోలీస్ కమిషనర్ సునీల్ దత్ తో కలిసి పాల్గొన్నారు.ఎన్నికల ప్రవర్తనా నియమావళి, పోలింగ్ సిబ్బంది, బ్యాలెట్ బాక్సులు, బ్యాలెట్ పత్రాల ముద్రణ, పోస్టల్ బ్యాలెట్ జారీ, పోలింగ్ కేంద్రాలలో అవసరమైన వసతులు, వెబ్ కాస్టింగ్, డిస్ట్రిబ్యూషన్ రిసెప్షన్ కేంద్రాల వద్ద ఏర్పాటు, పోలీస్ బందోబస్తు, తదితర అంశాలపై రాష్ట్ర ప్రధాన ఎన్నికల అధికారి సుదీర్ఘంగా చర్చించి జిల్లా కలెక్టర్లకు పలు సూచనలు జారీ చేశారు.వీడియో కాన్ఫరెన్స్ లో పాల్గొన్న జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్ మాట్లాడుతూ ఖమ్మం జిల్లాలో టీచర్స్ ఎమ్మెల్సీ ఎన్నికల పోలింగ్ కు 24 పోలింగ్ కేంద్రాలను సిద్ధం చేశామన్నారు. ప్రతి పోలింగ్ కేంద్రంలో సిబ్బందిని నియమించి అవసరమైన శిక్షణ అందించామని అన్నారు. పోలింగ్ ముగిసిన తరువాత బ్యాలెట్ బాక్స్ లను నేరుగా నల్గొండ తరలించేందుకు




ప్రణాళిక సిద్ధం చేసుకున్నామని కలెక్టర్ తెలిపారు.ఎన్నికలకు అవసరమైన బ్యాలెట్ బాక్సులు, బ్యాలెట్ పత్రాలు అందుబాటులో ఉన్నాయని, పోలింగ్ కేంద్రాల వద్ద నిరంతర విద్యుత్ సరఫరా ఉండేలా చర్యలు చేపట్టామని అన్నారు. పోలింగ్ నాడు ప్రతి రెండు గంటలకు రిపోర్ట్ అందించేలా వ్యవస్థ సిద్ధం చేసుకున్నామని కలెక్టర్ తెలిపారు. వీడియో కాన్ఫరెన్స్ లో పాల్గొన్న ఖమ్మం పోలీస్ కమీషనర్ సునీల్ దత్ మాట్లాడుతూ ఉపాధ్యాయ ఎమ్మెల్సీ ఎన్నికల బందోబస్తుకు అన్ని ఏర్పాట్లు పూర్తి చేశామని తెలిపారు. ఈ వీడియో సమావేశంలో డిఆర్వో ఏ. పద్మశ్రీ, ఎన్నికల విభాగం పర్యవేక్షకులు స్వామి, కలెక్టరేట్ ఎన్నికల డిటి అన్సారీ, సంబంధిత అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

# రాజ్యలక్ష్మి ఆత్మ శివైక్యం కావాలి

- నినాదం సిఇఓ మోహన్ పూసాల
- పాత్రికేయుడు రాధాకృష్ణ కుటుంబానికి పరామర్శ



**కరీంనగర్, ఫిబ్రవరి 21 (నినాదం న్యూస్)**
నినాదం దినపత్రిక హుజురాబాద్ ఆర్సి ఇన్చార్జి అయిత రాధాకృష్ణ మాతృమూర్తి రాజ్యలక్ష్మి ఇటీవల గుండెపోటుతో మృతి చెందగా, ఆ పత్రిక సిఇఓ మోహన్ పూసాల ఆయన్ని కలిసి పరామర్శించారు. ఈ మేరకు శుక్రవారం తన స్వగ్రామమైన జమ్మికుంట మండలం, విలాసాగర్ లోని ఆయన నివాసంలో రాధాకృష్ణను కలిసారు. మృతిచెందిన రాజ్యలక్ష్మి చిత్రపటానికి పూలమాలవేసి నివాళు లర్పించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ, రాజ్యలక్ష్మి మృతి ఆ కుటుంబానికి తీరనిలోటన్నారు. వారి పవిత్ర ఆత్మకు శాంతి చేకూరి శివైక్యం కావాలని ప్రార్థించారు. ఆయనవెంట కరీంనగర్ ఆర్ సి ఇంచార్జి పూసాల సంపత్, పెద్దపల్లి ఆర్సి ఇంచార్జి రాంబాబు రాధాకృష్ణ కుటుంబ సభ్యులు తదితరులు ఉన్నారు.

# కాంగ్రెస్ ప్రభుత్వానికి అండగా నిలవాలి

- నరేందర్ రెడ్డి గెలుపు కోసం తానే స్వయంగా మేనిఫెస్టోను రూపొందించాను
- కరీంనగర్ పార్లమెంట్ నియోజకవర్గ ఇంచార్జ్ వెలిచాల రాజేందర్ రావు

**కరీంనగర్,ఫిబ్రవరి 21(నినాదం న్యూస్):**
క్రీడాకారులు, వాకర్స్, యువకులు, గ్రాడ్యుయేట్లు కాంగ్రెస్ ఎమ్మెల్సీ అభ్యర్థి వూట్కూరి నరేందర్ రెడ్డి కి మొదటి ప్రాధాన్యత ఓటు వేసి భారీ మెజార్టీతో గెలిపించాలని కాంగ్రెస్ పార్టీ కరీంనగర్ పార్లమెంట్ నియోజకవర్గ ఇన్చార్జి వెలిచాల రాజేందర్ రావు పిలుపునిచ్చారు. కాంగ్రెస్ ఎమ్మెల్సీ అభ్యర్థి నరేందర్ రెడ్డిని గెలిపించాలని



కోరుతూ శుక్రవారం ఉదయం కరీంనగర్ లోని అంబేద్కర్ స్టేడియంలో కాంగ్రెస్ పార్టీ ముఖ్య నాయకులు, మాజీ కార్పొరేటర్లతో కలిసి వెలిచాల రాజేందర్ రావ్ మార్నింగ్ వాక్ నిర్వహించారు. స్టేడియం మొత్తం కలియతిరిగి క్రీడాకారులు, యువకులు వాకర్స్ ను కలిశారు. ఈ సందర్భంగా రాజేందర్ రావ్ ఎమ్మెల్సీ అభ్యర్థి నరేందర్ రెడ్డి కి అందరూ అండగా ఉండి గెలిపించాలని కోరారు. అనంతరం వెలిచాల రాజేందర్ రావు మీడియాతో మాట్లాడుతూ విద్యావేత్త నరేందర్ రెడ్డిని గ్రాడ్యుయేట్లు, నిరుద్యోగులు ఎమ్మెల్సీ ఎన్నికల్లో గెలిపించాలని పేర్కొన్నారు. ఎమ్మెల్సీగా గెలిపిస్తే ప్రజలకు మరింత సేవ చేస్తారని, పిల్లల ఫీజులో రాయితీ, పేద పిల్లల విద్యార్థులకు ఉచిత విద్యాబోధన అందిస్తారని తెలిపారు. వారంతా నరేందర్ రెడ్డి కి అండగా నిలుస్తామని కాంగ్రెస్ పార్టీకి ఓటేస్తామని ఆయన గెలుపుకు కృషి చేస్తామని వారు హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో డిసిసి వర్కింగ్ ప్రెసిడెంట్ పద్మాకర్ రెడ్డి మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ ఆకారపు భాస్కర్ రెడ్డి, అర్బన్ బ్యాంక్ చైర్మన్ గడ్డం విలాస్ రెడ్డి, కాంగ్రెస్ నాయకులు మల్లికార్జున రాజేందర్, ఆకుల నరసన్న, మాచర్ల ప్రసాద్, పులి ఆంజనేయులు, పత్తేం మోహన్, టేలా భూమయ్య, తదితరులు పాల్గొన్నారు.

## హరిహర వీరమల్లు నుంచి
# కొల్లగొట్టినాదిరో..పాట

పవర్ స్టార్ పవన్ కళ్యాణ్ నటిస్తున్న ప్రతిష్ఠాత్మక చిత్రం 'హరిహర వీరమల్లు' నుండి సెకండ్ సింగిల్ 'కొల్లగొట్టినాదిరో' ఫిబ్రవరి 24న విడుదల కాబోతోంది. ఈ సందర్భంగా శుక్రవారం సాంగ్ ప్రోమోను విడుదల చేశారు. కథానాయకుడు పవన్ కళ్యాణ్ తో పాటు కథానాయిక నిధి అగర్వాల్ పై ఈ పాటను నైట్ ఎఫెక్ట్స్‌లో చిత్రీకరించారు. విశేషం ఏమంటే... ఇందులో అనసూయ భరద్వాజ్‌తో పాటు పూజిత పొన్నాడ కూడా స్పెషల్ అప్పీయరెన్స్ ఇచ్చింది. 'కోర కోర మీసాలతో, కొదమ కొదమ అడుగులతో... కొంటెకొంటె చణుకులతో, కొలిమి లాంటి మగటిమితో... సరసర వచ్చినాడు చిచ్చర పిడుగంటి వాడు' అంటూ సాగే ఈ పాటను చంద్రబోస్ రాశారు. దీనిని ఎం.ఎం. కీరవాణి స్వరపర్చగా, దీనిని మంగ్లీ , రాహుల్ సిప్లిగంజ్, రమ్య బెహరా, యామిని ఘంటసాల గానం చేశారు. ఎ.ఎం. రత్నం సమర్పణలో ఆయన సోదరుడు దయాకరరావు 'హరిహర వీరమల్లు' సినిమాను నిర్మిస్తున్నారు. రెండు భాగాలుగా ఇది విడుదల కాబోతోంది. తొలి భాగాన్ని మార్చి 28న విడుదల చేయబోతున్నారు. ఈ సినిమాకు క్రిష్ జాగర్లమూడి దర్శకత్వం వహించారు. అయితే బాలెన్స్ ఉన్న చిత్రీకరణ ను పూర్తి చేసే బాధ్యతను ఎ.ఎం. ఈ సినిమాలో ఇతర ప్రధాన పాత్రలను బాబీ డియోల్, నాజర్, సునీల్, రఘుబాబు, సుబ్బరాజు, నోరా ఫతేహి పోషించారు.



నినాదం సినిమా

## జాబిలమ్మ నీకు
# అంతకోపమా..
## బాగుందన్న నటి కీర్తి



హీరో ధనుష్ నల్లుడు పవిష్ నారాయణ్ నటుడిగా ఎంట్రీ ఇచ్చిన చిత్రం 'నిలవుకు ఎన్‌మేల్ ఎన్నడి కోబమ్' ధనుష్ దర్శకత్వంలో ఇది తెరకెక్కింది. అనిఖ సురేంద్రన్, ప్రియాప్రకాశ్ వారియర్, మాథ్యూ థామస్ తదితరులు ప్రధాన పాత్రలు పోషించారు. శుక్రవారం ఈ చిత్రం ప్రేక్షకుల ముందుకువచ్చింది. తాజాగా దీనిని నటి కీర్తిసురేశ్ వీక్షించారు. ఈ సినిమా తనకెంతో నచ్చిందని సోషల్‌మీడియా వేదికగా పోస్ట్ పెట్టారు. ధనుష్ మేకింగ్ స్టైల్‌ను ఆమె మెచ్చుకున్నారు. 'ఇప్పుడే ఈ చిత్రాన్ని వీక్షించాను. సినిమా చాలా కొత్తగా, చూడ చక్కగా ఉంది. ధనుష్.. మీ డైరెక్షన్‌లో మరో విభిన్నమైన కథను సృష్టించారు. మీ మేకింగ్ స్టైల్ నాకెంతో నచ్చింది. ఇంతమంది నటీనటులను స్క్రీన్‌పై చూడటం ఎంతో సంతోషంగా ఉంది. పవిష్.. హావభావాలు, వాయిస్, యాక్షన్ ఇలా ప్రతి విషయంలో నువ్వు ధనుష్‌ని గుర్తుచేశావు. అద్భుతమైన చిత్రంతో ఇండస్ట్రీలోకి అడుగుపెట్టావు. మాథ్యూ థామస్.. నీ పాత్ర ప్రేక్షకులకు ఎంతగానో గుర్తుండి పోతుంది. ప్రియాంకా మోహన్.. నీ డ్యాన్స్ అదిరింది.

# అంజనాదేవికి ఏమీ కాలేదు
## సోషల్ మీడియా వార్తలపై చిరుటీమ్ స్పందన



మెగాస్టార్ చిరంజీవి తల్లి అంజనాదేవి అస్వస్థతకు గురైయినట్లు ఉదయం నుంచి సోషల్ మీడియాలో వార్తలు వైరల్ అయ్యాయి. శుక్రవారం తెల్లవారుజామున అంజనాదేవి అస్వస్థతకు గురవడంతో కుటుంబసభ్యులు నగరంలోని ఓ ప్రైవేట్ ఆసుపత్రిలో చేర్పించినట్లు.. వైద్యులు ప్రస్తుతం అంజనమ్మకి చికిత్స అందిస్తున్నట్లు వార్తలు వచ్చాయి. అయితే ఈ వార్తలపై చిరంజీవి టీమ్ తాజాగా స్పందించి స్పష్టత ఇచ్చింది. అంజనాదేవి అస్వస్థతకు గురైయినట్లు వస్తున్న వార్తల్లో నిజం లేదని తెలిపింది. రెగ్యులర్ చెకప్‌లో భాగంగానే గత వారం అంజనమ్మను ఆస్పత్రికి తీసుకెళ్లినట్లు తెలిపింది. ప్రస్తుతం ఆమె ఆరోగ్యం బాగానే ఉందని చిరంజీవి టీమ్ వెల్లడిరచింది.

## చిరంజీవి ప్రోత్సాహం
# మరువలేనిది: సందీప్ కిషన్



మజాకా'తో ప్రేక్షకులను అలరించేందుకు నటుడు సందీప్ కిషన్ సిద్ధమయ్యారు. ఈ మూవీ మహాశివరాత్రి సందర్భంగా ఫిబ్రవరి 26న ఇది విడుదల కానుంది. ఈసందర్భంగా ఓ ఇంటర్వ్యూలో పాల్గొన్న సందీప్‌కిషన్ పలు విశేషాలు పంచుకున్నారు. కెరీర్‌లో తాను ఎన్నో ఎత్తుపల్లాలు చూశానని అన్నారు. ప్రస్తుతం మంచి ప్రాజెక్టులు చేస్తున్నానని తెలిపారు. ఎవరి సపోర్ట్ లేకుండా నేను పరిశ్రమలోకి వచ్చాను. కెరీర్ పరంగా ఎత్తుపల్లాలు చూశాను. 'ఒక్క అమ్మాయి తప్ప' సినిమా ముందు వరకూ ఎంతోమంది దర్శక, నిర్మాతలు తమ కథలను నాతో పంచుకునేవారు. కథలపై నాకొక మంచి జడ్జిమెంట్ ఉంటుందని వారు నమ్మేవారు. కానీ ఆ తర్వాత పరిస్థితి మారిపోయింది. నా సినిమాలు వరుస పరాజయాలు అందుకోవడంతో నా జడ్జిమెంట్ సరైనది కాదని వారు భావించారు. కెరీర్‌లో వరుస అపజయాలు, రిలేషన్‌షిప్ బ్రేకప్.. జీవితంలో ఏం జరుగుతుందో అర్థంకాక ఎంతో బాధపడ్డా. రోజుకు అరకిలో ఐస్‌క్రీమ్, చాక్లెట్స్ తినేశా. నా బరువు 97 కిలోలకు చేరింది. ఆ సమయంలో నా స్నేహితుడు రూ.కోటి ఇస్తే 'నిను వీడని నీడను నేనే' చేసి రూ.6 కోట్లు రాబట్టా. అక్కడినుంచి జాగ్రత్తగా కథలు ఎంచుకుంటూ కష్టపడుతున్నా' అని సందీప్ కిషన్ అన్నారు. ఈ కథ తనకెంతో నచ్చిందని.. తాను చేయలేకపోయినందుకు బాధపడ్డానని తెలిపారు. 'సంజయ్‌తో నువ్వు సినిమా చేస్తున్నావని తెలిసింది. ఒక తెలుగు హీరోతో వాళ్లు సినిమా చేయాలనుకుంటున్నారంటే మనం గర్వపడాల్సిన విషయం' అన్నారు. ఆ మాట నాకెంతో ఆనందాన్ని ఇచ్చింది. నేను ఆ విధమైన ప్రశంసలనే అందరి నుంచి కోరుకుంటున్నా అని చెప్పారు.

## పర్యావరణ పరిరక్షణ
# నేపథ్యంలో బందీ

ఆదిత్య ఓం నటించిన 'బందీ' చిత్రం ఇప్పటికే పలు అంతర్జాతీయ చిత్రోత్సవాలలో ప్రదర్శితమై విమర్శకుల ప్రశంసలు అందుకుంది. భారతదేశంలో పర్యావరణ పరిరక్షణ నేపథ్యంలో, సందేశాత్మకంగా తెరకెక్కిన తొలి చిత్రం తమదేనని దర్శకుడు రఘు తిరుమల చెబుతున్నారు. ఈ చిత్రాన్ని గల్లీ సినిమా బ్యానర్ పై నిర్మించారు. ఇందులో ఆదిత్య ఓం పాత్ర ఎదుర్కొనే పరిస్థితులు, వాతావరణ సమస్యలపై పోరాడే తీరు అద్భుతంగా ఉండబోతోందని, భారతదేశంతో పాటు ఇతర విదేశాల్లోని అనేక అటవీ ప్రాంతాలలో రియల్ లొకేషన్స్ మధ్య ఈ చిత్రాన్ని తెరకెక్కించామని దర్శకులు తెలిపారు. పర్యావరణ ప్రేమికులను కదిలించేలా ఈ చిత్రం ఉంటుందని ఆయన హామీ ఇస్తున్నారు. 'బందీ' చిత్రాన్ని ఈ నెల 28న విడుదల చేయబోతున్నట్టు నిర్మాతలు వెంకటేశ్వర్ రావు దగ్గు, రఘు తిరుమల తెలిపారు. తొలుత పరిమితమైన స్క్రీన్స్ లోనే దీనిని విడుదల చేసి, ఆ తర్వాత ప్రేక్షకుల స్పందన బట్టి థియేటర్ల సంఖ్య పెంచుతామని అన్నారు. ఈ సినిమాను ఎన్జీఓస్ తోనూ, సామాజిక సంస్థల తోనూ కలిసి ప్రమోట్ చేసే పనిలో ఉన్నట్టు తెలిపారు. ఇప్పటికే విడుదలైన టీజర్, ట్రైలర్ కు మంచి స్పందన లభించిందని మేకర్స్ తెలిపారు.






# ఓటీటీలోకి ఎమర్జెన్సీ

స్వీయ దర్శకత్వంలో తెరకెక్కిన చిత్రం 'ఎమర్జెన్సీ పలుమార్లు వాయిదా పడుతూ వచ్చిన ఈ చిత్రం ఎట్టకేలకు జనవరి 17న ప్రేక్షకుల ముందుకొచ్చింది. అయితే ఈ చిత్రం మిశ్రమ స్పందనతో సరిపెట్టుకుంది. త్వరలో ఈ సినిమా ఓటీటీలో స్ట్రీమింగ్ కానుందని కంగనా తాజాగా ప్రకటించారు. ఇన్‌స్టా వేదికగా 'ఎమర్జెన్సీ' ఓటీటీ రిలీజ్ డేట్‌ను ప్రకటించారు. నెట్‌ఫ్లిక్స్ వేదికగా మార్చి 17 నుంచి ఈ చిత్రం స్ట్రీమింగ్ కానుందని వెల్లడించారు. దివంగత మాజీ ప్రధాని ఇందిరాగాంధీ రాజకీయ జీవితాన్ని ఆధారంగా చేసుకుని ఎమర్జెన్సీ చిత్రాన్ని రూపొందించారు. దేశంలో అత్యవసర పరిస్థితి ప్రకటించిన సందర్భాన్ని ఇతివృత్తంగా చేసుకొని ఈ కథ సిద్ధం చేశారు. ఇందిరాగాంధీ కంగనా నటించగా.. జయప్రకాశ్ నారాయణ్ పాత్రలో అనుపమ్ ఖేర్, అటల్ బిహారీ వాజ్‌పేయీగా శ్రేయాస్ తల్పడే నటించారు. ఎన్నో అంచనాల మధ్య విడుదలైన ఈ చిత్రం బాక్సాఫీస్ వద్ద ఆశించిన ఫలితాన్ని అందుకోలేకపోయింది.

Printed, Published & Owned by B. Srinivas, Printed at Sree Seshasai Enterprises Plot no. 98/1, Co-operative Industrial Estate,Gandhi Nagar, near Balanagar Medchel -Malkajgiri Dist.Hyderabad 500037 (T.S).
Published at Plot S11, 3rd Floor, Ballard estate Margadarshi building Tarnaka Secundrabad, Hyderabad 500 007 (T.S), Editor : B. Srinivas, RNI NO. APTEL /2003/11288, CELL : +91 80742 79741